శాస్త్రవేత్తల ఘనత

ప్రయోగశాలలో తొలిసారి కాస్మిక్ కిరణాల పునఃసృష్టి

న్యూఢిల్లీ: అధిక శక్తి కలిగిన కాస్మిక్ కిరణాలు భూమి వాతావరణంలోకి ప్రవేశించి, అక్కడి వాయువులతో ఢీకొనే ప్రక్రియను శాస్త్రవేత్తలు తొలిసారిగా ప్రయోగ శాలలో పునః సృష్టించారు. విశ్వం నుంచి వచ్చే అత్యంత శక్తిమంతమైన కణాలు భూమి వాతావర ణంతో ఎలా పరస్పర చర్య జరుపుతాయో మరింత స్పష్టంగా తెలుసు కునేందుకు ఈ పరిశోధన దోహదపడు తుందనివారు తెలిపారు.

2

TARAJYOTHI TELUGU DAILY

తారాజ్యోతి

తెలుగుదిన పత్రిక

చీఫ్ ఎడిటర్ : డాక్టర్ జె.బి.ఎల్

బుధవారం, సెప్టెంబర్ 16, 2026 | సంపుటి - 20 | సంచిక 346 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

హౌసింగ్ ఫర్ ఆల్ లక్ష్యానికి
అనుగుణంగా ప్రణాళిక

2027 మార్చి నాటికి 5.52 లక్షల ఇళ్లను పూర్తి చేయాలి

కేంద్ర సహకారంతో ఇండస్ట్రియల్ టౌన్ షిప్ ల నిర్మాణం

గృహ నిర్మాణ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి : రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి 2029 నాటికి సురక్షితమైన, శాశ్వతమైన ఇల్లు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమాన్ని సంతృప్తి స్థాయిలో అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆదేశించారు. 2027 మార్చి నాటికి 5.52 లక్షల ఇళ్లను పూర్తి చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు. గృహ నిర్మాణ శాఖపై క్యాంపు కార్యాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్, పీఎం జన్ మన్ సహా వివిధ పథకాల కింద చేపట్టాల్సిన ఇళ్ల నిర్మాణాన్ని వచ్చే నెలలోగా 2లో

ట్రామాడోల్ దుర్వినియోగంపై
రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు

100 మందుల దుకాణాల్లో తనిఖీలు.. 55 చోట్ల నిబంధనల ఉల్లంఘనలు

జంగారెడ్డిగూడెంలో భారీగా ట్రామాడోల్ ఇంజెక్షన్లు స్వాధీనం

ఐదుగురి అరెస్టు

మంత్రి శ్రీ సత్యకుమార్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు

2

అసెంబ్లీలో 22/ఎ పై చర్చ
రెవెన్యూ శాఖపై సీఎం సమీక్ష

హైదరాబాద్ : రెవెన్యూ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లో ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. బుధవారం అసెంబ్లీలో 22/ఎ పై చర్చించాల్సిన అంశాలపై సీఎం రేవంత్ సమీక్షించారు. ఈ సందర్భంగా 22/ఎ జాబితాపై సీఎం రేవంత్‌కు రెవెన్యూ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సమీక్షలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్, సీఎస్ సంజయ్ జాజుతోపాటు రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమీక్ష సీఎం రేవంత్ రెడ్డితో మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, శ్రీధర్ బాబు, వివేక్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బుధవారం అసెంబ్లీలో 22ఏ, ఎల్ నినోపై చర్చ సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహం గురించి వారు చర్చించారు.

రికార్డుల బ్యాగ్ పగోట్టుకున్నారు

LOST - RECORDS BAG

నెట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (NFI) అడ్-హాక్ కమిటీకి చెందిన ఒరిజనల్ రికార్డుల బ్యాగ్, ఒధానగర్, బోడుప్పల్, మేడ్చల్ మల్కాజీగిరి జిల్లా - 500092 లో జిరాక్స్ కు వెళ్తుండగా పాగోట్టుకున్నారు.

కనుగిన్న వారికి రూ. 10,000/- ఒహుమతి ఇవ్వబడుతుంది.
Finder will be Rewarded Rs. 10,000/-

సంప్రదిండండి: డా. ఎస్. సోవేశ్వర రావు, మాజీ సభ్యులు, అడ్-హాక్ కమిటీ, NFI
మొబైల్: 9391146026

మాస్క్ వేస్కున్న దుండగులను ఎవరో పంపించారు

స్థానికులైతే పట్టుకొచ్చి అరెస్ట్ చేశారా..?

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదారాబాద్ : సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పీఆర్వో మహేశ్, పీఏ మహేందర్ రెడ్డిపై దాడి చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ముసుగులు ధరించిన కొంతమంది వ్యక్తులు పోలీస్‌స్టేషన్‌లోకి ప్రవేశించి కేటీఆర్ సిబ్బందిపై దాడికి యత్నించారని బీఆర్ఎస్ నేతలు ఆందోళన చేపట్టగా.. అసలు ఎలాంటి దాడి జరగలేదని పోలీస్‌స్టేషన్‌లోని సీసీటీవీ కెమెరాలను 2లో

మోస్ట్ వాంటెడ్ మహిళా
మావోయిస్టు లొంగుబాటు

మంగళవారం నిజామాబాద్ ఎస్పీ సాయి చైతన్య ఎదుట నక్కా సుశీల లొంగుబాటు

హైదారాబాద్ : మావోయిస్టు ఉద్యమంలో మూడు దశాబ్దాలకు పైగా కీలక బాధ్యతలు నిర్వహించిన సీనియర్ డిసిఎం నక్కా సుశీల రాణి అలియాస్ లత, లలిత, రేలా, జ్యోతి, మాధవి, శ్వేత నిజామాబాద్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఛత్తీస్‌గఢ్‌లోని మాడ్ డివిసిలో డివిజన్ కమిటీ సభ్యురాలిగా, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ కమిటీ సభ్యురాలిగా ఆమె పనిచేశారు. 1992లో ప్రారంభమైన ఆమె మావో యిస్టు ప్రస్థానానికి 2లో

యూపీఐ లావాదేవీలపై
ఛార్జీలు..

ఎంతశాతం వసూలు చేస్తారంటే.. రూల్స్ ఇవే

హైదారాబాద్ : యూపీఐ లావాదేవీలపై వసూలు చేసే ఛార్జీలపై కేంద్రం స్పష్టతనిచ్చింది. రూ.2,000 దాటిన యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఛార్జీలు వసూలు చేయనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఎండీఆర్ (మర్చంట్ డిస్కౌంట్ రేట్)గా పిలిచే ఈ ఛార్జీలు వ్యాపారులు మాత్రమే చెల్లించాలి. వినియోగదారులు ఎలాంటి ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ అంశంపై ఎన్‌పీసీఐ (ద నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) తరువాయి 2లో

22ఏ అక్రమాలపై
న్యాయ విచారణ జరపాలి

అసైన్డ్ భూములపై హామీ నిలబెట్టుకోవాలి..

22ఏపై న్యాయ విచారణకు స్వాగతం..

కేవలం 'సారీ'తో సరిపెట్టిన రెవెన్యూ మంత్రి : కేటీఆర్

హైదారాబాద్ : ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. 30 శాతం కమీషన్ల కోసం చిల్లర ప్రయత్నాలు మానుకోవాలి. బేషరతుగా క్షమాపణ చెప్పి కాలనీలు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లను జాబితా నుంచి తొలగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. స్థానిక సేవలను పొందండి. ఢిల్లీలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్లిన కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ధరణి రక్షణ కవచం.. ఇప్పుడు 'భూభారతి కాదు.. భూ హారతి' అసైన్డ్ భూములపై ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ, ఎస్టీలకు యాజమాన్య హక్కులు కల్పించాలన్నారు. ప్రభుత్వం చేసిన తప్పులకు ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారు. రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది.. 2లో

ట్రంప్ చిచ్చు... ఇంగ్లాండ్‌కు షాక్

హైదారాబాద్ : స్వయం ప్రతిపత్తి కోరుకుంటున్న స్కాంట్లాండ్, వేల్స్, నార్తర్న్ ఐర్లాండ్ సంతకాలతో ఇంగ్లాండ్ ప్రభుత్వానికి ప్రతిపాదన లండన్ గ్రేట్ బ్రిటన్ దేశాలు యునైటెడ్ కింగ్‌డమ్ నుంచి స్వయం ప్రతిపత్తిని కోరుకుంటున్నాయి. ప్రస్తుతం ఇంగ్లాండ్, స్కాట్లాండ్, వేల్స్‌ను కలిపి గ్రేట్ బ్రిటన్‌గా పిలుచుకుంటున్నారు. ఈ దేశాలకు నార్త్ ఐర్లాండ్ తోడైతే యునైటెడ్ కింగ్‌డమ్(యుకె)గా వ్యవహర్తిస్తారు. తాజాగా మిగతా దేశాలు ఇంగ్లాండ్‌కు బ్రేకప్ చెప్పాలని నిర్ణయించుకున్నాయి. ఈ మేరకు బ్రిటన్ ప్రధాని అండీ బర్న్‌హామ్ ప్రభుత్వానికి తమ వైఖరిని తెలియజేశాయి. రాజ్యాంగంలో మార్పులకు సంసింద్ధులు కావాలని స్కాంట్లాండ్, వేల్స్, నార్తర్న్ ఐర్లాండ్ సంతకాలు చేస్తూ తరువాయి 2లో

శాస్త్రవేత్తల ఘనత

సూర్యుడి నుంచి వెలువడే కణాలు భూమి వాతావరణంలోకి ప్రవేశించినప్పుడు సంభవించే పరిణామాలకు అరోరా బోరియాలిస్ (నార్తర్న్ లైట్స్) ఒక ఉదాహరణ. అయితే సూర్యుడి నుంచి వచ్చే కణాలతో పాటు పేలిపోయిన నక్షత్రాలు (సూపర్‌నోవాలు) నుంచి వెలువడే కణాలు భూమి వాతావరణంలోని వాయువులతో ఢీకొన్నప్పుడు ఈ తరహా కాంతులు ఎలా ఏర్పడతాయన్నది ఇప్పటివరకు పూర్తిగా అర్థం కాలేదని పరిశోధకులు చెప్పారు. అంతర్జాతీయ భౌతిక శాస్త్రవేత్తల బృందమైన అట్లాస్ కొలాబరేషన్.. యూరోపియన్ ఆర్గనైజేషన్ ఫర్ న్యూక్లియర్ రీసెర్చ్ (సెర్న్)కు చెందిన ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత శక్తిమంతమైన కణ త్వరకం లార్జ్ హాడ్రాన్ కొలైడర్ (ఎల్‌హెచ్‌సీ)ను ఇందుకోసం ఉపయోగించింది. ఎల్‌హెచ్‌సీలో అధిక శక్తి కలిగిన కాస్మిక్ కిరణాలు భూమి వాతావరణంలోకి ప్రవేశించి వాయువులతో ఢీకొనే ప్రక్రియను ప్రయోగశాల పరిస్థితుల్లో పునఃసృష్టించారు. 'ఫిజికల్ రివ్యూ లెటర్స్' జర్నల్‌లో ప్రచురితమైన ఈ పరిశోధన ఫలితాలు విశ్వం నుంచి వచ్చే కణాల మూలాలను అర్థం చేసుకోవడంలో కీలకంగా నిలుస్తాయని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ విధానం ఇంతకుముందెన్నడూ చేపట్టలేదని, విశ్వంలోని అంతుచిక్కని పరిణామాలపై మరింత స్పష్టమైన అవగాహన కల్పిస్తుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు కాస్మిక్ కణాలు భూమి వాతావరణంతో ఢీకొన్నప్పుడు జరిగే పరిణామాలను అర్థం చేసుకోవడానికి శాస్త్రవేత్తలు ప్రధానంగా కంప్యూటర్ సిమ్యులేషన్లపై ఆధారపడేవారు. అయితే వాటి ద్వారా వచ్చిన ఫలితాలు ఒక్కోసారి భిన్నంగా, పరస్పర విరుద్ధంగా ఉండేవని పరిశోధకులు తెలిపారు. తాజా ప్రయోగంతో సూర్యుడి కంటే మరింత అరుదైన, శక్తిమంతమైన ఖగోళ వస్తువుల నుంచి వెలువడే కణాలు భూమి వాతావరణంతో ఎలా పరస్పర చర్య జరుపుతాయో మరింత స్పష్టంగా తెలుసుకున్నామని న్యూయార్క్ యూనివర్సిటీ భౌతిక శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, పరిశోధనకు నేతృత్వం వహించిన జెస్సీ లియు తెలిపారు. భూమి వాతావరణంలో ఆక్సిజన్ కీలక పాత్రను దృష్టిలో ఉంచుకుని.. ఎల్‌హెచ్‌సీలో తొలిసారిగా ఆక్సిజన్ కణాల బీమ్‌ను ప్రవేశపెట్టి, సూపర్‌నోవాల నుంచి వచ్చే కాస్మిక్ కిరణాలను అనుకరించేలా ఎల్‌హెచ్‌సీలోనే ఉత్పత్తి చేసిన ప్రోటాన్ బీమ్‌తో ఢీకొట్టారు. ఈ ప్రయోగం ద్వారా నియంత్రిత ప్రయోగశాల పరిస్థితుల్లో కాస్మిక్ కణాల 'వర్షపు తుపాన్ల'ను పునఃసృష్టించి, వాటి ప్రభావాలను తొలిసారిగా కొలిచినట్లు పరిశోధకులు తెలిపారు. ఈ ఫలితాలను నమోదు చేసేందుకు 100 మిలియన్ పిక్సెళ్ల సామర్థ్యమున్న కెమెరాను ఉపయోగించారు. సెకనుకు 4 కోట్ల సార్లు వరకు జరిగే ప్రోటాన్ ఢీకొనుళ్ల అనంతరం వెలువడే కణాలను ఈ కెమెరా అత్యంత సూక్ష్మంగా నమోదు చేసింది. ప్రోటాన్, ఆక్సిజన్ ఢీకొన్నప్పుడు ఏర్పడే కణాల సంఖ్య, వాటి శక్తి, ప్రయాణ దిశలను ఈ పరికరం కొలిచింది. తద్వారా 'కాస్మిక్ రైన్‌స్టార్మ్' ఎలా ఏర్పడతాయో కచ్చితంగా అధ్యయనం చేయగలిగారు. ఈ ప్రయోగం ద్వారా లభించిన డేటా ప్రత్యేకమైనదని బెర్లిన్‌లోని హంబోల్ట్ యూనివర్సిటీ భౌతిక శాస్త్రవేత్త, పరిశోధకుల్లో ఒకరైన సిగ్డెమ్ ఇస్సెవర్ తెలిపారు. ఇలాంటి పరస్పర చర్యలకు సంబంధించి గతంలో ఉపయోగించిన నమూనాలు వాస్తవ పరిస్థితులను సరిగ్గా ప్రతిబింబించలేదని పేర్కొన్నారు. తాజా ఫలితాలు ఉపపరమాణు కణాల పరస్పర చర్యలపై మన అవగాహనను మరింత మెరుగుపరుస్తాయని, ఆకాశం నుంచి భూమిపైకి కురిసే కాస్మిక్ కణాల స్వభావాన్ని లోతుగా అధ్యయనం చేసేందుకు దోహదపడతాయని జెస్సీ లియు తెలిపారు.

22ఏ అక్రమాలపై న్యాయ విచారణ జరపాలి

అన్ని అక్రమాలు వెలుగులోకి తెస్తాం.ప్రభుత్వ నిర్ణయాలు తెలుసుకోండి. 22ఏ కింద లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టి దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు, 30 శాతం కమిషన్ల కోసం చేస్తున్న చిల్లర ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. 22ఏ అంశంపై అసెంబ్లీలో ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వడం లేదని ఆరోపించారు. అయితే రెవెన్యూ మంత్రి కేవలం 'సారీ'తో సరిపెట్టారని కేటీఆర్ అన్నారు. 'తప్పు చేసింది అధికారులు కాదు.. ప్రభుత్వమే. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా అధికారులపై నెపం నెట్టడం సరికాదు' అని అన్నారు. ప్రజలు తమ కష్టార్జితంతో కొనుగోలు చేసిన కాలనీలు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లను నిషేధిత జాబితాలో చేర్చినట్లయితే వాటిని వేర్వేరుగా తొలగించి, బాధితులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ధరణి రక్షణ కవచం.. ధరణి వ్యవస్థ ప్రజల ఆస్తులకు రక్షణ కవచంగా ఉండేదని కేటీఆర్ పేర్కొన్నారు. యజమాని వేలిముద్ర లేకుండా ఆస్తి బదిలీ చేయడం సాధ్యం కాని విధంగా భద్రత ఉండేదన్నారు. ప్రస్తుతం యజమానులకు తెలియకుండానే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, ఆస్తులు నిషేధిత జాబితాలోకి వెళ్తున్నాయని ఆరోపించారు. 'ఇది భూభారతి కాదు.. భూ హారతి' అని వ్యాఖ్యానించారు. అన్ని అడ్డగోలు చర్యలను నిలిపివేసి, ప్రజల యాజమాన్య హక్కులను రక్షణ కల్పించేలా యథాతథ పరిస్థితిని పునరుద్ధరించాలని కోరారు.అసైన్డ్ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని ఇచ్చిన హామీని ఇప్పుడు అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేసి, వారికి యాజమాన్య హక్కులు కల్పించాలని అన్నారు. అసైన్డ్ భూములకు పట్టాలిచ్చే పేరుతో ముందుగానే ఒప్పందాలు జరుగుతున్నాయన్న అనుమానాలు ఉన్నాయని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి పథకం వెనుక అక్రమాలు ఉన్నాయన్న తమ ఆరోపణలు భవిష్యత్తులో వెలుగులోకి వస్తాయని అన్నారు. 'రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది. తప్పు చేసిన వారిని వదిలిపెట్టం' అని పేర్కొన్నారు. ప్రధాన ప్రతిపక్షాన్ని సభ నుంచి బయటకు పంపారు ప్రజాస్వామ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న తమను సభ నుంచి బయటకు పంపించారని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం సమాధానం చెప్పలేని అంశాల నుంచి తప్పించుకునేందుకే తమను సస్పెండ్ చేసిందన్నారు. 'సస్పెండ్ చేసినప్పటికీ మేము ప్రజల్లోనే ఉన్నాం. ప్రజా సమస్యలను ఎత్తిచూపుతూనే ఉంటాం. 22ఏ అంశమైనా, ప్రజల భూముల సమస్యలైనా ప్రజల మధ్యకు తీసుకెళ్తాం' అని కేటీఆర్ అన్నారు.స్థానిక సేవలను పొందండి 22ఏ వ్యవహారంపై జ్యుడీషియల్ ఎంక్వైరీ జరిగితే అందరికీ మంచిదేనని కేటీఆర్ అన్నారు. 'తప్పు చేసింది ప్రభుత్వం.. శిక్ష అనుభవిస్తున్నది ప్రజలు' అని వ్యాఖ్యానించారు. నిషేధిత జాబితాలో ఆస్తులను చేర్చడం ద్వారా ప్రజల యాజమాన్య హక్కులను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ఇవాళ తప్పించుకున్నా రేపు తప్పించుకోలేరని హెచ్చరించారు. పోలీసులపై నమ్మకం లేదు.. న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ ఇంటిపై దాడి ఘటనను ప్రస్తావిస్తూ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తమ సిబ్బందిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి అక్కడే కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల కంటే హీనంగా పనిచేస్తున్నారని విమర్శించారు.'పోలీసులను నమ్మకుంటే న్యాయం దొరకదనే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నాం. న్యాయస్థానంలో తప్పకుండా న్యాయం దొరుకుతుందని ఆశిస్తున్నాం' అని కేటీఆర్ అన్నారు. కామన్ సివిల్ కోడ్‌పై ఇప్పుడే నిర్ణయం చెప్పాల్సిన అవసరం లేదని, అలాంటి ప్రతిపాదన వచ్చినప్పుడు పార్టీ నాయకత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కేటీఆర్ తెలిపారు.

ట్రంప్ చిచ్చు... ఇంగ్లాండ్‌కు షాక్

బ్రిటన్ ప్రభుత్వానికి తెలియపరిచాయి. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఐర్లాండ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా డబ్లిన్‌లో ప్రసంగిస్తూ.. ఇంకెన్నాళ్లు ఇలా ఉంటారు, అవిభాజ్య ఐర్లాండ్‌ను చూడాలనుకుంటున్నారని పిలుపునిచ్చారు. త్వరగా జరిగితే చూడాలని ఉందని అన్నారు. వందేళ్ల క్రితం ఐర్లాండ్ బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యం పొందగా, నార్తర్న్ ఐర్లాండ్ మాత్రం బ్రిటన్‌లోనే ఉంది. మరోభాగం రిపబ్లిక్ ఆఫ్ ఐర్లాండ్ స్వతంత్ర దేశంగా ఉండిపోయింది. అయితే ప్రధాని బర్మింగ్‌హామ్ మాత్రం యూకే ఐక్యతనే విశ్వసిస్తున్నారని బ్రిటన్ ప్రకటన చేసింది.

యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు..

కీలక వివరాల్ని వెల్లడించింది. దీని ప్రకారం వచ్చే అక్టోబర్ 15 నుంచి ఈ ఛార్జీలు అమలులోకి వస్తాయి.యూపీఐ నుంచి మర్చంట్స్‌కు చేసే చెల్లింపులపైనే ఈ ఎండీఆర్. అలాగే, యూపీఐ నుంచి బ్యాంకులకు, యూపీఐ అకౌంట్లకు చేసే చెల్లింపులు ఎప్పట్లాగే ఉచితం. నిబంధనల ప్రకారం అర్హులైన వ్యాపారులకే ఇది వర్తిస్తుంది. అలాగే, కొన్ని చిన్న వ్యాపారాలు, ప్రత్యేక, అత్యవసర సేవలకు ఈ విషయంలో మినహాయింపు ఉంటుంది. ఈ ఛార్జీలకు సంబంధించి వినియోగదారులకు ఎలాంటి భారం పడదు. రూ.2,000 దాటి చేసే యూపీఐ చెల్లింపులపై, ప్రతి లావాదేవీపై 0.4 శాతం ఎండీఆర్‌ను వ్యాపారులే చెల్లించాలి. గరిష్ఠంగా రూ.300 వరకే ఉంటుంది. సగటు ఛార్జీలు ఇలా ఉంటాయి. రూ.3,000 లావాదేవీపై రూ.12, రూ.50,000 లావాదేవీపై రూ.200, రూ.75,000 లావాదేవీపై రూ.300 డీపీఆర్ చెల్లించాలి. రూ.75,000 దాటినా సరే.. గరిష్ఠంగా ఒక లావాదేవీపై రూ.300 మాత్రమే ఛార్జీ ఉంటుంది. ఎన్‌పీసీఐ చెబుతున్న వివరాల ప్రకారం 95 శాతం యూపీఐ లావాదేవీలు రూ.2,000 కంటే తక్కువగానే ఉంటున్నాయి. అందువల్ల 5 శాతం లావాదేవీలపైనే ఈ ఛార్జీలు ఉంటాయి. వీధి వ్యాపారులు, చిరు వ్యాపారులకు ఈ విషయంలో మినహాయింపు ఉంటుంది. అలాగే, క్యూఆర్ కోడ్ ద్వారా నెలకు రూ.1 లక్ష లావాదేవీ దాటిన వాటిపైనే ఎండీఆర్ ఛార్జీలుంటాయి. అది రూ.లక్ష లావాదేవీ మూడు నెలలు వరుసగా దాటితే వారిని పెద్ద వ్యాపారులుగా పరిగణిస్తారు.

హౌసింగ్ ఫర్ ఆల్ లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళిక

గ్రౌండింగ్ చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 1.5 లక్షల ఇళ్లను పట్టణ ప్రాంతాల్లోనూ నిర్మాణం చేయాలని సీఎం సూచించారు. డిసెంబరు 2026 నాటికల్లా 2.05 లక్షల ఇళ్లు, 2027 మార్చి నాటికి మరో 2.74 లక్షల ఇళ్లు పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. పీఎంఏవై 1.0, పీఎంఏవై 2.0, పీఎం జన్ మన్ పథకాల కింద రాష్ట్రంలో 18.72 లక్షల ఇళ్ల మంజూరు కాగా.. ఇప్పటి వరకూ 13.20 లక్షల ఇళ్లు పూర్తి అయ్యాయని అధికారులు వివరించారు. ఏపీ హౌసింగ్ కార్పోరేషన్ పరిధిలో మొత్తం 16.11 లక్షల ఇళ్లకు గానూ ఇప్పటికే 11.31 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి అయిందన్నారు. ఏపీ టిడ్కో పరిధిలో 2.61 లక్షల ఇళ్లకు గానూ 1.88 లక్షల ఇళ్లు పూర్తి అయ్యాయని సీఎంకు వివరించారు. 2027 డిసెంబరు నాటికి 75 వేల కొత్త గృహాలను మంజూరు అయ్యేలా చూడటంతో పాటు 1.5 లక్షల ఇళ్లను పైప్ లైన్ లోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి సూచించారు. దీనికి సంబంధించి కేంద్ర గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి శాఖలతో సమన్వయం చేసుకుని అవసరమైన కేటాయింపులు పొందాలని సీఎం స్పష్టం చేశారు. ఉచిత ఇళ్ల స్థలాలపై ప్రత్యేక కార్యాచరణ ఇంటి స్థలాలు లేని కుటుంబాల వాస్తవ డిమాండ్‌ను గుర్తించేందుకు ఆర్టీజీఎస్ సహా ఆవాస్ ప్లస్, హౌసింగ్, రెవెన్యూ శాఖల నుంచి డేటాను అనుసంధానం చేసుకుని డూప్లికేషన్ లేకుండా అర్హులను గుర్తించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో ప్రాథమిక లబ్దిదారుల జాబితాలను ప్రచురించి అభ్యంతరాలను స్వీకరించి పారదర్శకంగా పరిష్కరించిన అనంతరం తుది జాబితాలను ఖరారు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే ఉన్న లే అవుట్లలో నిర్మాణాలు చేపట్టని భూమిని అవసరానికి అనుగుణంగా 2 లేదా 3 సెంట్ల ప్లాట్లుగా పునర్వ్యవస్థీకరించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఖాళీ స్థలాల గుర్తింపు, అర్హులైన లబ్దిదారులకు మ్యాపింగ్, నిర్మాణం పూర్తయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సీఎం సూచించారు. కుప్పం నియోజకవర్గంలోనూ సాచురేషన్ విధానంలో గృహ నిర్మాణం చేపట్టాలన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి సురక్షితమైన, శాశ్వతమైన ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శాఖల మధ్య సమన్వయంతో అందరికీ ఇళ్లు లక్ష్యాన్ని పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. పారిశ్రామిక టౌన్ షిప్ ల నిర్మాణం.. కేంద్ర సహకారంతో వివిధ ప్రాంతాల్లో పారిశ్రామిక టౌన్ షిప్ లను నిర్మించే అంశంపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి గృహ నిర్మాణ శాఖను ఆదేశించారు. రాష్ట్రంలోని శ్రీసిటీ సహా వివిధ పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రియల్ టౌన్ షిప్ ల ఏర్పాటు ద్వారా ఆర్థిక లావాదేవీలు పెరిగేందుకు ఆస్కారం ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏపీ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ ఏపీఐఐసీతో సమన్వయం చేసుకుని ఈ టౌన్ షిప్ ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ సమీక్షలో గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారధి, హౌసింగ్ శాఖ, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ట్రామాడోల్ దుర్వినియోగంపై రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు

అమరావతి : రాష్ట్రవ్యాప్తంగా 100 మందుల దుకాణాల్లో నిర్వహించిన తనిఖీల్లో 55 చోట్ల నిబంధనల ఉల్లంఘనలు బయటపడ్డాయి. ట్రామాడోల్, ఇతర కఠిన నిబంధనలున్న మందుల కొనుగోలు, విక్రయాల్లో ఈ అక్రమాలు గుర్తించారు. వీటిలో 53 చిన్నస్థాయి ఉల్లంఘనలు కాగా, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో రెండు చోట్ల పెద్ద మొత్తంలో మందుల కొనుగోలు, విక్రయాలు జరిగినా సంబంధిత బిల్లులు చూపించలేదు. అధికారులు కొనుగోలు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.ప్రభుత్వానికి అందిన సమాచారం మేరకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలతో ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ డైరెక్టర్ జనరల్ అరుణ్‌బాబు ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో గుర్తించిన అంశాలతో అధికారులు మంత్రి సత్యకుమార్‌కు నివేదిక అందజేశారు. జంగారెడ్డిగూడెం నుంచి వెలుగులోకి.. ఈ రాష్ట్రవ్యాప్త తనిఖీలకు దారితీసిన ఘటన జంగారెడ్డిగూడెంలో వెలుగుచూసింది. జీలుగుమిల్లి గ్రామంలోని ఆయిల్‌పామ్ తోటలో పెద్ద సంఖ్యలో ఖాళీ, పగిలిన ఇంజెక్షన్ సీసాలు, వాడిన సిరంజిలు కనిపించడంతో జంగారెడ్డిగూడెం డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ పి.మల్లికార్జున అక్కడికి వెళ్లి పరిశీలించారు. అవి ట్రామడెక్స్, ట్రామెక్ పేర్లతో ఉన్న ట్రామాడోల్ ఇంజెక్షన్లుగా గుర్తించారు.ట్రామాడోల్‌ను తీవ్రమైన నొప్పిని తగ్గించేందుకు వైద్యపరంగా ఉపయోగిస్తారు. అయితే మత్తు కలిగించే ప్రభావం ఉండటంతో కొందరు దీనిని మాదకద్రవ్యాలకు ప్రత్యామ్నాయంగా దుర్వినియోగం చేస్తున్నారు. అందువల్ల వైద్యుల సూచన మేరకు, నిబంధనల ప్రకారం మాత్రమే ఈ మందును విక్రయించాలి. అయితే కొందరు మందుల దుకాణాల నిర్వాహకులు మధ్యవర్తులతో కలిసి సరైన బిల్లులు, రికార్డులు లేకుండా విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. భారీగా ఇంజెక్షన్ల కొనుగోలు. దీంతో ట్రామాడోల్ తయారీ సంస్థ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పంపిణీ వివరాలను అధికారులు సేకరించి పరిశీలించారు. జంగారెడ్డిగూడెం ప్రాంతంలోని కొన్ని మందుల దుకాణాలు పెద్ద మొత్తంలో ట్రామాడోల్ ఇంజెక్షన్లు కొనుగోలు చేసినట్లు గుర్తించారు. దీంతో శ్రీ లక్ష్మీ శ్రీనివాస మెడికల్ ఏజెన్సీ, డి.రూప పెడ్లింటి మెడికల్ ఏజెన్సీల్లో తనిఖీలు నిర్వహించారు.శ్రీ లక్ష్మీ శ్రీనివాస మెడికల్ ఏజెన్సీ ఈ ఏడాది రెండు బిల్లుల ద్వారా 20 వేల ట్రామాడోల్ ఇంజెక్షన్లు కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. అయితే వాటి విక్రయ బిల్లులు, నిల్వ వివరాలను చూపించలేదు. విచారణలో నాలుగు పెట్టెల ట్రామడెక్స్ ఇంజెక్షన్లను స్నేహితుడి చెక్కపనుల దుకాణంలో దాచినట్లు బయటపడింది. అక్కడ తనిఖీ చేయగా 7,550 ఇంజెక్షన్లు లభించడంతో అధికారులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఇంజెక్షన్లను జంగారెడ్డిగూడెం, మేడ్చాలపు వరిగూడెం, వేగవరం, కుక్కునూరు తదితర ప్రాంతాల్లోని దుకాణాలు, వ్యక్తులకు సరఫరా చేసినట్లు విచారణలో వెల్లడైంది. నకిలీ బిల్లులతో మరో వ్యవహారం.. మరోవైపు డి.రూప పెడ్లింటి మెడికల్ ఏజెన్సీ గత రెండేళ్లలో 5,200 ట్రామెక్ ఇంజెక్షన్లు కొనుగోలు చేసినట్లు తేలింది. వీటిలో 3,930 ఇంజెక్షన్లను తెలంగాణలోని ఓ మందుల దుకాణానికి విక్రయించినట్లు బిల్లులు చూపించారు. అయితే తెలంగాణ అధికారులు ఆ లావాదేవీ నకిలీదని గుర్తించారు.నకిలీ బిల్లులు తయారు చేసి, వాస్తవానికి ఆ మందులను ఇతర దుకాణాలకు బిల్లులు లేకుండా సరఫరా చేసినట్లు విచారణలో బయటపడింది. ఈ వ్యవహారంపై డ్రగ్స్ నియంత్రణ శాఖ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో జంగారెడ్డిగూడెం పోలీసులు ఐదుగురిని అరెస్టు చేసి జైలుకు పంపారు. అరెస్టయిన వారిలో మందుల దుకాణాల యజమానులు, ఒక ఉద్యోగి ఉన్నారు. అక్రమ లావాదేవీలపై చర్యలు.. జంగారెడ్డిగూడెం ఘటనతో పాటు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన తనిఖీల్లో వెలుగుచూసిన అక్రమాలపై ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ విచారణ చర్యలకు సిద్ధమైంది. పెద్ద మొత్తంలో అక్రమ లావాదేవీలు చేసిన మందుల దుకాణాల లైసెన్సులు రద్దు చేసేందుకు చర్యలు చేపడుతోంది.ట్రామాడోల్ లేదా ఇతర కఠిన నిబంధనలున్న మందులను అక్రమంగా తరలించడం, అనుమతి లేకుండా నిల్వ చేయడం, సరైన రికార్డులు లేకుండా విక్రయించడం వంటి చర్యలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. పోలీసులతో, ఇతర అమలు సంస్థలతో కలిసి దర్యాప్తు కొనసాగిస్తూ, రికార్డుల పరిశీలన ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ అరుణ్‌బాబు పేర్కొన్నారు.

మాస్క్ వేస్కున్న దుండగులను ఎవరో పంపించారు

పరిశీలించామని, దాడికి సంబంధించిన ఎలాంటి ఘటన కనిపించలేదని ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి వెల్లడించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డీసీపీ శిల్పవల్లికి ప్రశ్నలు సంధించారు.స్థానిక సేవలను పొందండి తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇదేదో యాదృచ్ఛికంగా జరిగిన సంఘటన కాదని తెలంగాణ ప్రజలకు చెప్పదలుచుకున్నా.. కావాలని 6:30 గంటలకు వాళ్లను వదలకుండా.. అదే టైంకు సరిగ్గా ఈ మాస్క్ వేస్కున్న దుండగులను ఎవరో పంపించారు. అది డీసీపీ చెప్పాలి.. డీజే పర్మిషన్ కోసం స్థానికులు కొద్ది మంది డీజే పర్మిషన్ కోసం సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌కు వస్తే వాళ్లు నిరాకరిస్తే గొడవ జరిగిందంటున్నారు.. డీసీపీ మేడమ్ మీకు కూడా 10-12 సంవత్సరాల సర్వీస్ ఉంటది.. మీరు డీజే పర్మిషన్ మీరు ఇవ్వడం లేదు.. ఒకవేళ ఇవ్వాలన్నా వాళ్లు ముందు మీ సేవలో అప్లై చేయాలి. చేసిన తర్వాత వాళ్ల సెక్టార్ ఎస్ఐ దగ్గరకు పోతది. సెక్టార్ ఎస్ఐ తర్వాత స్టేషన్ ఆఫీసర్ దగ్గరకొస్తది. అంటే సీఐ ర్యాంక్ ఆఫీసర్ దగ్గరికొస్తది. వచ్చినా కూడా ఒక్కరో ఇద్దరో వస్తరు.. పర్మిషన్ కోసం 15-30 మంది రారు మేడమ్. వచ్చేటోడు మాస్క్ ఎందుకు వేసుకుని వస్తడు మేడమ్ అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.స్థానిక వార్తలు డీసీపీ శిల్పవల్లి దయచేసి ఈ విషయం చెప్పాలి.. లేకపోతే మిమ్మల్ని వెనుక నుంచి గైడ్ చేస్తున్న ఆఫీసర్లు వాళ్లు ఇంటెలిజెన్స్ వాళ్లా.. లేకపోతే హైదరాబాద్ సిటీ పోలీసులా, డీజీపీనా.. వాళ్లైనా ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాల్సినా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. డీజే పర్మిషన్ కోసం ఒకరు లేదా ఇద్దరొస్తరు.. కానీ 15 నుంచి 30 మంది ఎందుకొస్తరో చెప్పండి మేడమ్ అన్నారు. పోనీ స్థానికులు అని అన్నరు.. మరి స్థానికులైతే ఒక్కడినైనా పట్టుకొచ్చి అరెస్ట్ చేశారా..? స్థానికులని మీరే అంటున్నరు.. ఎట్లా చెప్తున్నరు.. స్థానికులని మే బేసిస్ మీద చెప్తున్నరు.. స్థానికులైతే మీరు తీసుకురండి.. రాత్రికి రాత్రి మీరు టాస్క్‌ఫోర్స్ ను పంపించి తీసుకురావొచ్చు కదా.. ఎంతసేపు మేడమ్ మీ దగ్గరు ఇంతమంది పోలీసువాళ్లున్నారు అని ప్రశ్నించారు.

మూసీ ప్రాజెక్టుపై అడ్డంకులు

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు మరోసారి న్యాయపరమైన అడ్డంకులు ఎదురయ్యాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పర్యావరణ అనుమతులను సవాల్ చేస్తూ కొందరు రిటైర్డ్ ఇంజినీర్లు చెన్నైలోని 'నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్' (ఎన్జీటీ) దక్షిణాది బెంచ్‌ను ఆశ్రయించారు. ఈ అప్పీల్‌పై విచారణ జరిపిన ట్రిబ్యునల్, ప్రతివాదిగా ఉన్న తెలంగాణ ప్రభుత్వానికి అధికారికంగా నోటీసులు జారీ చేసింది.మూసీ ప్రక్షాళన పనులకు సంబంధించిన పర్యావరణ నిబంధనలు మరియు అనుమతుల్లో స్పష్టమైన లోపాలు ఉన్నాయని పిటిషనర్లు తమ పిటిషన్‌లో ఆరోపించారు. మూసీ పరివాహక ప్రాంతం మొత్తం 55 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంటే, కేవలం 20 కిలోమీటర్ల పరిధిలో మాత్రమే అధ్యయనం చేయడం సరికాదని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఇదే ప్రాంతంలో ప్రముఖ 'మృగవాణి జాతీయ పార్కు' కూడా ఉన్న విషయాన్ని వారు ట్రిబ్యునల్ దృష్టికి తీసుకువచ్చారు.ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాల పరిసర ప్రాంతాల్లో భారీ నిర్మాణాలు చేపట్టాలన్న ప్రభుత్వ నిర్ణయంపై రిటైర్డ్ ఇంజినీర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ ప్రాంతంలో వాణిజ్య సముదాయాల ఏర్పాటు నిర్ణయం పర్యావరణ సమతుల్యతను దెబ్బతీస్తుందని వాదించారు. ఈ ప్రాజెక్టు వల్ల భవిష్యత్తులో తలెత్తే పర్యావరణపరమైన పెద్ద దుష్ప్రభావాలను సమగ్రంగా విశ్లేషించాల్సిన అవసరం ఉందని పిటిషనర్లు స్పష్టం చేశారు.పిటిషన్‌ను పరిశీలించిన ఎన్జీటీ.. పర్యావరణ అనుమతుల జారీ, ప్రాజెక్టు అమలుకు సంబంధించిన పూర్తి వివరాలను తమ ముందుంచాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. మూసీ ప్రాజెక్టుపై గతంలోనూ కొద్దికాలం క్రితం న్యాయపరమైన వివాదాలు నడిచినా, ఇప్పుడు తాజా పిటిషన్ దాఖలు కావడంతో ఈ వ్యవహారం రాజకీయంగా కూడా తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ అప్పీల్‌పై తదుపరి విచారణను ఎన్జీటీ అక్టోబర్ 16వ తేదీకి వాయిదా వేసింది.

మోస్ట్ వాంటెడ్ మహిళా మావోయిస్టు లొంగుబాటు

మునుపు పలికారు. మంగళవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వివరాలను వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా బోధన్‌లోని శక్కర్ నగర్‌కు చెందిన నక్కా సుశీల హైదరాబాద్‌లో విద్యాభ్యాసం చేశారు. డిగ్రీ చదువుతుండగా మావోయిస్టు భావజాలం వైపు ఆకర్షితులై 1992లో అండర్ గ్రౌండ్‌లోకి వెళ్లారు. తొలుత హైదరాబాద్ సిటీ కమిటీ సాంకేతిక విభాగంలో సెంట్రల్ ఆర్గనైజర్‌గా పని చేశారు. అనంతరం వివిధ దళాలు, కమిటీల్లో బాధ్యతలు నిర్వహిస్తూ 1996లో ఏసీఎంగా, 2002లో డీసీఎంగా పదోన్నతి పొందారు. ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతం, దండకారణ్యం, ఛత్తీస్‌గఢ్‌లోని మాడ్ ప్రాంతాల్లో పని చేశారు. 2009లో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ కమిటీలో సభ్యురాలయ్యారు. 2011లో బేసిక్ కమ్యూనిస్ట్ ట్రైనింగ్ స్కూల్‌కు ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు. 2012 నుంచి 2014 వరకు పీఎల్‌జీఏ బెటాలియన్---2 క్యాడర్‌కు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. 2014 నుంచి 2025 జనవరి వరకు మాడ్ డివిజన్‌లో కొనసాగుతూ పలు క్యాడర్‌కు రాజకీయ శిక్షణ ఇచ్చారు. "కాశ్మీరీ =ముఖ్య - సంజూ, అభిషేక్ వీర బాదుడు.. రెండో టీ20లో భారత్ ఘన విజయం రూ.5 లక్షల రివార్డు.. రూ.25 వేల సాయం తెలంగాణ ప్రభుత్వ పునరావాస విధానం ప్రకారం సుశీలకు రూ.5 లక్షల రివార్డు మొత్తాన్ని చెక్కు రూపంలో అందజేశారు. తాత్కాలిక ఆర్థిక సహాయంగా రూ.25 వేలు అందజేశారు. ఇతర ప్రయోజనాలతోపాటు ఆరోగ్య సంరక్షణ సదుపాయాలు కల్పించనున్నట్లు సీపీ తెలిపారు. బుల్లెట్ గాయమైనా.. అజ్ఞాతాన్ని వీడలేదు 1998లో నల్లమల అడవుల్లోని పావురాలగుట్ట ఘటనలో సుశీలకు ఛాతీ, ఎడమ కాలికి బుల్లెట్ గాయాలయ్యాయి. చికిత్స పొంది తిరిగి పార్టీ కార్యకలాపాల్లో చేరారు. 2001 నల్లమల.. 2005లో ఒడిశాలోని మల్కాన్‌గిరిలో.. 2008, 2024లో ఛత్తీస్‌గఢ్‌లోని మాడ్ ప్రాంతాల్లో జరిగిన ఎదురుకాల్పుల ఘటనల్లోనూ పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు. ఎడమ కాలికి తీవ్ర గాయం కావడంతో తొడ ఎముక స్థానంలో రాడ్ అమర్చారు. అయినప్పటికీ దాదాపు 34 ఏళ్లపాటు ఉద్యమంలో కొనసాగారు. ఈ ఏడాది 266 మంది లొంగుబాటు 2026లో ఇప్పటివరకు తెలంగాణలో 266 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో ముగ్గురు కేంద్ర కమిటీ సభ్యులు, 12 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు, ఒక ప్రాంతీయ కమిటీ సభ్యుడు, 25 మంది డివిసిఎం/డివిసిఎంలు, 94 మంది ఏసిఎమ్/ఏసిఎంలు, 131 మంది పార్టీ సభ్యులు ఉన్నారు. 2024 నుంచి 2026 వరకు మొత్తం 824 మంది లొంగిపోయారు. ఎస్ఐబీ, గ్రేహౌండ్స్, జిల్లా పోలీసుల సమన్వయంతో చేపట్టిన చర్యలు ఈ పరిణామానికి దోహదపడ్డాయని పోలీసు శాఖ పేర్కొంది. అజ్ఞాతంలో ముగ్గురే! తెలంగాణకు చెందిన ముగ్గురు మావోయిస్టుల పేర్లను పోలీసులు వెల్లడించారు. ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, జడె రత్నబాయి అలియాస్ సుజాత, వార్ల శేఖర్ అలియాస్ మంగి మాత్రమే ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్నట్లు తెలిపారు.

పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేటీకరించే ప్రసక్తేలేదు

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి శాసనసభ సాక్షిగా తేల్చి చెప్పారు. పాలిటెక్నిక్ విద్యారంగంలో మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసేందుకు గాను రూ. 8,000 కోట్లతో భారీ ఎత్తున కళాశాలలను అప్‌గ్రేడ్ చేయనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ మార్పుల వల్ల కళాశాలల ప్రైవేటీకరణ జరుగుతుందేమోనని విద్యార్థులు, అధ్యాపకులలో నెలకొన్న అనుమానాలు, అపోహలను తొలగించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఎటువంటి భంగం వాటిల్లకుండా, సాంకేతిక విద్యను అందరికీ అందుబాటులో ఉంచడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న విమర్శలపై మంత్రి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పాలిటెక్నిక్ కళాశాలల ప్రైవేటీకరణపై బీఆర్ఎస్ నాయకులు ఉద్దేశపూర్వకంగా విష ప్రచారం చేస్తూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను గందరగోళానికి గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా విధానంలో పారదర్శకత కోసం, విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైతే జీవో 97 లో తగిన మార్పులు చేర్పులు చేయడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. అంతేకాకుండా, కళాశాలల్లో ఎలాంటి ఫీజుల పెంపు ఉండదని, పేద విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను నిరంతరం అందిస్తామని మంత్రి వివేక్ అసెంబ్లీలో స్పష్టం చేశారు.

వ్యర్థాల విక్రయంతో రూ.5,100 కోట్లకు పైగా ఆదాయం

న్యూఢిల్లీ: ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రతను పెంపొందించేందుకు నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా గత ఐదేళ్లలో వ్యర్థ సామగ్రి విక్రయం ద్వారా రూ.5,100 కోట్లకు పైగా ఆదాయం సమకూరిందని కేంద్ర ప్రభుత్వం మంగళవారం వెల్లడించింది. ప్రభుత్వ కార్యాలయాల్లో 'స్వచ్ఛతను నిరంతర ప్రక్రియగా కొనసాగించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపింది. 2021 నుంచి ఇప్పటివరకు ఐదు విడతలుగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలతో పాటు, 2026 జూలై వరకు చేపట్టిన నెలవారీ సచివాలయ సంస్కరణల పర్యవేక్షణలో 24.20 లక్షలకు పైగా ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. 180.48 లక్షలకు పైగా ఫైళ్లను తొలగించడం లేదా వాటి ప్రక్రియను ముగించడం ద్వారా వ్యర్థాల విక్రయం నుంచి రూ.5,102.91 కోట్ల ఆదాయం సమకూరినట్లు కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ఐదో విడత కార్యక్రమంలోనే 11.6 లక్షల ప్రాంతాలను పరిశుభ్రం చేయగా.. 29.52 లక్షల ఫైళ్లను తొలగించారు.

తీర ప్రాంత నగరాలకు తీరని ముప్పు

భూతాపం పెరుగుతున్న కొద్దీ హిమనదాలు, మంచుపలకలు కరగడం, సముద్ర మట్టాలు పెరుగుతుండడం జరుగుతోంది. దీంతో తీరప్రాంతంలో తక్కువ ఎత్తులో ఉన్న నగరాలు, నదీ డెల్టాలకు ప్రమాదం పొంచి ఉంటోంది. భారత్‌లో ఆ జాబితాలో ముంబై, కోల్‌కతా నగరాలు చోటుచేసుకున్నాయి. సముద్రమట్టం వేగంగా పెరుగుతున్నందున భారత దేశంలోని తీరప్రాంత నగరాలకు, భవిష్యత్తులో వరదలు, మౌలిక సదుపాయాలకు తీరని నష్టం, ప్రజల జీవనోపాధి సమస్యలు వంటి ప్రమాదాలను ఎదుర్కొనే అవకాశం కనిపిస్తోంది. ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే ప్రపంచంలో ప్రస్తుతం దాదాపు 770 మిలియన్ల మంది ప్రజలు అధిక ఆటుపోట్ల రేఖకు 5 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న తీరప్రాంతాల్లో నివసిస్తున్నారు. అంటే ప్రపంచ జనాభాలో ప్రతి పదిమందిలో ఒకరు సముద్ర మట్టం పెరుగుదలకు అత్యంత సున్నితమైన ప్రాంతాల్లో జీవిస్తున్నారు. 2050 నాటికి 120 కోట్ల మంది ప్రజలు తమ నివాస ప్రాంతాల నుంచి తరలిపోవాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చని ఐక్యరాజ్యసమితి హెచ్చరిస్తోంది. పసిఫిక్ ద్వీపాల్లోని కొన్ని సముదాయాలు ఇప్పటికే తమ భూభాగం క్రమంగా కోల్పోతుండడంతో పునరావాస ప్రక్రియలను ప్రారంభించాయి. ఆర్థికంగా నష్టాన్ని పరిశీలిస్తే తీర ప్రాంత మౌలిక సదుపాయాలకు ఇప్పటికే 1.8 ట్రిలియన్ డాలర్లకుపైగా నష్టం జరుగుతోంది. అనుసరణ చర్యలు తగినంతగా లేకుంటే ఈ శతాబ్దం చివరినాటికి ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏడాది 1.2 ట్రిలియన్ నుంచి 4 ట్రిలియన్ డాలర్ల వరకు నష్టం సంభవించే అవకాశం ఉంది. ఇటు ప్రపంచంలోని ఇతర తీరప్రాంతాల్లో జరుగుతున్న పరిణామాలు కూడా రాబోయే ప్రమాదానికి సంకేతాలుగా కనిపిస్తున్నాయి. జర్మనీ తీర రేఖలో దాదాపు 70 శాతం సముద్రపు కోతను ఎదుర్కొంటోంది. ఫ్రెంచి రివియెరా లోని చిన్న ఇసుక తీరాలు, 19వ శతాబ్దం చివరి నుంచి దాదాపు 50 శాతం తమ విస్తీర్ణాన్ని కోల్పోయాయి. కరీబియన్ ప్రాంతంలో 2050 నాటికి దాదాపు 40% బీచ్‌లు కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. చూశ్రీంశీ =ఘుం – విద్యుత్ ఉద్యోగుల సమస్యలకేదీ పరిష్కారం? ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఐక్యరాజ్యసమితి 18 చర్యలను సూచించింది. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను వేగంగా తగ్గించడం, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను బలోపేతం చేయడం, వాతావరణ అనుసరణకు నిధులు పెంచడం, శాస్త్రీయ సమాచారాన్ని మెరుగుపర్చడం, ప్రమాదంలో ఉన్న ప్రజలకు రక్షణ కల్పించడం తదితర చర్యలు ఇందులో ఉన్నాయి. ఐక్యరాజ్య సమితి ఇటీవల విడుదల చేసిన నివేదికలో 20142023 మధ్యకాలంలో ప్రపంచవ్యాప్తంగా సముద్ర మట్టం సంవత్సరానికి సగటున 4.7 మి.మీ వంతున పెరిగింది. 2024లో అయితే ఇది రికార్డు స్థాయిలో 5.9 మి.మీ పెరిగింది. కనీసం 50 సెం.మీ సముద్ర మట్టం పెరుగుదల ఇప్పటికే తప్పనిసరిగా సంభవించే పరిస్థితిలో ఉంది. దీని ప్రభావం భవనాలు, రోడ్లు, నౌకాశ్రయాలు వంటి భౌతిక మౌలిక సదుపాయాల నష్టంతో మాత్రమే పరిమితం కాదు. చూశ్రీంశీ =ఘుం – ఆదివాసులను ఆదుకోవాలి చూంజవతీఅంవఎవత్ ప్రజల జీవనోపాధి, ఆర్థిక వ్యవస్థ, తీరప్రాంతాల ప్రజల భద్రత వంటి అనేక అంశాలపై తీవ్రమైన ప్రభావం పడవచ్చు. అందువల్ల దాని ప్రభావాలను ఎదుర్కొనేందుకు మనం ముందుగానే చర్యలు తీసుకోవడం తప్పనిసరి. ముంబై, కోల్‌కతా, ఢాకా నగరాల్లో 1.4 కోట్లకుపైగా ప్రజలు శాశ్వతంగా నీటిలో మునిగిపోయే ప్రమాదం ఉందని, వారు తమ ప్రాణాలను, ఇళ్లను, జీవనోపాధిని కోల్పోతారని ఐక్యరాజ్యసమితి అంచనా వేస్తోంది. దక్షిణాసియాలో ప్రమాదానికి గురికానున్న నగరాలకు, మయామి, న్యూయార్క్ వంటి సంపన్న తీర నగరాలకు మధ్య ముఖ్యమైన తేడా ఉంది. మయామి, న్యూయార్క్ వంటి సంపన్న నగరాల్లో భవనాలు, రవాణా వ్యవస్థలు, ఆస్తులు ధ్వంసం కావడం లేదా వాటి విలువ తగ్గిపోవడం జరుగుతుంది. చూశ్రీంశీ =ఘుం – క్లిష్ట దశలో ఆర్ఎస్ఎస్, బిజెపి అయితే ముంబై, కోల్‌కతా వంటి నగరాల్లో ప్రజలు తమ ఇళ్లు, ఉద్యోగాలు, జీవనోపాధిని కోల్పోయి వేరే ప్రాంతాలకు తరలిపోయే పరిస్థితి ఏర్పడవచ్చు. ఐక్యరాజ్యసమితి అంచనాల ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాలకు వాతావరణ మార్పుల వల్ల కలిగే ప్రభావాలను ఎదుర్కోడానికి ప్రతి సంవత్సరం 310 బిలియన్ డాలర్ల నుంచి 365 బిలియన్ డాలర్ల వరకు నిధులు అవసరం. భారతదేశం తన సొంత పెట్టుబడులతోపాటు బహు పాక్షిక సంస్థల నుంచి వచ్చే నిధులు, రాయితీతోకూడిన రుణాలును కూడా ఉపయోగించుకోక తప్పదు. ముఖ్యంగా తీర ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులను గతంలో వచ్చిన వరదల ఆధారంగా మాత్రమే కాకుండా, భవిష్యత్తులో సముద్ర మట్టం ఎంత పెరుగుతుంది? భూమి ఎంతమేరకు కుంగిపోతుంది? అనే కోణంలో దీర్ఘకాలిక అంచనాలను పరిగణనలోకి తీసుకోవాలి. వరదలు, సముద్ర మట్టం పెరగడం వంటి విపత్తులు వచ్చిన తరువాత భారీగా డబ్బుఖర్చు చేయడం కన్నా అవి రాకముందే రక్షణ చర్యలు చేపట్టడం అవసరం. మాస్టర్ ప్లానుల్లో కొత్త నిర్మాణాలకు అనుకూలం కాని ప్రాంతాలను స్పష్టంగా గుర్తించాలి. అలాగే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రత్యామ్నాయ మార్గాలను, అత్యవసర పరిస్థితుల్లో కీలకమైన మౌలిక సదుపాయాలను రక్షించాలి. వాతావరణ మార్పులకు తట్టుకునే సామర్థం ఉన్న గృహాల కోసం భూమిని ముందుగానే కేటాయించాలి. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రజలను ప్రమాదకర ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించే ప్రణాళికలను సిద్ధం చేయాలి. ముందస్తు హెచ్చరికల వ్యవస్థలను, స్థానికంగా సముద్ర మట్టం పెరుగుదలను పర్యవేక్షించే వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలి. ముందుగానే సరైన ప్రణాళికలు రూపొందించడం, ప్రమాదకర ప్రాంతాల్లో నిర్మాణాలను నియంత్రించడం, ప్రజలకు సురక్షితమైన గృహాలను నిర్మించడం, ఇవన్నీ చేస్తే భవిష్యత్తులో జరిగే నష్టాన్ని చాలావరకు తగ్గించవచ్చు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలకేదీ పరిష్కారం?

విద్యుత్ ఉద్యోగుల పని స్వభావాన్ని ఇతర ప్రభుత్వ ఉద్యో గాలతో సాధారణంగా పోల్చడం సమంజసం కాదు. విద్యుత్ లైన్లపై, సబ్‌స్టేషన్లలో, పవర్ ప్లాంట్లలో, తుఫాన్లు, భారీ వర్షాలు, ఎండలు వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా వారు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రతి సంవత్స రం విద్యుత్ ప్రమాదాల్లో ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఆందోళ న కలిగిస్తున్నాయి. భద్రతా ప్రమాణాలు, తగినంత సిబ్బంది, శిక్షణ, రక్షణ పరికరాలు, సరైన పని విధానాలు లేకపోతే ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతుంది. విద్యుత్ ప్లాన్‌లు పోల్చండి సముద్ర రవాణా ఎంచుకోండి తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి రంగానికే తలమానికంగా చెప్పుకోదగిన యాదాద్రి సూపర్ థర్మల్ పవర్ ప్లాంట్‌లోని కోల్ హ్యాండ్లింగ్, యాష్ హ్యాండ్లింగ్ ప్లాంట్ల నిర్వహణను ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించే ప్రతిపాదనలు, విద్యుత్ రంగంలోని భాగస్వామ్య పక్షాలకు ఏమాత్రం ప్రయోజనకారి కాని 'రైతు డిస్కం' ఏర్పాటు దిశగా అడుగులు, ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రావాల్సిన వేతన సవరణ ప్రక్రియలో ఆలస్యం, క్షేత్రస్థాయిలో ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్న ఆర్టిజన్ల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం వంటి సుమారు 14 ప్రధాన అంశాలపై తెలంగాణ విద్యుత్ ఉద్యోగ సంఘాలు గత కొన్ని రోజులుగా వివిధ రూపాల్లో తమ నిరసనను వ్యక్తం చేస్తున్నాయి. విద్యుత్ సంస్థల్లో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒక అయోమయ పరిస్థితి నెలకొన్నదనే ఆందోళన ఉద్యోగుల్లో వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితిని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి, ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. పరిపాలనా సౌలభ్యం, ఆర్థిక పరిపుష్టి, జవాబుదారీతనం, మెరుగైన విద్యుత్ సేవలు వంటి లక్ష్యాలతో కొన్ని సంస్థలు ఏర్పాటు చేయబడ్డాయి. ఎపిఎస్ఇబి విభజన సమయంలో ఉద్యోగ సంఘాలు, ప్రభుత్వం, విద్యుత్ సంస్థల మధ్య త్రైపాక్షిక ఒప్పందం కూడా జరిగింది. ఉద్యోగుల భద్రత, పెన్షన్లు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, ప్రమోషన్లు, వేతన సవరణ తదితర అంశాలకు ఈ ఒప్పందంలో రక్షణ కల్పించబడింది. ఉద్యోగుల భవిష్యత్ భద్రత కోసం పెన్షన్ ట్రస్టులు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఈ వ్యవస్థలో భాగంగానే ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి విద్యుత్ ఉద్యోగుల వేతన సవరణ జరుగుతూ వస్తోంది. గత మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయానికి ప్రస్తుత వేతన సవరణ కూడా మినహాయింపు కాకూడదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో విద్యుత్ ఉద్యోగుల పాత్రను విస్మరించలేం. ఆర్‌టిసి, సింగరేణి తదితర ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులతో సమానంగా విద్యుత్ ఉద్యోగులు కూడా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని మింట్ కాంపౌండ్, విద్యుత్ సౌధ తదితర ప్రాంతాలు తెలంగాణ ఉద్యమంలో విద్యుత్ ఉద్యోగుల చైతన్యానికి కేంద్రాలుగా నిలిచాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్ రంగంలో అనేక సవాళ్లు ఎదురయ్యాయి. రాష్ట్రం ఏర్పడితే విద్యుత్ కొరతతో తెలంగాణ చీకటిమయమవుతుందనే అంచనాలు కూడా అప్పట్లో వినిపించాయి. అటువంటి పరిస్థితుల్లో విద్యుత్ ఉద్యోగులు రేయింబవళ్లు పనిచేసి రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను నిలబెట్టారు. ఉద్యోగుల విభజనలో భాగంగా సుమారు 1,252 మంది ఆంధ్ర ప్రాంత స్థానికత కలిగిన ఉద్యోగులను రిలీవ్ చేసిన తర్వాత కూడా విద్యుత్ వ్యవస్థను సమర్థంగా నిర్వహించడం, రాష్ట్రంలో నిరంతరాయ విద్యుత్ సరఫరాను సాధించడంలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకం. విద్యుత్ సంస్థల్లో అత్యంత కీలకమైన క్షేత్రస్థాయి సిబ్బందిలో ఆర్టిజన్లు ఒకరు. విద్యుత్ లైన్లు, సబ్‌స్టేషన్లు, ఇతర విద్యుత్ వ్యవస్థల నిర్వహణలో వారు ప్రత్యక్షంగా పనిచేస్తున్నారు. గతంలో ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేసిన పలువురు ఆర్టిజన్లను గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ సంస్థల పరిధిలోకి తీసుకురావడం జరిగింది. తమకు ఎపిఎస్ఇబి సర్వీస్ రూల్స్‌కు అనుగుణంగా న్యాయమైన సేవా ప్రయోజనాలు కల్పించాలని వారు కోరుతున్నారు. వారి సమస్యలను కేవలం ఉద్యోగుల సమస్యలుగా చూడకూడదు. విద్యుత్ వ్యవస్థ భద్రతతో ముడిపడి ఉన్న అంశంగా ప్రభుత్వం చూడాలి. విద్యుత్ ఉద్యోగుల పని స్వభావాన్ని ఇతర ప్రభుత్వ ఉద్యోగాలతో సాధారణంగా పోల్చడం సమంజసం కాదు. విద్యుత్ లైన్లపై, సబ్‌స్టేషన్లలో, పవర్ ప్లాంట్లలో, తుఫాన్లు, భారీ వర్షాలు, ఎండలు వంటి ప్రతి కూల వాతావరణ పరిస్థితుల్లో కూడా వారు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రతి సంవత్సరం విద్యుత్ ప్రమాదాల్లో ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. భద్రతా ప్రమాణాలు, తగినంత సిబ్బంది, శిక్షణ, రక్షణ పరికరాలు, సరైన పని విధానాలు లేకపోతే ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతుంది. గత పన్నెండేళ్లలో విద్యుత్ డిమాండ్ పెరగడంతోపాటు వేలాది కొత్త సబ్‌స్టేషన్లు, జనరేటింగ్ స్టేషన్లు, లైన్లు, ఇతర నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలు ఏర్పడ్డాయి. కానీ దానికి అనుగుణంగా అన్ని స్థాయిల్లో సిబ్బంది నియామకాలు జరగలేదనే ఆందోళన ఉంది. కొన్ని సబ్‌స్టేషన్లలో అవసరమైన స్థాయిలో ఆపరేటింగ్ సిబ్బంది లేకపోవడం, ఒకరిద్దరు సిబ్బందితోనే షిఫ్ట్ విధులు నిర్వహించాల్సి రావడం భద్రతాపరంగా తీవ్రంగా పరిగణించాల్సిన విషయం. విద్యుత్ సంస్థల్లో ఇటీవలి పరిణామాలపై ఉద్యోగ సంఘాలు ప్రస్తావించిన పలు అంశాల వాస్తవాలను ప్రభుత్వం పారదర్శకంగా పరిశీలించాలి. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల పెండింగ్, భూగర్భ కేబుళ్ల అంచనాల్లో పెరుగుదల, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, ఉత్పత్తి సంస్థల్లో ప్రైవేట్ కాంట్రాక్టింగ్ తదితర అంశాలపై సమగ్ర సాంకేతిక, ఆర్థిక సమీక్ష జరగాలి. 4,000 మెగావాట్ల సామర్థ్యం కలిగిన యాదాద్రి సూపర్ థర్మల్ పవర్ ప్లాంట్ తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి రంగంలో అత్యంత కీలకమైన ఆస్తి. ఇలాంటి భారీ ప్రభుత్వ విద్యుత్ కేంద్రంలోని కోల్ హ్యాండ్లింగ్, యాష్ హ్యాండ్లింగ్ వంటి కీలక కార్యకలాపాలను దీర్ఘకాలికంగా ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ముందు అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించాలి. మూడు సంవత్సరాల కాలానికి ప్రైవేట్ సంస్థకు పనులు అప్పగించే ప్రతిపాదన ఉంటే, దాని ఆర్థిక ప్రయోజనం, సాంకేతిక అవసరం, ఉద్యోగులపై ప్రభావం, భద్రతా అంశాలు, భవిష్యత్ నిర్వహణపై ప్రభావం వంటి అంశాలను బహిరంగంగా వెల్లడించాలి. విద్యుత్ప్లాన్‌లు పోల్చండి బిజెపి యాదాద్రి వంటి భారీ విద్యుత్ కేంద్రాన్ని బలోపేతం చేయడానికి అవసరమైన ఇంజనీర్లు, సాంకేతిక సిబ్బంది, ఆపరేటర్లు, నిర్వహణ సిబ్బందిని తగిన సంఖ్యలో అందుబాటులో ఉంచాలి. జెన్కోలో సిబ్బంది పునర్వ్యవస్థీకరణ చేపట్టి, అవసరానికి మించి సిబ్బంది ఉన్న ప్రాంతాల నుంచి అవసరం ఉన్న ప్లాంట్లకు సాంకేతిక సిబ్బందిని కేటాయించాలి. ముఖ్యంగా యాదాద్రి ప్లాంట్‌కు అవసరమైన ఇంజనీరింగ్, ఆపరేషన్, మెయింటెనెన్స్ సిబ్బందిని సమకూర్చాలి. అదే సమయంలో ఖాళీ పోస్టులను గుర్తించి, అవసరమైన చోట ప్రత్యక్ష నియామకాలు చేపట్టాలి. అన్ని కేడర్లలో అర్హత ఉన్న ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలి. ఇది కేవలం ఉద్యోగుల సంతృప్తి కోసం మాత్రమే కాదు. విద్యుత్ సంస్థల పనితీరు, ఉత్పత్తి సామర్థ్యం, సరఫరా నాణ్యత, భద్రత వంటి అంశాలన్నీ తగినంత సిబ్బందిపైనే ఆధారపడి ఉంటాయి. వ్యవసాయ విద్యుత్ వినియోగదారుల కోసం ప్రత్యేక పంపిణీ సంస్థ ఏర్పాటు చేయాలన్న నిర్ణయం కూడా విస్తృతంగా చర్చించాల్సిన అంశం. విద్యుత్ పంపిణీ వ్యవస్థలో వ్యవసాయం, గృహ, వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారుల మధ్య సాంకేతిక, ఆర్థిక పరస్పర సంబంధాలు చాలా ఎక్కువగా ఉంటాయి. అందువల్ల ప్రత్యేక సంస్థ ఏర్పాటు వల్ల వాస్తవంగా ఏ ప్రయోజనం కలుగుతుంది? అదనపు పరిపాలనా వ్యయం ఎంత? ఇప్పటికే ఉన్న డిస్కంలపై దాని ప్రభావం ఏమిటి? సిబ్బంది విభజన ఎలా జరుగుతుంది? ఆస్తులు, అప్పులు, పెన్షన్ బాధ్యతలు ఎలా పంచబడతాయి? వ్యవసాయ విద్యుత్ సరఫరా నాణ్యత మెరుగుపడుతుందా? వంటి ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు లేకుండా ముందుకు వెళ్లడం సరికాదు. విద్యుత్ప్లాన్‌లు పోల్చండి విద్యుత్ సేవ అందించడమే లక్ష్యమైతే, సంస్థల సంఖ్య పెంచడం కంటే వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రాధాన్యత కావాలి. తెలంగాణ విద్యుత్ రంగం రాష్ట్ర ఆర్థిక, పారిశ్రామిక, వ్యవసాయ అభివృద్ధికి వెన్నెముక. విద్యుత్ ఉద్యోగులు ఈ వ్యవస్థలో కీలక భాగస్వాములు. అందువల్ల ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం కేవలం పారిశ్రామిక వివాదంగా చూడకూడదు. విద్యుత్ రంగ భవిష్యత్తుతో ముడిపడిన అంశంగా చూడాలి. వేతన సవరణ కమిటీని వెంటనే ఏర్పాటు చేయడం, ఆర్టిజన్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించడం, ఖాళీ పోస్టులను భర్తీ చేయడం, అన్ని కేడర్లలో ప్రమోషన్లు కల్పించడం, సబ్‌స్టేషన్లలో తగినంత సిబ్బందిని నియమించడం, విద్యుత్ ఉద్యోగుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం, జెన్కోలో అవసరమైన సిబ్బంది పునర్వ్యవస్థీకరణ చేయడం, యాదాద్రి ప్లాంట్‌కు నాణ్యమైన బొగ్గు అందుబాటులో ఉంచడం, జెన్కో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయడం వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి.

మట్టితో మహా గణపతి..

ఆరో తరగతి చిన్నారి అద్భుత సృష్టి!

జహీరాబాద్, సెప్టెంబర్ 15: వినాయక చవితి అంటే కొత్త విగ్రహం కొనుక్కొచ్చి పూజలు చేయడం మాత్రమే కాదు.. మన చేతులతోనే పర్యావరణహిత గణపతిని తయారు చేసుకోవచ్చని ఓ ఆరో తరగతి చిన్నారి నిరూపించాడు. జహీరాబాద్ పట్టణంలోని రాచన్నపేట్ కాలనీకి చెందిన విద్యార్థి నితిన్ దేవదాసి తయారు చేసిన మట్టి వినాయక విగ్రహం ఇప్పుడు స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా మారింది. రాచన్నపేట్ కాలనీకి చెందిన నితిన్ దేవదాసి శాంతినికేతన్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. వినాయక చవితి సందర్భంగా విగ్రహం కొనుగోలు చేయకుండా.. తన సృజనాత్మకతకు పదును పెట్టి స్వచ్ఛమైన మట్టితో దాదాపు రెండు అడుగుల ఎత్తైన వినాయక విగ్రహాన్ని స్వయంగా తయారు చేశాడు. విగ్రహాన్ని పరిశీలిస్తే చిన్నారి చేసిన పనితనం స్పష్టంగా కనిపిస్తోంది. గణపతి ఆకృతి, ముఖ కవళికలు, అలంకరణలో చూపిన శ్రద్ధ ఆకట్టుకుంటున్నాయి. చిన్న వయసులోనే ఇంత చక్కటి విగ్రహాన్ని తయారు చేయడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇంటి ఆవరణలో ప్రతిష్ఠ.. భక్తిశ్రద్ధలతో పూజలు నితిన్ తయారు చేసిన మట్టి గణపతిని కుటుంబ సభ్యులు ఇంటి ఆవరణలో ప్రతిష్ఠించారు. అనంతరం కుటుంబ సభ్యులతో పాటు కాలనీ వాసులు కూడా గణనాథుడిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. మట్టి విగ్రహాన్ని చూసేందుకు స్థానికులు ఆసక్తి చూపుతున్నారు. చిన్నారి ప్రతిభను అభినందిస్తూ అతడిని ప్రోత్సహిస్తున్నారు. చిన్నారులు ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లు, గేమ్స్‌లో గడుపుతున్న ఈ రోజుల్లో.. నితిన్ మాత్రం తన సమయాన్ని సృజనాత్మకతకు కేటాయించి మట్టి గణపతిని తయారు చేయడం అభినందనీయమని కాలనీ వాసులు అంటున్నారు. "ఆరో తరగతి చదివే వయసులోనే ఇంత పెద్ద గణపతి విగ్రహాన్ని సొంతంగా తయారు చేయడం గొప్ప విషయం. నితిన్‌లో మంచి కళా ప్రతిభ ఉంది. ఇలాంటి పిల్లలను ప్రోత్సహించాలి" అంటూ స్థానికులు ప్రశంసిస్తున్నారు. రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో.. సహజ మట్టితో గణపతి విగ్రహాన్ని తయారు చేసి పూజించడం ద్వారా నితిన్ మంచి సందేశం ఇచ్చాడని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

కమలంపై అఖిలేశ్ యుద్ధభేరి

భారత్‌లో దాదాపు 25 కోట్ల జనాభా, 80 లోక్‌సభ స్థానాలు కలిగిన యుపి 19వ శాసనసభ 403 స్థానాలకు వచ్చే ఏడాది ఆరంభంలో జరిగే ఎన్నికలకు అధికార బిజెపి, ప్రధాన ప్రతిపక్షం సమాజ్‌వాదీ పార్టీ నేతలు అప్పుడే 'యుద్ధభేరి' మోగించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్ సారథ్యంలో మళ్లీ విజయ సాధనతో 2029 లోక్‌సభ ఎన్నికల్లో తిరుగులేని అధికారాన్ని సుస్థిరం చేసుకోవాలని కమలనాథులు వ్యూహాత్మకంగా పావులుకదుపుతున్నారు. కాగా గత పదేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్న ప్రధాన ప్రతిపక్షం సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ (53) 19వ శాసనసభ ఎన్నికలలో సత్తాచాటి అధికారంలోకి రావడానికి సకల శక్తులు ఒడ్డుతున్నారు. కమలం పార్టీని గద్దె దించాలంటే ఆ పార్టీకి ప్రధాన మద్దతుదార్లుగాఉన్న బ్రాహ్మణులను సైకిల్ వైపు తిప్పుకోవాలని అఖిలేశ్ బ్రాహ్మణ సమ్మేళనాలు, పూజలలో పాల్గొంటూ వారిని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. 2012 నుండి 14 ఏళ్లపాటు లోక్‌సభ సభ్యురాలిగా ఉన్న ఆయన సతీమణి డింపుల్ యాదవ్ కూడా ఇప్పుడు పార్టీ వ్యవహారాలలో క్రియాశీలక పాత్ర వహిస్తూ వివిధ వర్గాలను పార్టీ వైపు ఆకర్షించే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ప్రశ్నపత్రాల లీకేజీపై నిరసన తెలుపుతున్న బొద్దింకల (సిజెపి) పార్టీ నేతలు, యువతకు, ఆమరణ దీక్ష చేస్తున్న లడఖ్‌నేత సోనమ్ వాంగ్‌చుక్‌ను స్వయంగా కలిసి సంఘీభావం ప్రకటించారు. పార్లమెంటు వెలుపల తరచూ పత్రికా ప్రతినిధులను కలుసుకొని తాజా రాజకీయ పరిణామాలను, వారి విశ్లేషణలను తెలుసుకుంటున్నారు. అయోధ్య రామాలయానికి వచ్చిన వేలకోట్ల విరాళాలను ట్రస్టీలు దిగమింగడం, రాముని పేరుతో, భక్తి పేరుతో దగా చేయడం, నీట్ ప్రశ్నపత్రం లీకేజీ, విద్యార్థుల ఆత్మహత్యల గురించి డింపుల్, సమాజ్‌వాదీ ఎంపిలు లోక్‌సభలో ఎండగట్టారు. సమాజ్‌వాదీ పార్టీ వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వస్తే అర్హులైన మహిళలకు 'మహిళా సమ్మాన్ యోజన' కింద ఏటా వారి ఖాతాల్లో రూ. 40 వేలు జమ చేస్తామని అఖిలేశ్, డింపుల్ దంపతులు పత్రికా ప్రతినిధుల సమావేశంలో వాగ్దానం చేసి మహిళలను ఆకట్టుకున్నారు. ప్రధాని మోడీ దన్నుతో ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ నిధి కింద రూ. 15 వేలు మహిళల ఖాతాలలో జమచేసి ఎన్‌డిఎ అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. అందుకే ఇప్పుడు ప్రధాన పార్టీలకు మహిళలకు నగదు బదిలీ చేయడం 'తారక మంత్రంగా' మారింది. కాగా సమాజ్‌వాదీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలపట్ల దురుసుగా వ్యవహరించారని, హింస, దౌర్జన్యాలు పెరిగి ప్రజా జీవితం దుర్భరంగా మారిందని సిఎం యోగీ ఆదిత్యనాథు, ఉపముఖ్యమంత్రి కేశవప్రసాద్ మౌర్య తదితర కమల నేతలు సాగిస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టడానికి మృదుస్వభావి, మెయిన్‌పురి ఎంపి డింపుల్ గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.

క్లిష్ట దశలో ఆర్ఎస్ఎస్, బిజెపి

ఆర్ఎస్ఎస్ తన ఒరిజనల్ తరహాలో తమ లక్షాల కోసం సాంస్కృతిక, సామాజిక రంగాల కృషికి పరిమితమై ఉంటే పురోగమనం కూడా పరిమితంగానే ఉండేది. కాని రాజ్యాధికారాన్ని జనసంఘ, బిజెపి రూపాలలో ఉపయోగించుకున్నందు వల్ల మాత్రమే అందుకు వేగం వచ్చింది. అనగా, అధికారం అనే వాహనంపై, అది సజావుగా పనిచేయటంపై, దాని వేగంపై ఆర్ఎస్ఎస్ లక్షాల పురోగమన వేగం కూడా ఆధారపడిందన్న మాట. బిజెపి ఎన్నికల ప్రచారానికి ఆర్ఎస్ఎస్ తోడ్పడటంలోని ఉపయోగాన్ని కాదనటం లేదు. కాని, అధికారంలోని ఉపయోగం మహాశక్తివంతమైనది. ఆర్ఎస్ఎస్ ప్రచారం బిజెపి విజయానికి ఉపయోగపడే దానికి అనేక రెట్లు, బిజెపి రాజకీయాధికారం ఆర్ఎస్ఎస్ లక్షాలకు ఉపయోగపడుతుంది. దీనిని బట్టి తేలుతున్నదే మంటే, బిజెపి అధికార చక్రం, లేదా పరిపాలనా చక్రం లేదా ప్రజాదరణ చక్రం సజావుగా ముందుకు సాగకపోతే ఆర్ఎస్ఎస్ లక్షాలు ముందుకు పోయే చక్రం కూడా కుంటుపడుతుంది. సుదీర్ఘ లక్షాల కోసం ఒక సుదీర్ఘ ప్రస్థానాన్ని సాగిస్తున్న ఆర్ఎస్ఎస్, బిజెపిలు ఇటీవల ఒక క్లిష్ట దశలోకి ప్రవేశించాయని చెప్పాలి. ఆ లక్షాల మంచి చెడులు ఏమిటన్నది ఒక చర్చ అవుతే, అవి ఏమైనప్పటికీ వారి ప్రయాణం ఆ దశలో ఏ విధంగా ఉంది? వారు ఆ లక్షాలకు చేరువవుతున్నారా? అన్నవి మరొక చర్చ. లక్షాలు ఏవైనప్పటికీ ఆ ప్రయాణం సవ్యంగా సాగనట్లయితే వారు విఫలమవుతున్నట్లే భావించాలి. కనుకనే ఆ రెండు సంస్థలకు క్లిష్ట దశ ఎదురవుతున్నది. క్లుప్తంగా చెప్పాలంటే, ఆర్ఎస్ఎస్ లక్షం భారతదేశాన్ని హిందూ రాజ్యంగా మార్చటం. ఇది వారు అనేదే గనుక మనం ఊహిస్తున్నది ఏమీ లేదు. ఆ సంస్థకు అనుబంధంగా మొదట ఏర్పడిన జనసంఘ్, తర్వాత స్థాపితమైన బిజెపిల లక్షం ప్రభుత్వాధికారాన్ని సంపాదించి, దానిని హిందూ రాజ్యస్థాపన కోసం ఆర్ఎస్ఎస్‌కు ఒక సాధనంగా మార్చటం. ఆర్ఎస్ఎస్‌కు కార్యరంగం హిందూ మతం, తత్సంబంధిత ధార్మిక క్షేత్రం, సాంస్కృతిక రంగం. భారతదేశంలో అత్యధికులు హిందుకులు అయినందున, వారిలో వ్యక్తులుగా, కుటుంబాలుగా, సామాజికులుగా మత విశ్వాసాలకు, ఆచరణలకు పరిమితమై ఉన్న మతాన్ని వారి మధ్య ఒక బంధనంగా మరింత బలపరచటం, వారి సుదీర్ఘ లక్షంలో మొదటి అడుగు.దేశంలోని ఇతర మతాలు, విశ్వాసాల వారిని ప్రత్యర్థులుగా, శత్రువులుగా భావింపచేయటం రెండవ అడుగు. దేశంలోని భిన్న ప్రాంతాలు, భాషలు, సంస్కృతులు వాటి ఉనికితో అవి జీవించటం వల్ల దేశ ఉనికికి, ఐక్యతకు ప్రమాదం వాటిల్లుతుందని, అందువల్ల వాటి ప్రత్యేక ఉనికి రద్దయిపోయి తాము నిర్దేశించే ఏక త్రితభాష, సంస్కృతి ఆధిపత్యాలలోకి ఒదిగిపోయేట్లు చేయాలన్నది మూడవ అడుగు. చివరగా వేర్వేరు ప్రాంతాలు, సామాజిక తరగతుల వారికి తమవైన వేర్వేరు రాజకీయ సిద్ధాంతాలు, విశ్వాసాలు ఉండేందుకు అనుమతించరాదని, అటువంటి భిన్నత్వాలను అణచివేసి, తమ లక్షాలకు అనుగుణమైన రూపాలు మాత్రమే మిగిలి ఉండేట్లు చూడాలన్నది నాల్గవ అడుగు. మరిన్ని కనుగొనండి సామాజిక పోరాటాల్లో చేరండి కుడిపక్ష విశ్లేషణలు చదవండి ఆధ్యాత్మిక కంటెంట్ చూశ్రీంశీ =ఘుం – తీర ప్రాంత నగరాలకు తీరని ముప్పు ఆయా భిన్నత్వాలు తాము చెప్పే ఏకత్వానికి భంగకరమన్నది వాదన. ఈ పద్ధతిలో తాము సాంస్కృతికంగా, సామాజికంగా ముందుకు వెళితే సరిపోతుందని, వేరే రాజకీయ సాధనాలను సృష్టించనక్కరలేదని మొదట కొన్ని దశాబ్దాల పాటు భావించారు. ఆ తర్వాత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి, పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పడి తద్వారా ఎన్నికలూ అధికారాల దశను గమనించటంతో, తగిన చర్చల తర్వాత ప్రత్యక్ష రాజకీయాల పట్ల వ్యతిరేకతను మార్చుకున్నారు. తమ లక్షాల కోసం రాజకీయాలను, ప్రభుత్వాధికారాన్ని కూడా మరొక సాధనంగా ఉపయోగించుకోవచ్చునని నమ్మారు. రాజకీయవార్తలు చదవండి ఆ విధంగా తిరిగిన మలుపు జనసంఘ్‌గా మొదలై బిజెపి వరకు వచ్చింది. ఒకవైపు మతం, సంస్కృతి, సామాజిక రంగాలలో ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ సంస్థలు పనిచేస్తూ పోగా, మరొక వైపు వారి రాజకీయ పార్టీలు అధికార సంపాదన, దానిని ఉపయోగించి ఆర్ఎస్ఎస్ లక్షాలను ముందుకు తీసుకుపోయే ప్రయత్నాలలో నిమగ్నమయాయి. ఈ విధమైన డబుల్ ఇంజన్ కృషి కొంతకాలం సజావుగా సాగి మంచి ఫలితాలనే ఇచ్చింది. ఒకవైపు హిందూ మత భావనలు, ఐక్యతలు, పరమతాల పట్ల వ్యతిరేకతలు, సెక్యులరిజం అనే యోచనల తిరస్కరణ, ఇది హిందువుల దేశం మాత్రమే అన్న నమ్మకాలు విస్తరించటం, బలపడటం కనిపించింది. మరొక వైపు బిజెపి అధికార విస్తరణ కూడా సాగింది. స్వంత బలంతో కొంత జరగగా, మధ్యేమార్గ పార్టీలు, వామపక్షాలు స్వయంకృతాపరాధాలతో బలహీనపడగా ఆ శూన్యంలోకి ప్రవేశించటం, పెద్ద పార్టీని ఆశ్రయిస్తే తమకు కొన్ని అవకాశాలు లభిస్తాయనే అవకాశవాద చిన్న పార్టీలు ఇటువైపు మళ్లటం వల్ల మరికొంత జరుగుతూ వచ్చింది. మరిన్ని కనుగొనండి బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ డిక్షనరీలు శోధించండి తెలంగాణ వార్తలు మొత్తం మీద అటు ఆర్ఎస్ఎస్, ఇటు బిజెపిల పురోగతి కొంతకాలం పాటు వారి దృష్టిలో సంతృప్తికరంగా సాగింది. ఆ ప్రయాణం అదే విధంగా మరికొంత కాలం నిరాఘాటంగా జరిగి ఉంటే ఏమియేది? ఇక్కడ జోస్యం ఏమీ చెప్పటం లేదుగాని, తార్కికంగా ఆలోచించినట్లయితే వారి లక్షాలు ఇంకా చాలా వరకు ముందుకు పోయేవి. సూటిగా అనుకోవాలంటే ఆర్ఎస్ఎస్ తొలుత లక్షంగా పెట్టుకున్న హిందూ రాజ్యం సంపూర్ణ రూపంలో కాకపోయినా, ఒక ముసాయిదాగా సిద్ధించి ఉండేదేమోననిపిస్తుంది. కాని ఆ పథకం క్రమంగా భంగపడుతున్నట్లు తోస్తున్నది. ఆర్ఎస్ఎస్ వైపు నుంచి, బిజెపి వైపు నుంచి, వారిద్దరిని కలిపిన డబుల్ ఇంజిన్ సారథ్యం వైపు నుంచి కూడా. వారికి ఒక క్లిష్ట దశ మొదలైందని మొదట అనుకున్నది అందువల్లనే. సామాజికపోరాటాల్లో చేరండి అది ఎట్లానో కొన్ని వివరాలు చూద్దాము. ఇక్కడ మొదట గుర్తించవలసింది ఏమంటే, ఆర్ఎస్ఎస్ తన ఒరిజనల్ తరహాలో తమ లక్షాల కోసం సాంస్కృతిక, సామాజిక రంగాల కృషికి పరిమితమై ఉంటే పురోగమనం కూడా పరిమితంగానే ఉండేది. కాని రాజ్యాధికారాన్ని జనసంఘ, బిజెపి రూపాలలో ఉపయోగించుకున్నందు వల్ల మాత్రమే అందుకు వేగం వచ్చింది. అనగా, అధికారం అనే వాహనంపై, అది సజావుగా పనిచేయటంపై, దాని వేగంపై ఆర్ఎస్ఎస్ లక్షాల పురోగమన వేగం కూడా ఆధారపడిందన్న మాట.

సంపాదకీయం

తెలంగాణ బిజెపి నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలి !

నిస్సిగ్గుగా..నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిన విక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ది చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదనలు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎలా ఉన్నా తెలంగాణకు మాత్రం తీవ్ర అన్యాయం చేశారు. కీలకమైన రంగాలు వేటికీ ఘనమైన కేటాయింపులు జరపలేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద కేటాయింపులు సరిగా లేదు. పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టటానికి ఏ చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా- అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపూ కనపడలేదు. ఉపాధి అనుసంధాన ప్రోత్సాహక పథకం యజమానులకు ఉపయోగపడుతుంది తప్ప ఉద్యోగార్థులకు పెద్దగా మేలు చేసేది కాదు. యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తారు సరే ..శిక్షణానంతరం ఉద్యోగాల మాటేమిటి? అన్న ప్రశ్నకు ఈ బడ్జెట్‌లో సమాధానం లేదు. ఏడాదికి సగటున 78.5 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామన్న మంత్రి మాట, గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ వలె డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. ఎరువుల రాయితీని మరింత తగ్గించి, రైతులకు ద్రోహం చేసింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. గత బడ్జెట్‌తో పోలిస్తే ఎరువుల సబ్సిడీలో రూ.24,894 కోట్లు, ఆహార సబ్సిడీలో రూ.7082 కోట్లు కోత పెట్టారు. పాలమూరు-రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడలేదు. ఓ పక్క ఎపికి రూ.15 వేల కోట్ల నిధులతో పాటు రోడ్లు, మౌలిక వసతుల కల్పనకు, రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించిన కేంద్రం, కానీ, తెలంగాణకు మాత్రం హైదరాబాద్ టు బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి అత్తెసరు నిధులు మినహా మరెక్కడా తెలంగాణకు నిధుల ప్రస్తావన తీసుకురాలేదు. అయితే, హైదరాబాద్ టు బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌కు సంబంధించి తెలంగాణ పరిధి 150 కిలో మీటర్లు మాత్రమేనని దీనివల్ల పెద్దగా ఒనగూరే ప్రయోజనం లేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. దీంతోపాటు తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళ్లుగా ప్రతి బడ్జెట్‌లోనూ తెలంగాణకు కేంద్రం మొండిచేయి చూపుతుండడం, ఈబడ్జెట్ లో కూడా తెలంగాణకు మళ్లీ భంగపాటే ఎదురుకావడంతో సిఎం రేవంత్, మంత్రులు, దీనిపై అసెంబ్లీలో చర్చించాలని నిర్ణయించారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించకపోవడం దారుణం కాక మరోటి కాదు. కేంద్ర బడ్జెట్‌లో ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించినా ఆ యాక్ట్ పరిధిలోకి వచ్చే తెలంగాణ పేరు మాత్రం ప్రస్తావించలేదు. బిజెపి మిత్రపక్ష పార్టీలైనా జేడీయూ, టిడిపి పాలిత రాష్ట్రాలైన బీహార్, ఎపిలకే ప్రధాని మోడీ అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఎపి రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అందజేయనుండగా రాబోయే సంవత్సరాల్లో మరింత ఆర్థిక సాయం అందిస్తామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. దీంతోపాటు పోలవరం ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి తమవంతు కృషి చేస్తామని కేంద్రం హామి ఇవ్వడం విశేషం. రీ ఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం ఎపిలో పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటునందించడంతో పాటు విశాఖపట్నం టు చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌కు తోడ్పాటు, కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్‌కు అవసరమైన మౌలిక వసతులన్నీ కల్పిస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. ఆర్థిక ప్రగతికి దోహదం చేసే పారిశ్రామిక కారిడార్లకు ఈ ఆర్థిక సంవత్సరంలో అదనపు నిధులు కేటాయిస్తామని కేంద్రం సూచించింది. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు ఇదే కోటాలో నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోలేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్ టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ప్రస్తావనే లేకపోగా, ములుగు ట్రైబల్ యూనివర్సిటీకి అదనపు నిధుల అంశంతో పాటు తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో తీవ్ర అసంతృప్తికి గురిచేసింది. ఈ విషయంలో బిజెపి ఎంపిలు ఆత్మపరిశీలన చేసుకోవాలి. తెలంగాణ కోసం ఏమి చేయదల్చుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణ ఆత్మగౌరవం చాటాలి.

ఆదాయం పెరిగినా అభివృద్ధి శూన్యం

బడ్జెట్ కేటాయింపుల తీరుపై సర్వత్రా విమర్శలు

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ ఆదాయంలో పెరుగుదల 14.5 శాతం మేర ఉండగా, వ్యయంలో పెరుగుదల 5.94 శాతం మాత్రమే! పెరిగిన ఆదాయాన్ని ఆర్థిక కార్యకలాపాల విస్తరణకు ఉపయోగిస్తే- యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. కానీ, ఈ బడ్జెట్లో ఆ మొత్తాన్ని జిడిపిలో ఆర్థికలోటు తగ్గించే అంకెల విన్యాసం వైపు మళ్లించారు. ఇది కార్పొరేట్లను, అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడిదారులను సంతృప్తపరిచే చర్యే తప్ప- దేశ ప్రజలకు దోహదపడేది కాదు. ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రాలకు జరిపే నిధుల కేటాయింపు బిజెపి హయాంలో అంతకంతకు కుదించుకుపోతోంది. 2022 బడ్జెట్‌తో పోలిస్తే ఈసారి ఏకంగా రూ.40 వేల కోట్లకు ఎగనామం పెట్టేశారు! ప్రతిపక్షాల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాలకు మరింత ద్రోహం చేయటానికి ఇది దారి తీయొచ్చు! ప్రభుత్వరంగంలోని రూ.50 వేల కోట్ల మేర వాటాల ఉపసంహరణకు ప్రతిపాదించటం మరీ దారుణం. ఈసారి కూడా కేటాయింపుల్లో తీరని ద్రోహం జరిగింది. గొప్ప సాయం అందిస్తున్నట్టు ప్రసంగంలో ప్రవచించినా, నిజంగా చూపిన ప్రేమ శూన్యం. ఎపి విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని నెరవేర్చటానికి నిర్దిష్టమైన ప్రస్తావన కానీ, కేటాయింపులు కానీ చేయలేదు. రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్ల నిధులను అంతర్జాతీయ ద్రవ్య సంస్థల ద్వారా రుణం తీసుకోవ టానికి సాయపడతామని చెప్పారే కానీ, గ్రాంటుగా ఒక్క రూపాయి కూడా విదిలించలేదు. ఈ అప్పును ఎవరు చెల్లిస్తారో, వడ్డీని ఎవరు భరిస్తారో స్పష్టత లేదు. అప్పు ఇప్పించటమే ఒక ఘనమైన సహాయం అని కేంద్రం మభ్యపెట్టదలిస్తే అది రాష్ట్ర ప్రజలతో క్రూర పరిహాసమే! పోలవరం ప్రాజెక్టు గురించి గొప్ప ప్రస్తావనలు చేసినా, నిధుల కేటాయింపు మీద కానీ, నిర్వాసితులకు పునరావాసం మీద కానీ ఒక్క మాటా లేదు. విశాఖ రైల్వే జోనూ, కడప స్టీలు ఫ్యాక్టరీ ఊసే లేదు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటీకరించ బోమని ఆ మధ్య కేంద్ర మంత్రి కుమారస్వామి విశాఖలో కుంటి తుడుపు ప్రకటన చేశారు కానీ, ఈ బడ్జెట్లో అలాంటి భరోసా ఏమీ ఇవ్వలేదు. వెనకబడిన జిల్లాలకు సహాయం జాబితాలో ప్రకాశంను కూడా కలపటం హర్షించదగ్గదే కానీ, కొద్దిపాటి విదిలింపు నిధులతో ఒరిగేదేమీ ఉండదు. ఈ బడ్జెట్ ద్వారా రాష్ట్రానికి మేలు జరిగిపోయినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేయడం తొందరపాటే అవుతుంది. విభజన హామీలను అమలు జరపటం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. రాజధాని నిర్మాణానికి, పోలవరం పూర్తికి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకూ తగినన్ని నిధులు పొందటం మన హక్కు. గట్టిగా అడిగి, పోరాడి సాధించాలి. లేదంటే ఇలాంటి ప్రసంగాల ప్రహసనాలతో, అంకెల గారడీలతో మళ్లీ మళ్లీ మోసపోతూనే ఉంటాం. రాష్ట్ర విభజన జరిగి, పదేళ్లు గడిచిపోయాక కూడా 'అన్ని హామీలూ అమలు చేస్తా'మన్న దగ్గరే బిజెపి ప్రభుత్వం ఆగిపోవటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు.

పదేళ్ల తర్వాత అసెంబ్లీలో ప్రజాస్వామ్యం

సమస్యలపై చర్చించేలా అవకాశం : మంత్రి సీతక్క

హైదరాబాద్ : పదేళ్ల తర్వాత అసెంబ్లీలో ప్రజాస్వామ్యం కనిపిస్తోందని, బీఆర్ఎస్ హయంలో శాసనసభలో ప్రొటెస్ట్ చేస్తే సస్పెండ్ చేసే వారని, తెలంగాణ ఏర్పడిందే నియామకాల మీదని అలాంటి నియామకాలపై అధికారంలో వున్నపుడు బీఆర్ఎస్ స్పందించలేదని మంత్రి సీతక్క ఆరోపించారు. బుధవారం అసెంబ్లీ లాబీలో మంత్రి మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారు. కాంగ్రెస్ అధికారం రాగానే 30 వేల ఉద్యోగాలతో పాటు, జాబ్ నోటిఫికేషన్‌లు ఇచ్చామన్నారు. అధికారం పోయాక బీఆర్ఎస్ నేతలకు నిరుద్యోగులు గుర్తుకు వచ్చి ప్రొటెస్ట్ చేయటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేళ్లుగా ఉద్యోగాల భర్తీని పట్టించుకోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ కోసం డిమాండ్ చేయడం విడ్డూరమన్నారు. అసెంబ్లీ పోడియంలోకి వెల్లినా.. ప్లకార్డులు ప్రదర్శించినా.. గత ప్రభుత్వం సస్పెండ్ చేసేదని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అలా చేయడంలేదని మంత్రి సీతక్క అన్నారు. గతంలో నిరసనలను అణగదొక్కిన బీఆర్ఎస్.. ఇప్పుడు నిరసనకు దిగడం ఆశ్చర్యకరమన్నారు. బీఆర్ఎస్ నిరసనలతో రాష్ట్రంలో ఎంత ప్రజా స్వామ్యం వుందో అర్థం అవుతుందని, ఉద్యోగాల భర్తీలో వున్న చిక్కు ముడులను విప్పి నియామకాలు చేపట్టామని చెప్పారు. త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారామె. తండాల్లో జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా చర్యలు చేపడుతున్నామని, తండాలను రెవెన్యూ గ్రామాలుగా మార్చే అంశం చర్చిస్తున్నామన్నారు. 1936 నాటి రెవెన్యూ గ్రామాలే ఇంకా కొనసాగుతున్నాయని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. కాగా దివ్యాంగులపై ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్ చేసిన వ్యాఖ్యలు సరికాదని, దివ్యాంగులను కించపరిచేలా ఉన్నాయని.. దీని వెనుక వేరే ఆలోచన కనిపిస్తోందని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్‌లో ఫ్యూడల్ భావజాలం ఉందని, ఆమె తన ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని సూచించారు. దేవుడు ఇచ్చిన జన్మకు ఎవరు ఏం చేస్తారన్నారు. ఇప్పటికైనా అలాంటివి మానుకోవాలన్నారు. దివ్యాంగులుగా ఉన్న ఎంతోమంది గొప్ప స్థానాలకు వెళ్లారని, ఇతరుల సమర్థతను గుర్తించాలన్నారు. ఈ విషయం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని మత్రి సీతక్క స్పష్టం చేశారు.

ల్యాండ్ టైటిటలింగ్ యాక్ట్‌తో భూములు లాక్కునే స్థితి

అసెంబ్లీలో చట్టం రద్దుపై సిఎం చంద్రబాబు

అమరావతి : ఏపీ అసెంబ్లీలో ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు బిల్లుపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆలోచన లేకుండా గత ప్రభుత్వం ఈ చట్టాన్ని తెచ్చింది అని విమర్శించారు. న్యాయవాదులు గత ప్రభుత్వం తెచ్చిన చట్టానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు.. రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూ వివాదాలు పెరిగిపోయాయి.. గత ఐదేళ్లలో కుప్పంలో కూడా భూ వివాదాలుపై ఫిర్యాదులు వచ్చాయి.. ఏదైనా భూమిని 22 ఏ అని వేస్తే అది ప్రభుత్వ భూమి అయిపోతుంది.. ప్రభుత్వం ఒప్పుకుంటే మళ్లీ ప్రైవేటు భూమిగా మార్చేస్తారు.. నేరస్తుల దగ్గర టెక్నాలజీ ఉంటే రికార్డులు మార్చడం ఈజీ అయిపోయింది.. భూమి తరతరాలుగా వారసత్వం ప్రకారం వస్తోంది.. భూమికి పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తాం రాజముద్ర వేస్తాం.. సీఎం బొమ్మ వేసి అప్పట్లో పాస్ పుస్తకాలు ఇచ్చారు.. భూ సర్వే ద్వారా వివాదాలు పెరిగాయి అందుకే హోల్డ్ చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఈ చట్టం వల్ల పౌరుల ఆస్తి మొత్తం లాగేసే పరిస్థితి ఉంది అని చంద్రబాబు అన్నారు. ఎంత మంది హైకోర్టుకు భూ వివాదాలపై వెళ్లగలుగుతారు.. గత చట్టం వల్ల ఎవ్వరైనా ఈ భూమి నాది అంటే అది ల్యాండ్ ట్రిబ్యూనల్ కు వెళ్లిపోతుంది.. తద్వారా ప్రైవేటు ఆస్తులు లాగేయాలని చూసారు.. ఈ చట్టం వారసత్వ చట్టానికి విరుద్ధంగా ఉంది.. ఈ చట్టంలో ఉన్న పలు సెక్షన్లు రాజ్యాంగ విరుద్ధంగా ఉందన్నారు. ఈ చట్టానికి సంభందించి తెచ్చిన 512 జీవోను రహస్యంగా ఉంచారు.. మేం వచ్చాక చట్టాన్ని రద్దు చేస్తామన్నాం.. ఇతర దేశాల్లో ఉన్నవారి భూములు రికార్డులు మార్చితే 2 ఏళ్లలోపు గుర్తించకపోతే డీమ్డ్ టూ బి అని పెట్టేశారు.. ఈ నల్ల చట్టానికి సభ్యులు అందరూ కలిసి మంగళం పాడాలి అని కోరుతున్నాను అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

ఎంపిడివో హత్యపై సమగ్ర విచారణ

కారకులపై చర్య తీసుకోవాలి

నల్లబ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన

కాకినాడ : నరసాపురం ఎంపీడీవో వెంకటరమణారావు ఆత్మహత్యకు పాల్పడేలా ప్రేరేపించినవారిపై సిఐడి విచారణ నిర్వహించాలని పలువురు డిమాండ్ చేశారు. ఎంపీడీవో వెంకటరమణారావు ఆకస్మిక మృతికి నిరసనగా బుధవారం సామర్లకోట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోలు నల్ల బ్యాడ్జీలు ధరించి సంతాపం వ్యక్తం చేశారు. ఎంపీడీవో రమణారావు చిత్రపటం వద్ద పూలమాలవేసి నివాళు లర్పించారు. సామర్లకోట ఎంపీడీవో శ్యాంసుందర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ సంఘటన ప్రభుత్వ ఉద్యోగుల మనోధైర్యం పై మాయని మచ్చలా మిగిలిందన్నారు. బోటు కాంట్రాక్టర్ రూ.54 లక్షల చెల్లించకపోవ డంతో తీవ్ర మనోవేదనకు గురైన ఎంపీడీవోను ఆత్మహత్యకు పాల్ప డేలా ప్రేరేపించారని తన భార్యకు సందేశంలో చెప్పి జూలై 16న పుట్టినరోజు నాడే తన జీవితాన్ని ముగించుకునేలా చేశారన్నారు. బాధ్యులపై సిఐడి విచారణ నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఈవోపీఆర్డి కర్రి హరికఅష్ణ సత్యారెడ్డి, కార్యా లయం ఏవో మంగతాయారు, మండల పరిధిలో గ్రామ కార్యదర్శులు, ఉపాధి హామీ ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకుని రాక్ కార్మికుల నిరసన

విజయవాడ : ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా అక్రమంగా రాక్ కార్మికులను ఉద్యోగాల్లో నుండి తొలగించి నేటితో 100 రోజులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో బుధవారం రాక్ సిరామిక్స్ కార్మికులు కళ్ళకు గంతలు కట్టుకొని, 100 రోజుల ఉద్యమం ప్లకార్డులు చేతపట్టుకొని కంపెనీ గేటు ముందు నిరసన తెలియజేశారు. కార్మికులు మాట్లాడుతూ సిరామిక్స్ కంపెనీలో 18, 20 సంవత్సరాల కాలంపాటు తమతో వెట్టి చాకిరీ చేయించుకొని కార్మికులను అర్ధాంతరంగా బయటికి నెట్టేశారన్నారు. లాభాలే పరమావధిగా పనిచేస్తున్న కంపెనీ.. కార్మికులను ఉద్యోగాల్లో నుండి తొలగించి మరిన్ని లాభాలు సంపాదించాలని ప్రయత్నిస్తుందన్నారు. ఆంధ్ర ప్రాంత కార్మికులను తొలగించి ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకువచ్చి వలస కార్మికులతో వెట్టి చాకిరీ చేయించడానికి చూస్తుందన్నారు. తమ సమస్యలను పరిష్కారం చేయకపోతే కుటుంబాలతో వంటావార్పు గేటు ముందే చేస్తామని. కార్మికులను సమీకరించి సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి డి.క్రాంతి కుమార్, కార్మికులు చంద్రశేఖర్ గంగాధర్, సతీష్, రామకృష్ణ, వరప్రసాద్, మల్లికార్జున్, మంగారావు, అర్జున్ , మూర్తి, సత్యనారాయణ, చంద్రన్న, ప్రభుదాస్, రామచంద్రయ్య, రాజబాబు, సతీష్ కుమార్, శివ, నారాయణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

శుభప్రదం.. శంఖనాదం

హిందువుల వేడుకలు, సంస్కారాలు, పూజలు, శుభ సందర్భాల్లో శంఖాన్ని పూరించడం అనాదిగా కొనసాగుతున్నది. దీనివల్ల దేవుడి ఆశీస్సులు అందుతాయని విశ్వసిస్తారు. శ్రీమహావిష్ణువు చేతిలో పాంచజన్యం అనే శంఖం ఉంటుంది. మహాభారత యుద్ధానికి ముందు శ్రీకృష్ణభగవానుడు పాంచజన్యాన్ని పూరిస్తాడు. అలా అధర్మం మీద యుద్ధం ప్రకటించడానికి శంఖం పూరించడం అనేది ఓ పదబంధంగా మారిపోయింది. ఇక ఆయుర్వేదం ప్రకారం శంఖాన్ని ఊదటం శరీరంలో వాత, కఫ దోషాలను సమతూకంలో ఉంచుతుంది. శ్వాసను నియంత్రించడం ద్వారా ఇది మన శరీర శక్తిని సమన్వయపరుస్తుంది. దీంతోపాటు శంఖనాదం పరిసరాలను శుద్ధిచేస్తుంది. సానుకూల శక్తి తరంగాలను ఉత్పత్తి చేసి ప్రతికూలతలను తొలగిస్తుంది.



ఆధ్యాత్మికం

పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి....

● పెద్దపల్లి పట్టణం మరింత సుందరంగా తీర్చిదిద్దుతాం.. ● రోడ్డు వెడల్పు పనులు వేగవంతం చేయాలి.. ● పట్టణాభివృద్ధిలో భాగంగానే మెయిన్ రోడ్డు విస్తరణ.. ● నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేదు ● రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు

పెద్దపల్లి ప్రతినిధి : పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరిగిందని పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పిలుపునిచ్చారు.మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా నుండి మజీద్ వరకు జరుగుతున్న రోడ్డు వెడల్పు , సుందరీకరణ పనులను ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో జెండా చౌరస్తా నుండి మజీద్ చౌరస్తా వరకు జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించి రోడ్డు నిర్మాణంతో పాటు రెండు పక్కల అండర్ గ్రౌడ్ డ్రైనేజి నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. గత కొన్ని రోజుల నుండి రోడ్డు పనులు జరుగుతున్నాయని బుధవారం నుండి డ్రైనేజీ పనులు ప్రారంభించడం జరుగుతుందని, వినాయక చవితి నిమర్జనం లోపు రోడ్డు పనుల్లో ఎలాంటి సమస్యలున్న పరిష్కారం చేస్తామని తెలిపారు. రోడ్డు వెడల్పు కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. రోడ్డు 80 ఫిట్లు ఉండాలి కానీ ప్రజల ఆలోచన మేరకే, వ్యాపారస్తుల అభిప్రాయంతో 55 ఫిట్లకు కుదించడం జరిగిందని అన్నారు. జెండా చౌరస్తా నుండి మసీదు వరకు నూతనంగా నిర్మించే రోడ్డు పెద్దపల్లి పట్టణానికి తలమణికంగా ఉంటుందని పెద్దపల్లి పట్టణ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి జెండా చౌరస్తా ప్రాంతానికి షాపింగ్ కోసం వచ్చే ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని అలాగే రోడ్డు వెడల్పు పనులకు వ్యాపార వర్గాలు ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ అధికారులు,కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్, సెప్టెంబర్15: కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆనుకుని నిర్మిస్తున్న 50 పడకల ఆస్పత్రి భవన నిర్మాణ పనులను సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం పరిశీలించారు. నిర్మాణ పనుల నాణ్యత తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని, భవనంలోపల పేషెంట్ల గదులను కూడా పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..... పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 50 పడకల ఆస్పత్రికి నిధులు మంజూరు చేశారని,నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతుండగా, వచ్చే ఏడాది జూన్ నెలాఖరు వరకు ఆసుపత్రిని ప్రారంభించేలా నిర్మాణాన్ని పూర్తి చేయలని అధికారులను ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మండలంలో విద్యావ్యాప్తికి పాటుపడుతున్నట్లు తెలిపి,ఇప్పటికే తిమ్మాపూర్, గన్నేరువరం, బెజ్జంకి మండలాలో పాఠశాలలతో పాటు వ్యవసాయ కళాశాలను మంజూరు చేయించానని, త్వరలోనే నర్సింగ్ కళాశాల మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తంచేశారు. కార్యనిర్వాహక ఇంజినీర్ విశ్వప్రసాద్, ఏఈ అర్బజ్, తహసీల్దార్, విజయ్ కుమార్, మండల వైద్యాధికారి సల్మాన్, కాంట్రాక్టర్ మేడి రమేశ్, పార్టీ మండలాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, ప్యాక్స్ చైర్మన్లు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, నాగిశెట్టి రాజయ్య, రొంటాల లక్ష్మారెడ్డి, పార్టీ నాయకులు మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్

రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రేవెల్లి రాజలింగం, బుర్ర శ్రీధర్ గౌడ్, బోల్ల మురళీధర్, తోట శ్రీనివాస్, బొంగోని సునిల్, కనకం కుమార్, చిరంజీవి, తమ్మిశెట్టి రాజేశ్, కానిగంటి రమేశ్, కనక రాజేశం, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా గణనాధుని నవరాత్రి ఉత్సవాలు

● 108 రకాల ప్రసాదాల సమర్పణ, ప్రసాదాలతో మహాప్రసాదం

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్15: గణనాథుడు అంటే సకల బాధల నుండి విముక్తి కల్పించేవాడని, విఘ్నాలను తొలగించి చక్కని విద్యను అందించేవాఢని ఉజ్వలమైన భవిష్యత్తును ప్రసాదించేవాడు గణనాథునని అల్ఫోర్స్ విద్యాసంస్థల నిర్వాహకులు డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ఇ-టెక్నో పాఠశాలలో శ్రీవిఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రెండో రోజు లో భాగంగా శ్రీ మహాగణపతికి సుమారు 108 రకాల ప్రసాదాలతో మహా ప్రసాదాం సమర్పణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ఈ కార్యక్రమం చాలా విశిష్టమైనదని, భక్తుల్లో నూతన ఉత్సాహాన్ని పెంపొందిస్తుందని వారు చెప్పారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా గణనాథునికి ఈ కార్యక్రమాన్ని చేపట్టడంపూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని వారు చెప్పారు. గణనాథునికి ఇష్టమైనటువంటి ఉండ్రాళ్ళు, మోధకాలు, గారెలు, పులిహోర, పెరుగన్నం, సిరా, పొంగలి, పాయాసం తదితర ప్రసాదాలను తయారు చేసి, అదేవిధంగా పలు పండ్లు స్వామివారికి నైవేద్యంగా సమర్పించడం జరిగిందని వారు చెప్పారు. ఉత్సవాలలో భాగంగా వివిధ రకాల ప్రసాదాలు గణనాథునికి ఇష్టమైన ఫలహారాలను సమర్పించాలని, ఉత్తమంగా ఎదిగాలని వారు చెప్పారు. వేడుకలలో భాగంగా స్వామి వారికి మహాహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

● పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు పూనేం మంగయ్య డిమాండ్

ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 15 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గుండాల మండల కేంద్రంలోని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వుకే శ్రవణ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు పూనేం మంగయ్య మాట్లాడుతూ గుండాల మండలంలో 11 గ్రామపంచాయతీలు, 52 గ్రామాలు ఉన్నాయి. పూర్తిగా ఏజెన్సీ మారుమూల ప్రాంతం. ఈ గ్రామాలన్నింటికీ ఒక్కటే ప్రభుత్వ ఆసుపత్రి మండల కేంద్రంలో ఉన్నది. జ్వరం వస్తే ట్రీట్మెంట్ కోసం అత్యంత పేద ప్రజలంతా ఈ ఆసుపత్రికే వస్తారు. కానీ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ ఉంటే డాక్టర్ ఉండరు, డాక్టర్ ఉంటే ట్రీట్మెంట్ ఉండదు. దీంతో విష జ్వరాలు వచ్చిన పేదలు ప్రైవేట్ హాస్పిటల్లను ఆశ్రయించాల్సి వస్తోంది. అక్కడ టెస్టుల పేరుతో, మెడిసిన్ పేరుతో వేల రూపాయలు దండుకుంటున్నారు. కాబట్టి ఏజెన్సీ ప్రాంతమైన గుండాల మండల ప్రభుత్వ ఆసుపత్రిలో 1. 24 గంటలు డాక్టర్ అందుబాటులో ఉండాలి, 2. ఆసుపత్రిలో అన్ని రకాల టెస్టులు, మెడిసిన్స్ అందుబాటులో ఉంచి పేదలకు మెరుగైన ట్రీట్మెంట్ అందించాలి. వర్షాకాలం కారణంగా గడ్డి, బురద, దోమలు ఎక్కువగా ఉండటం వల్ల రోగుల సంఖ్య పెరుగుతోంది. కాబట్టి ప్రతి గ్రామంలో బ్లీచింగ్ పౌడర్, శానిటైజర్, దోమల మందు పిచికారీ చేయాలి. ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి. లేనియెడల మండలంలో ఉన్న యువతీ యువకులను, ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని పి వై ఎల్ మండల కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ మండల కార్యదర్శి కల్తీ సుదర్శన్, మరియు నాయకులు కుంజ నరేష్, కొమరం సమ్మయ్య, వజ్జా ధర్మరాజు, జబ్బా గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు నేస్తంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన..

జమ్మికుంట సెప్టెంబర్ 15: రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్‌పై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని ఆబాది జమ్మికుంట రైతు వేదికలో నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకత, మానవాళి ఆరోగ్య పరిరక్షణ, ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై అధికారులు వివరించారు. అలాగే ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, అగ్ని అస్త్రం, నీమాస్త్రం, దశపత్రి కషాయం తయారీ విధానాలను రైతులకు వివరించి, వాటి వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో హుజురాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు గుండా సునీత, మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్, మడిపల్లి, అంకుషాపూర్, కోరపల్లి, వెంకటేశ్వరపల్లి గ్రామాలకు చెందిన రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

ఉచితంగా ప్రభుత్వ పాఠశాలకు మంచినీటి వాటర్ ట్యాంక్

కందుకూరు సెప్టెంబర్ 15.: సోషల్ మీడియాలో వచ్చిన ఓ ఉపాధ్యాయుడి విజ్ఞప్తికి స్పందన లభించింది కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని పులిమామిడి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం, దేవేందర్ సోషల్ మీడియాలో మంచినీటి ట్యాంక్ కావాలని పోస్ట్ చేశారు. వెంటనే స్పందించిన పులిమామిడి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతకింది రమేష్ ఉచితంగా వెయ్యి లీటర్ల మంచినీటి వాటర్ ట్యాంక్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెట్టిన పోస్ట్‌కు స్పందించి మంచినీటి వాటర్ ట్యాంక్ ను అందించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం, దేవేందర్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ వెంకట్ చారి, జాల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లపాడు అభివృద్ధికి ఆదర్శం

● బోనకల్ మండలంలో ఆదర్శంగా నిలుస్తున్న ఆళ్లపాడు గ్రామ పంచాయతీ ● నిధులు లేకపోయినా అభివృద్ధిలో దూసుకుపోతున్న ఆళ్లపాడు గ్రామపంచాయతీ

● సొంత నిధులతో అభివృద్ధికి కృషి సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు ● ప్రభుత్వం నుంచి నిధులు లేకున్నా అభివృద్ధిలో దూసుకుపోతున్న ఆళ్లపాడు పంచాయతీ

మధిర ప్రతినిధి : సెప్టెంబర్ 15: నిధులు లేవనే సాకుతో అభివృద్ధిని పక్కన పెట్టే నేటి రోజుల్లో నిధులు లేకపోయినా సొంత ఖర్చులతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ మధిర నియోజకవర్గం బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామ సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. గతంలో ఆలపాడు గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండేది. మోటార్లు కాలిపోయి వారాల తరబడి నీరు రాక ప్రజలు ఇబ్బందులు పడేవారు. సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తెల్లబోయిన నాగేశ్వరరావు మొదటగా దృష్టి పెట్టింది తాగునీటి పైనే. గ్రామంలోని అన్ని బోర్లకు కొత్త పంపుసెట్లు ఏర్పాటు చేసి, ప్రతి ఇంటికి నీరు అందేలా చర్యలు చేపట్టారు. ఇప్పుడు ఆలపాడులో నీటి కొరత అనే మాటే లేదు. అలాగే గ్రామంలో రాత్రి అయితే చీకటి.. వీధి లైట్లు వెలగక మహిళలు, చిన్నారులు బయటకు రావాలంటే భయపడే పరిస్థితి ఉండేది. దీనిని గమనించిన సర్పంచ్, గ్రామంలోని ప్రతి వీధిలో, ప్రతి స్తంభానికి వీధి లైట్లు బిగించారు. ఇప్పుడు రాత్రి వేళ ఆలపాడు గ్రామం దీపాలతో దేదీప్యమానంగా వెలుగుతోంది. సొంత నిధులతో సత్తా చాటిన సర్పంచ్ అధికార పక్షం నుంచి సహకారం లేకున్నా.. వెనకడుగు వేయని సర్పంచ్ ఈ అభివృద్ధి పనుల వెనుక ఉన్న అసలు కథ మరింత స్ఫూర్తిదాయకం. సాధారణంగా పంచాయతీలకు ప్రభుత్వం నుంచి నిధులు వస్తాయి. కానీ ఆలపాడు పంచాయతీకి అధికార పక్షం నుంచి ఎటువంటి నిధులు మంజూరు కాలేదని సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ఆయన నిరుత్సాహపడలేదు. నిధులు రాలేదని కూర్చుంటే నా గ్రామ ప్రజలు ఇబ్బంది పడతారు. అందుకే నా సొంత నిధులతోనే పనులు చేయాలని నిర్ణయించుకున్నాను'' అని సర్పంచ్ తెలిపారు. చేపట్టిన ప్రధాన పనులు: పంచాయతీ భవనానికి నూతన రంగులు: శిథిలావస్థకు చేరిన పంచాయతీ భవనానికి మరమ్మత్తులు చేసి సరికొత్త రంగులతో ముస్తాబు చేశారు. డ్రైనేజీల ప్రక్షాళన: వర్షాకాలంలో ముంపు సమస్య రాకుండా జెసిబిలతో గ్రామంలోని అన్ని డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయించి, పూడిక తీయించి మరమ్మత్తులు చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ.. "మా సర్పంచ్ నాగేశ్వరరావు గారు మా గ్రామం కోసం చేస్తున్న కృషి అభినందనీయం. నిధులు లేకున్నా సొంత డబ్బులతో అభివృద్ధి చేస్తున్నారంటే వారి మంచి మనసుకు నిదర్శనం" అని కొనియాడుతున్నారు. త్వరలో ఆళ్లపాడు జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు.

ఘనంగా డిసిసి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కుమారుడి జన్మదిన వేడుకలు

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 15: డిసిసి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కనకం విద్యాసాగర్ కుమారుడు శ్రీనిత్ జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, స్నేహితుల మధ్య అత్యంత ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు హాజరైన పలువురు ప్రముఖులు, ఆత్మీయులు, స్నేహితులు శ్రీనిత్‌కు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా దీవించారు.ఈ సందర్భంగా కనకం విద్యాసాగర్ మాట్లాడుతూ తన కుమారుడి పుట్టినరోజు వేడుకలకు విచ్చేసి, ఆశీస్సులు అందించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా మీ అందరి ఆశీస్సులు, ఆదరాభిమానాలు శ్రీనిత్‌పై ఇలాగే కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్గా రెడ్డిగాని రాజు

తిమ్మాపూర్, సెప్టెంబర్15: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండిలోని క్యాంపు కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో టిపిసిసి ఎస్సీ సెల్ చైర్మన్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అధిష్టానం సూచన మేరకు కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ గా రెడ్డిగాని రాజును నియమిస్తూ జిల్లా చైర్మన్ కొరివి అరుణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేయగా రెడ్డిగాని రాజుకు ఎమ్మెల్యే నియామక పత్రాన్ని అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీనుల కోసం మహిళల కోసం పేదవార్గాలని ఉన్నత వర్గాలుగా తీర్చిదిద్దడం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి రాష్ట్రంలో రెండవసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకురావడంతోపాటు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి అయ్యేవిధంగా ప్రతి ఒక్క కార్యకర్త ముందుండి కష్టపడాలని సూచించారు. రెడ్డిగాని రాజు మాట్లాడుతూ.... సెల్ జిల్లా వైస్ చైర్మన్ గా తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ కొరివి అరుణ్ కుమార్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సముద్రాల లక్ష్మణ్ కు సింగిల్ విండో చైర్మన్ మోరపల్లి రమణా రెడ్డి, బండారి రమేష్, మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావుతో పాటు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి నాయకులు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ నాపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ప్రజా సంక్షేమ పథకాలు అన్నిటినీ ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వ పరంగా చాటి చెప్తానని రాబోయే ఏ ఎన్నికల్లోనైనా కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇస్తున్నట్లు రెడ్డిగాని రాజు తెలిపారు.టీపిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్,అయా మండలాల పార్టీ అధ్యక్షులు బండారి రమేష్ గౌడ్,ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు సునీల్, రవీందర్ రెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, సహకార సంఘాల చైర్మన్లు మోరపల్లి రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సముద్రాల లక్ష్మణ్, నాయకులు అలవాల కోటి,పసుల వెంకన్న, గంకిడి లక్ష్మారెడ్డి నీలం చంద్రారెడ్డి, కనుకం అశోక్, మాతంగి అనిల్, పోలు రమేష్, రాము, ఆత్మ కమిటీ చైర్మన్ చిన్నబోయిన రవి, కనకం విద్యాసాగర్ బుదారం శ్రీనివాస్, మామిడి అనిల్, మండల నాయకులు కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు.

విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఘన నివాళి

దేశ నిర్మాణంలో ఆయన సేవలు చిరస్మరణీయం
-మంత్రి సత్యకుమార్ యాదవ్

భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఘన నివాళులర్పించారు. ఇంజినీరింగ్ రంగానికి, దేశ నిర్మాణానికి ఆయన చేసిన విశిష్ట సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఇంజినీర్ల సేవలు దేశ ప్రగతికి కీలకంఇంజినీర్ల విజ్ఞానం, కొత్త ఆలోచనలు, అంకితభావం దేశ అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తున్నాయని మంత్రి అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర చడంలో ఇంజినీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.విశ్వేశ్వరయ్య జీవితం స్ఫూర్తిదాయకంసర్ ఎం. విశ్వేశ్వరయ్య చూపిన దూరదృష్టి, క్రమశిక్షణ, అంకితభావం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మంత్రి తెలిపారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశ పురోగతికి ఇంజినీర్లు మరింతగా సేవలందించాలని ఆకాంక్షించారు.

ఇంజనీర్ల ఆలోచనలు... దేశ ప్రగతికి పునాదులు

-ఏపీసీపీడీసిఎల్ సీఎండీ పుల్లారెడ్డి

విజయవాడ, సెప్టెంబర్ 15 : భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజనీర్స్ డే వేడుకలను విజయవాడలోని ఏపీసీపీడీసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ పుల్లారెడ్డి, మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. విద్యుత్ రంగంలో ఇంజనీర్లు అందిస్తున్న సేవల విషయంలో విద్యుత్ సరఫరా, నాణ్యమైన సేవలు, సాంకేతిక అభివృద్ధి, విద్యుత్ వ్యవస్థ ఆధునీకరణలో ఇంజనీర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా నూతన ఆవిష్కరణలను స్వీకరిస్తూ విద్యుత్ రంగాన్ని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు విద్యుత్ భద్రత, సరఫరా నాణ్యత, అంతరాయాల నివారణకు ఇంజనీర్లు మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు.సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రమశిక్షణ, నిజాయితీ, సాంకేతిక నైపుణ్యం, దేశ సేవా స్ఫూర్తి ప్రతి ఇంజనీర్‌కు ఆదర్శమని పేర్కొన్నారు."ఇంజనీర్ల ఆలోచనలు ? దేశ ప్రగతికి పునాదులు" అనే స్ఫూర్తితో విద్యుత్ రంగ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అక్రమ సస్పెన్షన్‌ను తక్షణమే రద్దు చేయాలి

ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

ఏలూరు, సెప్టెంబర్ 15 : జంగారెడ్డిగూడెం ఆర్టిసి డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ బి రామారావు అక్రమ సస్పెన్షన్ ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఏలూరు రీజినల్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద మంగళవారం నాడు ధర్నా జరిగింది. ఆర్టీసీ డ్రైవర్ కు సంబంధం లేకపోయినా తొమ్మిది రోజుల క్రితం జంగారెడ్డిగూడెం డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ రామారావుని సస్పెండ్ చేయటం సరైనది కాదని ఎంప్లాయిస్ యూనియన్ విజయవాడ జోనల్ సెక్రెటరీ వై శ్రీనివాసరావు పేర్కొన్నారు. 1/2019 సెల్యులర్ ఉన్నప్పటికీ దాన్ని అమలు చేయకుండా ఆర్టీసీ అధికారులు రామారావుని సస్పెండ్ చేయడం చాలా దారుణమని ఆయన పేర్కొన్నారు, ఆర్టీసీ ఉన్నత అధికారులు తక్షణం స్పందించి రామారావు సస్పెన్షన్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సస్పెన్షన్ ఆర్డర్ను రద్దు చేయకపోతే ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ధర్నా కార్యక్రమానికి ఎంప్లాయిస్ యూనియన్ ఏలూరు రీజినల్ అధ్యక్షులు కొలుసు వీర రాఘవులు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి బి రాంబాబు, జంగారెడ్డి గూడెం సెక్రెటరీ కె ఎన్ ఎం రావు, నూజివీడు సెక్రెటరీ ఈ వి కుమార్ ఏలూరు సెక్రెటరీ డి ఆంజనేయులు తదితరులు మాట్లాడారు. ఆర్టీసీ ఏలూరు రీజినల్ డి పి టి ఓ షబ్నం కు యూనియన్ నాయకులు వినతి పత్రం సమర్పించి, రామారావు సస్పెన్షన్ రద్దు చేయమని కోరారు. డి పి టి ఓ మాట్లాడుతూ రామారావుని రిమూవ్ చేస్తామని చెప్పారని నాయకులు తెలిపారు. సస్పెన్షన్ రద్దు చేయకుండా రిమూవ్ చేస్తే బుధవారం నుండి కలెక్టర్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపడతామని నాయకులు డి పి టి ఓ కి తెలిపారు.ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం కపర్థి భవన్ నుండి ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు ప్రదర్శనగా గ్యారేజ్ మీదుగా జిల్లా పరిషత్ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు సాగింది.

మాజీ మంత్రి 'ఆళ్ల నాని' మృతి.

గుండెపోటుతో విశాఖలో కన్నుమూత.

ఏలూరు, సెప్టెంబర్ 15 మాజీ మంత్రి 'ఆళ్ల నాని' గుండెపోటుతో కన్నుమూసారు. జగన్ ప్రభుత్వంలో కీలక బాధ్యతలు చేపట్టిన ఆళ్ల నాని, తొలుత కాంగ్రెస్ ఎమ్మెల్యేగా.. ఆ తర్వాత వైఎస్ జగన్ హయాంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ సీఎంగా సేవలు అందించారు. వైఎస్‌రాజశేఖరరెడ్డి హయాంలో యువజన కాంగ్రెస్ నాయకునిగా కొనసాగిన నాని మూడు సార్లు ఎమ్మెల్యేగా కొనసాగారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమి అనంతరం పార్టీకి దూరంగా ఉంటూ వచ్చిన ఆయన ఇటీవలే టీడీపీలో చేరారు. ఆళ్ల నాని మృతితో ఏలూరులో విషాదం నెలకొంది. నాని పార్థీవదేహాన్ని విశాఖపట్నం నుండి ఏలూరు తీసుకొచ్చి ఏలూరులో అంత్యక్రియలు జరపనున్నారు.

అనర్హుల ఖాతాల్లో రూ.10 వేలు రిఫండ్

హైదారాబాద్ : ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అప్లై చేసి.. లిస్ట్‌లో పేరు రాలేదా? అయితే మీకు గుడ్ న్యూస్. అప్లికేషన్ సమయంలో డిపాజిట్‌గా చెల్లించిన రూ.10 వేల మొత్తాన్ని హౌసింగ్ బోర్డు తిరిగి దరఖాస్తుదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనుంది. ఈ రిఫండ్ ప్రక్రియ నేటి నుంచి ప్రారంభం కానుందని హౌసింగ్ బోర్డు వర్గాలు వెల్లడించాయి. ఇందిరమ్మ ఇళ్ల కోసం అప్లై చేసే సమయంలో ప్రతి ఒక్కరి నుంచి రూ.10 వేల చొప్పున ధరావతు మొత్తాన్ని తీసుకున్న విషయం తెలిసిందే. అయితే దరఖాస్తులను వివిధ శాఖల రికార్డులతో క్రాస్ చెక్ చేసిన అధికారులు.. అర్హత లేని దరఖాస్తులను గుర్తించారు.హైదరాబాద్‌లోని 16 నియోజకవర్గాల పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 60,720 దరఖాస్తులు వచ్చాయి.

రాజకీయ ప్రేరేపిత చర్యలకు కోచింగ్ కేంద్రాలు వేదికలు కావొద్దు

జీవో నెంబరు 9 మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు
- అధికారులకు ఆదేశాలు జారీ చేసిన సీఎం చంద్రబాబు

అమరావతి, సెప్టెంబరు 15 : రాష్ట్రంలోని కొన్ని ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు నిబంధనల ఉల్లంఘనకు పాల్పడుతున్నట్టు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. రాజకీయాలకు, రాజకీయ కుట్రలకు ఈ ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు వేదిక కాకూడదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలతో ఈ అంశంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రభుత్వంపై బురద జల్లేందుకు కొందరు ఈ ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై ఒత్తిడి తెస్తున్నట్టు గుర్తించారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిబంధనలకు వ్యతిరేకంగా కొన్ని కోచింగ్ సెంటర్లు వ్యవహరిస్తున్న తీరుపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దురుద్దేశ పూర్వకంగా కొన్ని ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు తమ వద్ద పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులపై ఒత్తిడి తెచ్చి ఈ తరహా ఆందోళనలకు, నిరసనలకు పాల్పడేలా చేస్తున్నట్టు అధికారులు వివరించారు. పోటీ పరీక్షలకు సిద్ధం చేయాల్సిన అభ్యర్థులను రాజకీయ ప్రేరేపిత నిరసనలు, ఆందోళనలకు వినియోగిస్తున్నట్టు తెలిపారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసమే కొన్ని ప్రైవేటు కోచింగ్ సంస్థల యజమానులు దురుద్దేశంతో అభ్యర్థులను నిరసనలకు, ఆందోళనల కోసం ప్రోత్సహించినట్టు తేలిందన్నారు. ఈ అంశాలపై దృష్టి సారించిన సీఎం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించటంపై చర్యలు తీసుకోవాలని సూచనలు జారీ చేశారు. ప్రైవేటు కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా అభ్యర్థులను రాజకీయ కుట్రల్లో భాగస్వాములను చేస్తే సహించబోమని ప్రభుత్వం స్పష్టం చేసింది. వివిధ పోటీ పరీక్షలకు అభ్యర్థులను సిద్ధం చేయాల్సిన ఈ కోచింగ్ కేంద్రాలు కొందరు అభ్యర్థులను రాజకీయ పరమైన ఆందోళనలు, నిరసనల్లో పాల్గొనేలా ప్రేరేపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఆంధ్రప్రదేశ్ కోచింగ్ సంస్థల నియంత్రణా నిబంధనలు 2026 ప్రకారం ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు జీవో నెంబర్ 9 లోని మార్గదర్శకాలకు అనుగుణంగా నడచుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనికి విరుద్ధంగా వ్యవహరించిన ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఈమేరకు క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు మార్గదర్శకాలను పాటించేలా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అటు అభ్యర్థులు కూడా ఎలాంటి ఒత్తిళ్లకూ లోను కాకుండా తమ భవిష్యత్తుపై, పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని ప్రభుత్వం పేర్కొంది. ఈ వ్యవహారంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని సూచనలు జారీ చేసింది.

నిరుద్యోగుల అవకాశాలపై సాక్షి విషం చిమ్ముతోంది

- ఉద్యోగాలు ఇవ్వడం మా విధానం.. ఉద్యోగాలకు అడ్డుపడటం వైసీపీ విధానం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి, సెప్టెంబర్ 15 : నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వస్తుంటే చూసి ఓర్వలేక, వారి అవకాశాలపై కూడా విషం చిమ్మే స్థాయికి వైసీపీ, దాని కరపత్రం 'సాక్షి' దిగజారాయని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క వెటర్నరీ డాక్టర్ పోస్టును కూడా భర్తీ చేయకుండా నిరుద్యోగులను రోడ్లపై తిప్పిన వారు, కూటమి ప్రభుత్వం 160 పోస్టుల భర్తీకి ముందుకొస్తే ఇప్పుడు నీతులు చెబుతున్నారని ధ్వజమెత్తారు. ఉద్యోగం ఇవ్వరు... ఇచ్చేవారిని ఇవ్వనివ్వరు... నియామకాలు చేపడితే అనుమానాలు సృష్టిస్తారు... ఇదే వైసీపీ, సాక్షి మార్కు నిరుద్యోగ వ్యతిరేక రాజకీయం అని మంత్రి వ్యాఖ్యానించారు. అభ్యర్థులే కోరారు.. ప్రభుత్వం మానవీయంగా స్పందించింది. జాబ్ క్యాలెండర్‌లో భాగంగా జీఓఎంఎస్ నెం. 21 ద్వారా ఈ పోస్టులను ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వం తొలుత నిర్ణయించిందని మంత్రి వివరించారు. అయితే గత ఎనిమిదేళ్లుగా నియామకాలు జరగలేదని, ఇప్పుడు అకస్మాత్తుగా పరీక్షా విధానం తీసుకొస్తే ఇన్నేళ్లుగా ఎదురుచూస్తున్న అభ్యర్థులు నష్టపోతారని వెటర్నరీ నిరుద్యోగుల సంఘమే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిందన్నారు. కనీసం ఈ ఒక్కసారికి పాత వెయిటేజీ విధానాన్ని కొనసాగించాలని వారు కోరారని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖలోనూ వెయిటేజీ విధానం అమలులో ఉండటం, అభ్యర్థుల విజ్ఞప్తిలో న్యాయం ఉండటంతో ప్రభుత్వం అన్ని అంశాలను పరిశీలించి జీఓఎంఎస్ నెం. 52 ప్రకారం పరీక్ష లేకుండా మెరిట్, వెయిటేజీ ఆధారంగా నియామకాలు నిర్వహించాలని ఏపీపీఎస్సీను కోరిందని మంత్రి తెలిపారు. అయితే ప్రస్తుత పని ఒత్తిడి, పరీక్ష లేకుండా వెయిటేజీ విధానంలో నియామకాలు చేపట్టేందుకు అవసరమైన సమయం లేకపోవడంతో ఈ ప్రక్రియను నిర్వహించలేమని ఏపీపీఎస్సీ తెలియజేసిందన్నారు. అందుకే జీఓఎంఎస్ నెం.22 ద్వారా ఈ ఒక్కసారికి మాత్రమే పాత విధానంలో పశుసంవర్ధక శాఖ ద్వారా నియామకాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని స్పష్టం చేశారు. ఇక్కడ దాచింది ఏముంది? రహస్యం ఏముంది? ప్రభుత్వం జారీ చేసిన జీవోలోనే 'ఈ ఒక్కసారికి మాత్రమే' అని స్పష్టంగా ఉంది. భవిష్యత్ నియామకాలను ఏపీపీఎస్సీ ద్వారా పరీక్షా విధానంలో నిర్వహిస్తామని కూడా స్పష్టంగా పేర్కొన్నాం అని మంత్రి పేర్కొన్నారు.

కెనరా బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
సిండికేట్ Syndicate

ఎస్ఎఎం బ్రాంచ్
టిఎస్ఆర్ కాంప్లెక్స్, 2వ అంతస్తు, 1-7-1, ఎస్‌పి రోడ్, సికింద్రాబాద్-500003. మొబైల్ నం.9441931818.
ఇ-మెయిల్: cb7619@canarabank.com

అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్స్ 8(6) మరియు 9(1)నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ కుదువ పెట్టగా, కెనరా బ్యాంక్ లార్జ్ కార్పొరేట్ బ్రాంచ్, సికింద్రాబాద్ యొక్క అధీకృత అధికారి ద్వారా నిర్మాణాత్మకంగా స్వాధీనము చేసుకోబడినది. ప్రస్తుతం ఫాలో అప్ కొరకు లార్జ్ కార్పొరేట్ బ్రాంచ్ నుండి స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్ కు బదిలీ చేయబడినది. తీసుకున్న రుణాలకు సంబంధించిన రావలసిన బకాయిల మొత్తం రూ. 2,193,36,54,998.00 (రూపాయలు రెండు వేల నూట తొంభై మూడు కోట్ల ముప్పై ఆరు లక్షల యాభై నాలుగు వేల తొమ్మిది వందల తొంభై ఎనిమిది మాత్రమే) (తేది. 31.08.2026 నాటికి ఒప్పంద బకాయలు) + తేది : 01.09.2026 నుండి లెక్కించని వడ్డీ మెస్సర్స్ ట్రాన్స్‌స్ట్రాయ్ (ఇండియా) లిమిటెడ్ (కంపెనీ లిక్విడేషన్‌లో ఉన్నది) కార్పొరేట్ ఆఫీస్: 8-3-833-104, మెయిన్ రోడ్, కమలాపురి కాలనీ, హైదరాబాద్-500073. & రిజిస్టర్డ్ ఆఫీస్: ఇ.నెం. 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007. ఫ్లాట్ నెం. 201, 202ఎ & 202బి గుట్టల బేగంపేట్, కావూరిహిల్స్, హైదరాబాద్-500081. ప్రధాన కార్యాలయం: 8-2-293/82/ఎ/61/1, పి.నెం. 60 & 61, A.R No 1 & 5, జూబ్లీ హిల్స్, కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, హైదరాబాద్ 500033. శ్రీ శ్రీధర్ చెరుకూరి, (పూర్వపు చైర్మన్ & ఎండి ట్రాన్స్‌స్ట్రాయ్ ఇండియా లిమిటెడ్ & హామీదారు) తండ్రి శ్రీ చెరుకూరి జగన్నాథ రావు, నివాసం: ఫ్లాట్ నెం. 202, శారద రెసిడెన్సీ, రోడ్ నెం. 12, బంజారాహిల్స్, హైదరాబాద్-500034 & శ్రీమతి ఆర్ లీలా కుమారి మరణించినందున (పూర్వపు డైరెక్టర్/హామీదారు) ప్రతినిధులుగా : చట్టబద్ధవారసులు: శ్రీ ఆర్. సాంబశివ రావు (ఎల్ఆర్ గా భర్త) ఇ.నెం. 5-91-125, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007. శ్రీమతి మార్ని దేవికా రాణి (ఎల్ఆర్‌గా కుమార్తె) భర్త శ్రీ నారయ్య చౌదరి, ఇ.నెం. 5-91-125, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522007, శ్రీమతి ముత్తవరపు లక్ష్మి (ఎల్ఆర్‌గా కుమార్తె) భర్త శ్రీనివాస బాబు, ఇ.నెం.: 5-91-125, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆ/శ్రీ రాయపాటి రంగా రావు (ఎల్ఆర్‌గా కుమారుడు) తండ్రి శ్రీ ఆర్. సాంబశివ రావు, ఇ.నెం: 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007 వారి నుండి రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలాగే" "ఉన్నది ఉన్నట్లుగా" "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికపై తేది: 05.10.2026 న ఇ-వేలం నిర్వహణ ద్వారా విక్రయించబడును.

వేలం తేది మరియు సమయం: 05.10.2026, ఉ॥ 11.30 గం॥ల నుండి 12.30 మ॥ గం॥ల వరకు
(అమ్మకం ముగిసేంత వరకు ప్రతిసారి 5 నిమిషాల కాలవ్యవధి గల అపరిమిత పొడగింపుతో)
బయానాను తేది. 03.10.2026 న సా॥ 5.00 గం॥లలోగా డిపాజిట్ చేయవలెను. (portal https://baanknet.com)

స్థిరాస్తుల వివరాలు మరియు పూర్తి వివరణ

లాట్ నెం. 1. i) డాక్యుమెంట్ నెం. 5881/2003 ప్రకారం శ్రీమతి ఆర్. లీలా కుమారి పేరున ఉండి అనుభోగ హక్కులు మరియు అపర్టినెన్సెస్‌తో పాటు కామన్ మరియు ఉమ్మడి హక్కులతో పాటు వెంకటేశ్వర ఎస్టేట్స్ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గుంటూరు గ్రామంలోని D.o 7/c ఎ. 5.87 సెంట్లు కలిగిన, లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు సిటీ, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు జిల్లా వద్ద గల ఆర్‌సిసి 1970 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 4వ అంతస్తులో దక్షిణం వైపున ఉన్న 1 గల ఫ్లోర్ ఏరియాతో పాటు మరియు 1328.13 చ.గ.లు లేదా 1110.38 చ.మీ.లలో 64 చ.గ.లు లేదా 53.51 చ.మీ.ల విస్తీర్ణము గల అవిభాజ్య, నిర్దిష్టపరచని మరియు విభజించలేని వాటా.
ii) డాక్యుమెంట్ నెం. 5882/2003 ప్రకారం శ్రీమతి ఆర్. లీలా కుమారి పేరున ఉండి అనుభోగ హక్కులు మరియు అపర్టినెన్సెస్‌తో పాటు కామన్ మరియు ఉమ్మడి హక్కులతో పాటు వెంకటేశ్వర ఎస్టేట్స్ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గుంటూరు గ్రామంలోని D.o 7/c ఎ. 5.87 సెంట్లు కలిగిన, లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు సిటీ, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు జిల్లా వద్ద గల ఆర్‌సిసి 1000 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 4వ అంతస్తులో 2 గల ఫ్లోర్ ఏరియాతో పాటు మరియు 1328.13 చ.గ.లు లేదా 1110.38 చ.మీ.లలో 26 చ.గ.లు లేదా 21.74 చ.మీ.ల విస్తీర్ణము గల అవిభాజ్య, నిర్దిష్టపరచని మరియు విభజించలేని వాటా.
iii) డాక్యుమెంట్ నెం. 5880/2003 ప్రకారం శ్రీమతి ఆర్. లీలా కుమారి పేరున ఉండి అనుభోగ హక్కులు మరియు అపర్టినెన్సెస్‌తో పాటు కామన్ మరియు ఉమ్మడి హక్కులతో పాటు వెంకటేశ్వర ఎస్టేట్స్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గుంటూరు గ్రామంలోని D.o 7/c ఎ. 5.87 సెంట్లు కలిగిన, లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు సిటీ, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు జిల్లా వద్ద గల ఆర్‌సిసి 1442 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 4వ అంతస్తులో 4 గల ఫ్లోర్ ఏరియాతో పాటు మరియు 1328.13 చ.గ.లు లేదా 1110.38 చ.మీ.లలో 48 చ.గ.లు లేదా 40.13 చ.మీ.ల విస్తీర్ణము గల అవిభాజ్య, నిర్దిష్టపరచని మరియు విభజించలేని వాటా.
iv) డాక్యుమెంట్ నెం. 5883/2003 ప్రకారం శ్రీమతి ఆర్. లీలా కుమారి పేరున ఉండి అనుభోగ హక్కులు మరియు అపర్టినెన్సెస్‌తో పాటు కామన్ మరియు ఉమ్మడి హక్కులతో పాటు వెంకటేశ్వర ఎస్టేట్స్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గుంటూరు గ్రామంలోని D.o 7/c ఎ. 5.87 సెంట్లు కలిగిన, లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు సిటీ, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు జిల్లా వద్ద గల ఆర్‌సిసి 952 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 4వ అంతస్తులో 5 గల ఫ్లోర్ ఏరియాతో పాటు మరియు 1328.13 చ.గ.లు లేదా 1110.38 చ.మీ.లలో 32 చ.గ.లు లేదా 26.75 చ.మీ.ల విస్తీర్ణము గల అవిభాజ్య, నిర్దిష్టపరచని మరియు విభజించలేని వాటా.

రిజర్వు ధర: రూ. 2,15,00,000/- బిడ్ గుణిజాలు: రూ. 1,00,000/- బయానా: రూ. 21,50,000/-

లాట్ నెం. 2. i) డాక్యుమెంట్ నెం. 6070/03 ప్రకారం శ్రీ ఆర్.ఆర్ రంగా రావు పేరున ఉండి అనుభోగ హక్కులు మరియు అపర్టినెన్సెస్‌తో పాటు కామన్ మరియు ఉమ్మడి హక్కులతో పాటు (మున్సిపల్ అస్సెస్‌మెంట్ నెం. 51223/ఎన్) మరియు వెంకటేశ్వర ఎస్టేట్స్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గుంటూరు గ్రామంలోని D.o 7/c ఎ. 5.87 సెంట్లు కలిగిన, లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు సిటీ, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు జిల్లా వద్ద గల ఆర్‌సిసి 2044 చ.అ.ల ప్లింత్ ఏరియాతో లోయర్ గ్రౌండ్ ఫ్లోర్ దక్షిణం వైపున ఉన్న 1 గల ఫ్లోర్ ఏరియాతో పాటు మరియు 1328.13 చ.గ.లు లేదా 1110.38 చ.మీ.లలో 62 చ.గ.లు లేదా 51.84 చ.మీ.ల విస్తీర్ణము గల అవిభాజ్య, నిర్దిష్టపరచని మరియు విభజించలేని వాటా.
ii) డాక్యుమెంట్ నెం. 6071/03 ప్రకారం శ్రీ ఆర్.ఆర్. రంగా రావు పేరున ఉండి అనుభోగ హక్కులు మరియు అపర్టినెన్సెస్‌తో పాటు కామన్ మరియు ఉమ్మడి హక్కులతో పాటు (మున్సిపల్ అసెస్‌మెంట్ నెం. 51223/ఎన్) మరియు వెంకటేశ్వర ఎస్టేట్స్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గుంటూరు గ్రామంలోని D.o 7/c ఎ. 5.87 సెంట్లు కలిగిన, లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు సిటీ, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు జిల్లా వద్ద గల ఆర్‌సిసి 1660 చ.అ.ల ప్లింత్ ఏరియాతో లోయర్ గ్రౌండ్ ఫ్లోర్ దక్షిణం వైపున ఉన్న 2 గల ఫ్లోర్ ఏరియాతో పాటు మరియు 1328.13 చ.గ.లు లేదా 1110.38 చ.మీ.లలో 50 చ.గ.లు లేదా 41.81 చ.మీ.ల విస్తీర్ణము గల అవిభాజ్య, నిర్దిష్టపరచని మరియు విభజించలేని వాటా.
iii) డాక్యుమెంట్ నెం. 6072/03 ప్రకారం శ్రీ ఆర్.ఆర్. రంగా రావు పేరున ఉండి అనుభోగ హక్కులు మరియు అపర్టినెన్సెస్‌తో పాటు కామన్ మరియు ఉమ్మడి హక్కులతో పాటు (మున్సిపల్ అసెస్‌మెంట్ నెం. 51223/ఎన్) మరియు వెంకటేశ్వర ఎస్టేట్స్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గుంటూరు గ్రామంలోని D.o 7/c ఎ. 5.87 సెంట్లు కలిగిన, లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు సిటీ, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు జిల్లా వద్ద గల ఆర్‌సిసి 1660 చ.అ.ల ప్లింత్ ఏరియాతో లోయర్ గ్రౌండ్ ఫ్లోర్ దక్షిణం వైపున ఉన్న 3 గల ఫ్లోర్ ఏరియాతో పాటు మరియు 1328.13 చ.గ.లు లేదా 1110.38 చ.మీ.లలో 45 చ.గ.లు లేదా 37.62 చ.మీ.ల విస్తీర్ణము గల అవిభాజ్య, నిర్దిష్టపరచని మరియు విభజించలేని వాటా.
iv) డాక్యుమెంట్ నెం. 6073/03 ప్రకారం శ్రీ ఆర్.ఆర్. రంగారావు పేరున ఉండి అనుభోగ హక్కులు మరియు అపర్టినెన్సెస్‌తో పాటు కామన్ మరియు ఉమ్మడి హక్కులతో పాటు (మున్సిపల్ అసెస్‌మెంట్ నెం. 51223/ఎన్) మరియు వెంకటేశ్వర ఎస్టేట్స్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గుంటూరు గ్రామంలోని D.o 7/c ఎ. 5.87 సెంట్లు కలిగిన, లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు సిటీ, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు జిల్లా వద్ద గల ఆర్‌సిసి 2066 చ.అ.ల ప్లింత్ ఏరియాతో లోయర్ గ్రౌండ్ ఫ్లోర్ దక్షిణం వైపున ఉన్న 4 గల ఫ్లోర్ ఏరియాతో పాటు మరియు 1328.13 చ.గ.లు లేదా 1110.38 చ.మీ.లలో 62 చ.గ.లు లేదా 52.26 చ.మీ.ల విస్తీర్ణము గల అవిభాజ్య, నిర్దిష్టపరచని మరియు విభజించలేని వాటా.

రిజర్వు ధర: రూ. 2,94,00,000/- బిడ్ గుణిజాలు: రూ. 1,00,000/- బయానా: రూ. 29,40,000/-

ఆస్తులను (తేది మరియు సమయం) 03.10.2026 న ఉ. 11.00 గం.ల మరియు సా. 4.00 గం.ల వరకు తనిఖీ చేయవచ్చును.
వేలం విధానం : ఇ-వేలం, వేలం సర్వీస్ ప్రొవైడర్ వివరాలు : M/s PSB Alliance (BAANKNET)
(Contact No. 7046612345/ 6354910172/ 8291220220/ 9892219848/ 8160205051.
Email: support.BAANKNET@psballiance.com./ support.ebkray@procure247.com)" Website: https://baanknet.com/

అయితే కాగోరు బిడ్డర్లు బిడ్డు దాఖలు చేయుటకు ముందు ఆస్తిపై ప్రభావం చూపించే క్లెయిములు/హక్కులు/బకాయిలు, ఆస్తుల టైటిల్, తాకట్టు రుణభారాలకు సంబంధించి స్వతంత్ర విచారణలు జరుపుకోవలెను. అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్: (www.canarabank.com) (https://www.canarabank.bank.in) లో ఏర్పాటు చేసిన ఇ-వేలం లింక్‌ను రిఫర్ చేయగలరు లేదా శ్రీ ఎం.యాదయ్య, చీఫ్ మేనేజర్, కెనరా బ్యాంక్, స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్, మొబైల్ నం.9441931818 వారిని ఏ పనిరోజులలోనైనా కార్యాలయ పనివేళల్లో సంప్రదించవచ్చును.

పైన తెలిపిన మిగిలిన అమ్మకం ధర (బయానా మొత్తం కాకుండా) గెలుపొందిన బిడ్డరుకు కెనరా బ్యాంక్ స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్, IFSC Code: CNRB0007619 యొక్క ఖాతా నం. 209272434 కు RTGS/NEFT ద్వారా చెల్లించవలెను. వర్తించు విధంగా కన్వెయెన్సి కోసం అన్ని ఛార్జీలు, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్, జిఎస్‌టి మొదలైనవి గెలుపొందిన బిడ్డరు మాత్రమే చెల్లించవలెను. వర్తించు విధంగా కన్వెయెన్స్ కోసం అన్ని ఛార్జీలు, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్, జిఎస్‌టి మొదలైనవి గెలుపొందిన బిడ్డరు మాత్రమే చెల్లించవలెను.

తేది: 10.09.2026, ప్రదేశము: సికింద్రాబాద్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు పట్టువస్త్రాల సమర్పణ

రేపు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం

అమరావతి, సెప్టెంబర్ 15 : తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని, రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల మైదానంలోని హెలిప్యాడ్‌కు చేరుకుని, అక్కడి నుంచి రోడ్డు మార్గాన తిరుమలకు సాయంత్రం 6.20 గంటలకు శ్రీ గాయత్రీ నిలయానికి చేరుకుంటారు. రాత్రి 7.40 గంటలకు బేడి ఆంజనేయస్వామిని దర్శించుకుంటారు. అనంతరం రాత్రి 7.55 గంటల నుంచి 9.15 గంటల వరకు వేంకటేశ్వరస్వామికి పట్టువస్త్రాలు సమర్పించి, స్వామి వారిని దర్శించుకుంటారు. దర్శనం అనంతరం గాయత్రీ నిలయానికి చేరుకుని రాత్రి బస చేస్తారు. తిరుమలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం.. బుధవారం ఉదయం 8.40 గంటలకు వీఐపీ క్యూ కాంప్లెక్స్-1లోని 17వ కంపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన యాత్రికుల అనుభవ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. 9.15 గంటలకు గోగర్భం డ్యామ్ సర్కిల్ వద్ద ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభిస్తారు. 9.35 గంటలకు ఎస్వీ మ్యూజియాన్ని ప్రారంభిస్తారు. అనంతరం అధికారులతో సమావేశమవుతారు. తిరుమలలో కార్యక్రమాలను ముగించుకుని బుధవారం మధ్యాహ్నం 02.00 గంటలకు అమరావతి చేరుకుంటారు.

ఇంజనీర్ల సేవలు దేశ నిర్మాణంలో అత్యంత కీలకం

ఇంజనీర్స్ డే సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు శుభాకాంక్షలు

అమరావతి, సెప్టెంబర్ 15 : ఇంజనీర్స్ డే సందర్భంగా రాష్ట్రంలోని ఇంజనీర్లందరికీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహోన్నత ఇంజనీర్, భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఆయన దేశానికి, అందించిన సేవలను స్మరించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం, క్రమశిక్షణ, నిబద్ధతతో ఇంజనీర్లు దేశ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు.

ఓటర్ల జాబితా సవరణ..

కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా హైదరాబాద్‌కు చెందిన పలువురు సినీ, క్రీడా రంగాల ప్రముఖులకు నోటీసులు జారీ అయినట్లు తెలుస్తోంది. వీరిలో హీరోయిన్ సమంత, హీరో విజయ్ దేవరకొండ, మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ వంటి వారు ఉన్నట్లు సమాచారం. ఓటర్ల జాబితాలోని వివరాల పరిశీలన నిమిత్తమే ఈ నోటీసులు జారీ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ జాబితాలో నటుడు మహేశ్ బాబు, ఆయన భార్య నమ్రత, ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, నటుడు వెంకటేశ్, ఆయన కుమార్తెలు, నటుడు ఆనంద్ దేవరకొండలతో పాటు క్రీడాకారులు సైనా నెహ్వాల్, మిథాలీ రాజ్, పుల్లెల గోపీచంద్ కూడా ఉన్నట్లు సమాచారం. ఫార్మా దిగ్గజం మురళీ కృష్ణ ప్రసాద్ దివి, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల పేర్లు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది. ఓటర్ల పేర్లు లేదా వారి తల్లిదండ్రుల పేర్లలో వ్యత్యాసాలు ఉండటం, పాత రికార్డులతో ప్రస్తుత వివరాలు సరిపోలకపోవడం వంటి కారణాలతో ఈ నోటీసులు పంపినట్లు అధికారులు పేర్కొంటున్నారు. కొన్ని సందర్భాల్లో నిర్దిష్టమైన కారణం ఏదీ పేర్కొనలేదని కూడా వార్తలు వస్తున్నాయి. నోటీసులు అందుకున్న వారు నేరుగా హాజరై తమ వివరాలను సరిచూసుకోవచ్చని లేదా అవసరమైన పత్రాలను సమర్పించి పొరపాట్లను సరిదిద్దుకోవచ్చని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు. ఒకవేళ వ్యక్తిగతంగా హాజరు కాలేని పక్షంలో తమ తరఫున ప్రతినిధులను పంపేందుకు కూడా అవకాశం కల్పించారు. అయితే, నోటీసు జారీ అయినంత మాత్రాన ఓటు హక్కు రద్దయినట్లు కాదని, ఇది కేవలం ధ్రువీకరణ ప్రక్రియలో ఒక భాగం మాత్రమేనని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

ఉద్యమాన్ని నాడు ప్రజల్లోకి తీసుకెళ్లిన ఉద్యమ కళాకారులం

- నేడు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నాం... ● ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలి
- తెలంగాణ సాంస్కృతిక సారథిలో తక్షణ అవకాశం కల్పించాలి ● ఉద్యమ కళాకారుల సంఘం నాయకులు

పెద్దపల్లి ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ కళను ఆయుధంగా మలిచి, పాటలు, డప్పులు, ధూంధాం ప్రదర్శనలతో ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన ఉద్యమ కళాకారులు నేడు ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారని తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పడి పన్నెండున్నరేళ్లు పూర్తయినా తమ జీవితాల్లో మార్పు రాలేదని వారు వాపోయారు. తెలంగాణ సాంస్కృతిక సారథిలో ఉద్యమ కళాకారులకు తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో గ్రామాల నుంచి పట్టణాల వరకు, గల్లీ నుంచి ఢిల్లీ వరకు నిర్వహించిన రాస్తారోకోలు, వంటావార్పులు, సకల జనుల సమ్మె, బహిరంగ సభల్లో కళాకారులు కీలక పాత్ర పోషించారని సంఘం నాయకులు తెలిపారు. పాటలు, డప్పులు, ధూంధాం ప్రదర్శనల ద్వారా తెలంగాణ ఆకాంక్షను ప్రజల్లోకి తీసుకెళ్లిన వారే నేడు కనీస ఉపాధి లేక కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల శాసనమండలిలో జరిగిన సమావేశాల్లో ఎమ్మెల్సీ విజయశాంతి తెలంగాణ ఉద్యమ కళాకారుల సమస్యలను ప్రస్తావించడంపై సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యమంలో పనిచేసిన కళాకారులు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలను గతంలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించడం అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వంటి ప్రజా నాయకులు పెద్దల సభలో ఉద్యమ కళాకారుల సమస్యలను ప్రస్తావించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రతినిధులు తమ గొంతుకను శాసనసభ, శాసనమండలి వేదికలపై వినిపించడం ద్వారా న్యాయం జరుగుతుందనే ఆశ కలుగుతోందని, అయితే ఈ అంశం మాటలకే పరిమితం కాకుండా కార్యరూపం దాల్చాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో కాలయాపనకు గురై మోసపోయామని, ప్రస్తుత ప్రభుత్వంపై ఆశలు పెట్టుకుని ఎదురుచూస్తున్నామని తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం నాయకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యోగాల హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన నిర్ణయం లేకపోవడం, ఉద్యోగాల భర్తీపై కాలయాపన కొనసాగడం ఉద్యమ కళాకారుల్లో తీవ్ర నిరాశకు కారణమవుతోందని పేర్కొన్నారు. "తెలంగాణ కోసం మా పాటలు అవసరమైనప్పుడు గుర్తించారు. ఉద్యమ సమయంలో మా కళ అవసరమైంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మా జీవితాలు ఎందుకు గుర్తుకు రావడం లేదు?" అని కళాకారులు ప్రశ్నిస్తున్నారని సంఘం నాయకులు తెలిపారు. వేలాది సభల్లో ప్రజలను చైతన్యపరిచిన కళాకారులు నేడు ఉపాధి కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి రావడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రశంసలు, సన్మానాలు, హామీలు మాత్రమే కాకుండా గౌరవప్రదమైన ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వం ఇచ్చే నిజమైన గౌరవమని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ కళాకారుల సమస్యలను సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని చొరవ చూపాలని సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి సమస్యను తీసుకెళ్లి, ప్రభుత్వం నుంచి తక్షణ నిర్ణయం వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఉద్యమ కళాకారుల అర్హత, అనుభవం, ఉద్యమంలో వారి పాత్రను పరిగణనలోకి తీసుకుని తెలంగాణ సాంస్కృతిక సారథిలో ప్రత్యేకంగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవ తీసుకుంటే ఉద్యమ కళాకారుల జీవితాల్లో వెలుగు నింపే అవకాశం ఉందని పేర్కొన్నారు. పన్నెండున్నరేళ్లుగా ఎదురుచూస్తున్న ఉద్యమ కళాకారులకు ఇకపై హామీలు కాకుండా స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగాల భర్తీకి ప్రక్రియ ప్రారంభించి, వారి కుటుంబాల కష్టాలకు ముగింపు పలకాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ కోసం పాడిన గొంతులకు తెలంగాణలోనే ఉద్యోగాలు, తెలంగాణ కోసం మోగిన డప్పులకు గౌరవం, ఉద్యమం కోసం నడిచిన కళాకారులకు గౌరవప్రదమైన జీవితం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక చైర్మన్ అనువోజు వెంకటేశం, రాష్ట్ర అధ్యక్షుడు దరువు అంజన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరేకంటి కిరణ్ కుమార్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఎండి రజాక్, రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జ్ తుంగాని రాకేష్, రాష్ట్ర సాంస్కృతిక విభాగం ఇన్‌చార్జ్ దబ్బెట పుష్పలత, రాష్ట్ర నాయకురాలు కలవైన రాణి, కళాకారులు కన్నూరి ఆంజనేయులు, సదానందం సాహిన, బట్టల గీత, నవుండ్ల సుమలత తదితరులు పాల్గొన్నారు.

నేడు భారీ ర్యాలీతో ఫ్యూచర్ సిటీ కమిషనర్‌కు వినతిపత్రం

- విలీనం చేసేందుకు కేఎల్ఆర్ సానుకూలంగా ఉన్నందున కృతజ్ఞతలు: ఫ్యూచర్ సిటీ జేఏసీ కమిటీ చైర్మన్ వత్తుల రఘుపతి

మహేశ్వరం సెప్టెంబర్ 15. : మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో విలీనం చేయాలని కోరుతూ రేపు (గురువారం) మహేశ్వరం నుండి ఫ్యూచర్ సిటీ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఫ్యూచర్ సిటీ జేఏసీ ఛైర్మన్ వత్తుల రఘుపతి పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు మహేశ్వరం మండల కేంద్రానికి చేరుకుని, అక్కడి నుంచి ఫ్యూచర్ సిటీ వరకు ర్యాలీగా వెళ్లి ఫ్యూచర్ సిటీ కమిషనర్ శశాంక్‌కు (ఎఫ్‌సీడీఏ) వినతిపత్రం అందజేయనున్నట్లు వెల్లడించారు. ఇటీవల తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించిన విషయాన్ని వత్తుల రఘుపతి గుర్తు చేశారు. గ్రామాల విలీనానికి కేఎల్ఆర్ సానుకూలంగా స్పందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు తీర్మానాలు ఇస్తారని ఎదురుచూశామని, వారు తీర్మానాలు ఇచ్చినా ఇవ్వకపోయినా మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో విలీనం చేస్తామని కేఎల్ఆర్ ప్రకటించారని రఘుపతి తెలిపారు. ఈ నేపథ్యంలో ఫ్యూచర్ సిటీ జేఏసీ ఇంతకుముందు ప్రకటించిన సెప్టెంబర్ 17న ఫ్యూచర్ సిటీ ముట్టడి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలన్న ప్రజల ఆకాంక్షకు కేఎల్ఆర్ సానుకూలంగా స్పందించినందుకు మహేశ్వరం మండల ఫ్యూచర్ సిటీ జేఏసీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ అంశంపై తదుపరి చర్యల్లో భాగంగా సెప్టెంబర్ 17న మహేశ్వరం మండల కేంద్రం నుంచి ఫ్యూచర్ సిటీ వరకు ర్యాలీ నిర్వహించి, కేఎల్ఆర్ ఆధ్వర్యంలో ఫ్యూచర్ సిటీ కమిషనర్ శశాంక్‌కు వినతిపత్రం సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ర్యాలీలో మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు, రైతులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జేఏసీ చైర్మన్ వత్తుల రఘుపతి పిలుపునిచ్చారు.

అఖిల భారత స్థాయిలో ఖమ్మం పట్టణంలో రైతు కూలి సంఘం మహాసభలు జయప్రదం చేయండి

ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 15: సెప్టెంబర్ 28 29 30 తారీకులలో అఖిల భారత స్థాయి రైతు కూలీ సంఘశీ జాతీయ నాలుగో మహాసభలు మన ఖమ్మం పట్టణంలో జరుగుతున్నాయని ఈ సభలను విజయవంతం చేయాలని రైతు కూలీలకు పిలుపునివ్వటం జరిగింది. తిరుమలాయపాలెం మండలం జింకలగూడెం, తిప్పారెడ్డిగూడెం, పాతర్లపాడు, హస్నాబాద్ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేస్తూ సంఘం పోస్టర్లు ఆవిష్కరించటం జరిగింది. అనంతరం అఖిలభారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్షులు గొర్రెపాటి వీరస్వామి మాట్లాడుతూ దేశానికి రైతే రాజు అని చెబుతున్న ప్రభుత్వాలు రైతుల పట్ల కూలీల పట్ల వివక్షత చూపిస్తూ మోటార్లకు మీటర్లు పెట్టే ప్రమాదం పాలకులు చేస్తున్నారని పండించిన పంటలకు గిట్టుబాటు ధర మద్దతు ధర లేకుండా వారు నిర్ణయించిన రేటుకే మార్కెట్లో సరుకును ఇవ్వాల్సి వస్తుందని కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు మూడు నల్ల చట్టాలు తీసుకువచ్చి రైతులను మరింత సంక్షోభంలో నెట్టివేసే ప్రమాదం ఉందని తక్షణమే ఆ చట్టాలను ఉపసంహరించుకోవాలని వారు అన్నారు. దేశం గర్వించదగే విధంగా 16 రాష్ట్రాల నుండి ప్రతినిధులు మన ఖమ్మం చేరుకొని ఖమ్మం పట్టణంలో సెప్టెంబర్ 28న డిగ్రీ కాలేజ్ మైదానంలో భారీ బహిరంగ సభ ఉంటుందని రైతు కూలీలు కార్మికుల కర్షకులు వేలాదిమంది పాల్గొని సభను జయప్రదం చేయాలని వారు ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం మండల కార్యదర్శి అచ్చ ఉప్పలయ్య, మండల నాయకులు పోలేపొంగు నాగయ్య, పేరెం వెంకటేశ్వర్లు, బ్రహ్మాచారి, పట్టాభి, షబ్బీర్, రమణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తాపీ మేస్త్రీలకు ఒకరోజు శిక్షణ

జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి

17 మంది తాపీ మేస్త్రీలు ఆర్‌పీఎల్ పరీక్షకు హాజరు

రామగిరి, సెప్టెంబర్ 15:- పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసీ) ఆధ్వర్యంలో తాపీ మేస్త్రీలకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించి, అనంతరం ఆర్‌పీఎల్ (రికగ్నిషన్ ఆఫ్ ప్రైయర్ లెర్నింగ్) పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి ఆధ్వర్యంలో, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ గోదావరిఖని కేంద్రం సహకారంతో జరిగింది.రామగిరి మండలానికి చెందిన 17 మంది తాపీ మేస్త్రీలు ఈ శిక్షణలో పాల్గొని శిక్షణ పూర్తి చేశారు. ఎన్ఏసీ గోదావరిఖని కేంద్రం ఇన్‌చార్జి బి. సంపత్ ఆధునిక నిర్మాణ పద్ధతులపై మేస్త్రీలకు శిక్షణ అందించారు. గోడల నిర్మాణం, సిమెంట్--ఇసుక సరైన నిష్పత్తి, ప్లాస్టరింగ్ పద్ధతులు, కాంక్రీట్ పనుల్లో నాణ్యత, నిర్మాణ ప్రదేశాల్లో పాటించాల్సిన భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా చిలువేరు స్వామి మాట్లాడుతూ తాపీ మేస్త్రీలు తమ వృత్తిలో ఎంతో అనుభవం, నైపుణ్యం కలిగి ఉన్నారని, వారి నైపుణ్యాలకు అధికారిక గుర్తింపు కల్పించేందుకు ఆర్‌పీఎల్ (రికగ్నిషన్ ఆఫ్ ప్రైయర్ లెర్నింగ్) వంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. మేస్త్రీలు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శిక్షణ అనంతరం నిర్వహించిన ఆర్‌పీఎల్ పరీక్షకు 17 మంది తాపీ మేస్త్రీలు హాజరయ్యారు. పరీక్షలో అర్హత సాధించిన వారికి తదుపరి దశలో ధ్రువపత్రాలు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.

ఖరీఫ్ 2026 ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి - అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

పెద్దపల్లి ప్రతినిధి : ఖరీఫ్ 2026 సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లను ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లపై అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ ధాన్యం రవాణా చేసే ప్రతి వాహనానికి జీపీఎస్ ట్రాకర్ తప్పనిసరిగా ఉండాలని, ఓవర్‌లోడ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల్లో హమాలీల సమస్య తలెత్తకుండా ముందస్తుగా హమాలీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కేంద్రాల్లో తూకం యంత్రాలు, మాయిశ్చర్ మీటర్లు, ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉండేలా మెట్రాలజీ అధికారులు తనిఖీ చేయాలన్నారు. ఈసారి కొనుగోలు ప్రక్రియలో ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నందున, క్షేత్రస్థాయిలో తాజా ఫొటోలు, వివరాలను మాత్రమే నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వం ఎంపిక చేసిన సన్న రకాల ధాన్యానికి నిబంధనల ప్రకారం బోనస్ అందేలా నాణ్యతను ఏఈఓలు, ఇన్‌చార్జిలు ధ్రువీకరించాలని తెలిపారు. జిల్లాలో ధాన్యం నిల్వకు గోదాము స్థలాన్ని ముందుగానే గుర్తించాలన్నారు. అక్టోబర్ 1, 2026న ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నందున, ఆ నాటికి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, మిల్లుల మ్యాపింగ్, రవాణా, గోదాముల గుర్తింపు తదితర అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, రవాణా కాంట్రాక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

శ్రమదానంలో విద్యార్థులు ముందుండాలి

చదువుతో పాటు సామాజిక సేవలోనూ రాణించాలి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. రమేష్

జమ్మికుంట సెప్టెంబర్ 15 : విద్యార్థులు చదువుతో పాటు శ్రమదానం, సామాజిక సేవ, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. రమేష్ అన్నారు.మంగళవారం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, స్వచ్ఛంద సేవకులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించడంతో పాటు చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. శ్రమదానం వంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా క్రమశిక్షణ, సేవాభావం, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతాయని అన్నారు. విద్యార్థులు తమలోని వాక్చాతుర్యం, నాయకత్వ లక్షణాలను మెరుగుపరుచుకుని భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ఉప ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఓదెలు కుమార్, సిబ్బంది కార్యదర్శి డాక్టర్ కే. గణేష్, విద్యా సమన్వయకర్త డాక్టర్ కే. రాజేంద్రం, జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ ఎంబాడి రవి, లోఖండే రవీందర్, అధ్యాపకులు డాక్టర్ ఎం. శ్యామల, డాక్టర్ కే. మాధవి, వి. కిరణ్ కుమార్, పి. శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ పి. సుష్మ, డాక్టర్ పి. రవి ప్రకాష్, సీనియర్ సహాయకుడు డి. తిరుపతి, ఏ.రఘు, డాక్టర్ పి.స్వప్న, ఏ.రమేష్, ఎం. సాయి కుమార్, జి. అనూష, పి. అరుణ్ రాజ్, దీనా, విద్యార్థులు, స్వచ్ఛంద సేవకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు కొనసాగించడమే ఎస్ఐఆర్ లక్ష్యం

సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు

రామగిరి, సెప్టెంబర్ 12:- ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు, అవకతవకలకు తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు కొనసాగించడమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ ప్రధాన లక్ష్యమని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు తెలిపారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీలో శనివారం సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓటరు వివరాల్లో తేడాలు ఉన్నవారు సంబంధిత ఆధారాలు, ధ్రువపత్రాలను సమర్పించి వివరాలను సరి చేసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్‌లో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత గడువులోగా హియరింగ్‌కు హాజరై అవసరమైన పత్రాలను సమర్పించాలని కోరారు. ఇంటి పేరు, ఓటరు పేరు, వయస్సు తదితర వివరాల్లో తేడాలు ఉన్నవారు సంబంధిత ఆధారాలను సమర్పించి వివరాలను సరి చేసుకోవాలని సూచించారు. అలాగే 2002 నాటి ఓటరు జాబితాలో తమ కుటుంబ సభ్యుల వివరాలను మ్యాపింగ్ చేసుకోవాలని తెలిపారు. నోటీసులకు స్పందించకుండా, నిర్ణీత గడువులోగా అవసరమైన పత్రాలు సమర్పించకపోతే ఓటరు జాబితాలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ఓటర్లు తమకు కేటాయించిన హియరింగ్ తేదీన సంబంధిత ఆధారాలు, అవసరమైన సర్టిఫికెట్లు, ఫారంతో హాజరుకావాలని అధికారులు తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. గ్రామసభలో ఓటర్లు అడిగిన పలు సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఓటరు వివరాల సవరణ, అవసరమైన ధ్రువపత్రాలు, హియరింగ్ ప్రక్రియ తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగుల సంతోష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఏడాది అందుబాటులోకి యంగ్ ఇండియా పాఠశాల: ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్, సెప్టెంబర్15 : కరీంనగర్ తిమ్మాపూర్ మండలం యాదవులపల్లిలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..... యాదవులపల్లిలో పాఠశాల నిర్మాణ పనుల పురోగతి, అధికారుల పనితీరు సంతృప్తికరంగా ఉందని, ఇదే వేగాన్ని కొనసాగిస్తే నిర్ణీత గడువులోగా పనులు పూర్తిచేసి వచ్చే విద్యాసంవత్సరంలోనే పాఠశాలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.అనంతరం స్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటారు.ప్రాజెక్ట్ మేనేజర్ అమరేందర్ రెడ్డి, డిఈ కృష్ణకుమార్, ఏఈ మీస రమేశ్, తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు బండారి రమేష్ గౌడ్, ప్యాక్స్ చైర్మన్లు మోరపల్లి రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ చెన్నబోయిన రవి, మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి శ్రీనివాసరావు, నాయకులు శ్రీగిరి రంగారావు, పులి కృష్ణ, పొన్నాల సంపత్, చింతల లక్ష్మారెడ్డి, పొట్ట శ్రీనివాస్, బుధారపు శ్రీనివాస్, గుంటి మల్లేశం, డాక్టర్ లక్ష్మణ్, పోలు రమేశ్, రాము, రెడ్డిగాని రాజు,పోతుగంటి శ్రీనివాస్, నందగిరి రవీంద్రచారి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేవెల్లి రాజలింగం, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, చెప్యాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆసరా పెన్షన్‌ల పరిశీలన అందుబాటులో ఉండాలి

మహేశ్వరం ఎంపిడిఓ శారదమ్మ



మహేశ్వరం సెప్టెంబర్ 15,: ఆసరా పెన్షన్ ల కోసం దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం నిర్వహించబడుతుందని మహేశ్వరం ఎంపీడీవో శారదమ్మ పేర్కొన్నారు. నేటి నుండి ఈనెల 25వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఆసరా పెన్షన్ల పరిశీలన కార్యక్రమం ప్రతి గ్రామపంచాయతీలో నిర్వహించబడుతుందని తెలిపారు. కావున పెన్షన్ పత్రాలు పరిశీలన కోసం. వితంతు పెన్షన్ దివ్యాంగుల పెన్షన్ ఒంటరి మహిళల పెన్షన్ తాటి తాపి పెన్షన్ దరఖాస్తుదారులు పెన్షన్ కు అవసరమైన పత్రాలను అందుబాటులో ఉంచుకొని అధికారులకు పూర్తి సహకారం అందించాలని ఆమె తెలిపారు.

వీర తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

● బీజేపీ చరిత్రను వక్రీకరించాలని చూస్తే ఊరుకునేది లేదు ● సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం. హేమంతరావు

ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 15: భూమి,భుక్తి కొరకు వెట్టి చాకిరి నుండి విముక్తి కొరకు కుల,మత అతీతంగా భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన వీరోచిత వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అన్ని,ఈ పోరాటాన్ని హిందూ, ముస్లిం ల పోరాటంగాన ముస్లింలకు వ్యతిరేకంగా హిందువులు చేసిన పోరాటంగా బీజేపీ వర్ణిస్తూ చరిత్రను వక్రీకరిస్తుశీన్నారని, సెప్టెంబర్ 17 నీ సాయుధ పోరాట దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలనీ సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం. హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి. సురేష్ లు డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలలో భాగంగా స్థానిక చిమ్మపూడి గ్రామ సెంటర్ లో ఉన్న వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు 6 పర్యాయాలు శాసన సభ్యులు రజబ్ అలీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. అనంతరం సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుష్ట్ర చింతల రమేష్ అధ్యక్షతన జరిగిన సభలో వారు ముఖ్య అతిథిలుగా పాల్గొని మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో కామ్రేడ్ నల్లమల. గిరిప్రసాద్, రజబ్ అలీ నాయకత్వంలో వీర తెలంగాణ సాయుధ పోరాటం జరిగిందని వారి స్ఫూర్తితో పోరాటాలను ఉదృతం చేస్తాం అన్ని వారు తెలిపారు. అసలు ఈ పోరాటానికి బీజేపీ, ఆర్.ఎస్.ఎస్ వారికి ఏమి సంబంధం లేదని ఉంటే బీజేపీ, ఆర్.ఎస్.ఎస్ వాళ్ళు ఒక్కరైనా ఈ పోరాటంలో చనిపోతే వారి పేరు చెప్పే దమ్ము బీజేపీ, ఆర్.ఎస్.ఎస్ నేతలకు ఉందా....? అన్ని వారు సవాల్ విసిరారు. కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ఈ మహత్తర పోరాటం చేయడం ఫలితంగా 10 లక్షల ఎకరాల దొరల, భూస్వాముల భూములు పేదలకు పంచడం జరిగిందని, అయిదు వేల గ్రామాలు విముక్తి పొందాయని, మూడు వేల మందికిపైగా కమ్యూనిస్ట్ పార్టీ కార్యకర్తలు ప్రాణాలను అర్పించారని వారు తెలిపారు. ఇంతటి చరిత్రాత్మక మహత్తర పోరాటాని కమ్యూనిస్టులకు పేరొస్తుందని నాడు బి.ఆర్. ఎస్, నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు సాయుధ పోరాట దినోత్సవంగా జరపకుండా పేర్లు మార్చి జరపడం సరికాదని, వెంటనే సెప్టెంబర్ 17 నీ సాయుధ పోరాట దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలనీ

వారు డిమాండ్ చేశారు. వారోత్సవాల ముగింపు సందర్భంగా సెప్టెంబర్ 17 హైదరాబాద్ నాంపల్లి గ్రౌండ్స్ లో ముగింపు సభ జరుగుతుందని పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్మూల.జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు ఎర్ర.బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల. మల్లేష్, జిల్లా సమితి సభ్యులు బోడా.వీరన్న, సీనియర్ నాయకులు ప్రొద్దుటూరు.వెంకటరెడ్డి, మండల సహాయ కార్యదర్శి ఉప సర్పంచ్ జూల.వెంకటేశ్వర్లు, మండల నాయకులు భానోతు. నాగేశ్వరరావు, నాదెండ్ల. పుల్లయ్య, బత్తుల. వెంకటేశ్వర్లు, గుగులోత్. హరి, ఏ.ఐ.వై.ఎఫ్ మండల అధ్యక్షుడు గుండ్ల.అశోక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యరగొర్ల.మధు, గ్రామ శాఖ కార్యదర్శి గాడిచర్ల. సత్యనారాయణ, సీపీఐ వార్డు సభ్యులు ఉల్లెబోయిన. విష్ణుమూర్తి, గ్రామ నాయకులు కాలంగి.చిన్న పిచ్చయ్య, అల్లు చిన్న వెంకటరెడ్డి, పంగిడి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

10 శాతం ఎస్టీ రిజర్వేషన్‌కు గుర్తుగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

● వైరా మాజీ ఎమ్మెల్యే డా. బానోత్ చంద్రావతి

ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 15 : తెలంగాణలో గిరిజనులకు 6 శాతం నుంచి 10 శాతానికి ఎస్టీ రిజర్వేషన్ పెంచి అమలు చేసిన చారిత్రాత్మక నిర్ణయాన్ని స్మరించుకుంటూ, ఖమ్మంలో బీఆర్ఎస్ గిరిజన నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా మాజీ ఎమ్మెల్యే డా. బానోత్ చంద్రావతి మాట్లాడుతూ గిరిజనుల దశాబ్దాల ఆకాంక్షను గుర్తించి 10 శాతం ఎస్టీ రిజర్వేషన్ అమలు చేయడంతో పాటు, తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి గిరిజనులకు స్వయం పాలన, రాజకీయ ప్రాతినిధ్యం, ఆత్మగౌరవం కల్పించిన ఘనత కేసీఆర్ దేనని పేర్కొన్నారు. "10 శాతం రిజర్వేషన్ అనేది కేవలం శాతం పెంపు కాదు. గిరిజన యువత విద్య, ఉద్యోగాలు, భవిష్యత్తుకు ఇచ్చిన హక్కు. తండాలను గ్రామపంచాయతీలుగా మార్చడం గిరిజనుల స్వయం పాలనకు వేసిన బలమైన పునాది" అని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గిరిజన విద్యకు ప్రాధాన్యత, గురుకులాల విస్తరణ, తండాలు మరియు గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పోడు భూముల సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలను గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో గిరిజనులకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని నాయకులు విమర్శించారు. గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు, విద్యలో రిజర్వేషన్ ప్రయోజనాల సమర్ధ అమలు, పోడు భూముల సమస్యలు, తండాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వసంత - సర్పంచ్, భగత్‌వీడు తాండా - బదావత్ అనుషా, గాయిగొళ్లపల్లి - బుగ్లోత్ మాధవి, మంగల్ తాండా - బాణోత్ దిక్షం నాయక్, గుర్వావత్ తాండా - జర్పులా బాలాజీ, బోడా మంచా నాయక్ - మాజీ సర్పంచ్/ఎంపీటీసీ, అమర్ సింగ్ - మాజీ జెడ్పీటీసీ, బోడా వీరకుమార్ -- మాజీ సర్పంచ్, బుక్యా సాయి - స్టూడెంట్ ఆర్గనైజేషన్, తదితరులు పాల్గొన్నారు. అలాగే ధరావత్ శంకర్, బాణోత్ కొండా, బానోత్ కృష్ణ,బాణోత్ కిషన్, లకావత్ గిరిబాబు, మంచా నాయక్, బుక్యా కృష్ణా, బాణోత్ కిషన్ నాయక్, బాణోత్ బాలాజీ నాయక్, బాణోత్ భిక్షం, బాణోత్ రెడ్డియా నాయక్, మాళోత్ నాగేశ్వర్ రావు, శంకర్ నాయక్, జర్పులా వీరన్న, తేజవత్ రామ్మూర్తి తదితరులు మాట్లాడారు.

వారు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గిరిజన ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించడం, తండాలను గ్రామపంచాయతీలుగా మార్చడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలియజేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సెప్టెంబర్ 17న నిర్వహించనున్న కార్యక్రమాల్లో గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని, 10 శాతం ఎస్టీ రిజర్వేషన్ సాధనకు ఉన్న చారిత్రాత్మక ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయాలని కోరారు. "ఒక ప్రభుత్వాన్ని గిరిజనులు మాటలతో గుర్తుంచుకోరు. తమకు వచ్చిన హక్కులు, అవకాశాలు, ఆత్మగౌరవంతో గుర్తుంచుకుంటారు. ఆ విషయంలో కేసీఆర్ నిర్ణయాలు తెలంగాణ గిరిజన చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు. గిరిజనులకు ఇప్పటికే సాధించిన హక్కులను కాపాడటంతో పాటు, ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యల కోసం బీఆర్ఎస్ గిరిజన నాయకత్వం నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. "గిరిజనులకు సాధించిన హక్కులను కాపాడటం, ఇంకా రావాల్సిన హక్కులను సాధించడం మా బాధ్యత. గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం విషయంలో రాజీ ఉండదు" అని స్పష్టం చేశారు.

పెద్దపల్లిలో కారు గేర్ మార్చిన దాసరి.. మౌనానికి ఫుల్‌స్టాప్

● ప్రజా సమస్యలపై ఫోకస్ ● క్యాడర్లో నూతన ఉత్సాహం ● టాప్ గేర్‌లో దూసుకెళ్తున్న బీఆర్ఎస్ కారు ● ప్రత్యేక కథనం..

బ్యూరో,: పెద్దపల్లి రాజకీయాల్లో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి దూకుడు పెంచడం ఇప్పుడు పెద్దపల్లి రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. ఇన్నాళ్లు మౌనంగా ఉన్న ఆయన ఒక్కసారిగా గేర్ మార్చారు. వరుస ధర్నాలు, ప్రజా సమస్యలపై పోరాటాలు, నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో విస్తృత పర్యటనలతో అధికార కాంగ్రెస్‌ను ఊపిరి సలపనివ్వకుండా ఒత్తిడి పెంచే ప్రయత్నం చేస్తున్నారు.

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత వరుసగా రెండుసార్లు పెద్దపల్లి ఎమ్మెల్యేగా కొనసాగిన దాసరి.. నియోజకవర్గ ప్రజల్లో సౌమ్యుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కొంతకాలం రాజకీయంగా మౌనంగానే ఉన్నారు. విద్యాసంస్థల బాధ్యతలకే ఎక్కువ సమయం కేటాయిస్తూ కార్యకర్తలను విస్మరించారన్న విమర్శలు కూడా ఎదుర్కొన్నారు . ఇప్పుడు ఆ విమర్శలకు తన రాజకీయ కార్యాచరణతోనే సమాధానం చెబుతున్నట్టుగా ఆయన వ్యవహారశైలి మారింది.ప్రజా సమస్యలే అస్త్రంగా చేసుకుని రాజకీయ యుద్ధభేరి మోగించారు.

ఆరు గ్యారెంటీలు, వందలాది హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేస్తోందా? ప్రజలకు అందాల్సిన పథకాలు ఎందుకు ఆలస్యమవుతున్నాయి? అనే ప్రశ్నలను దాసరి ప్రజల తరఫున లేవనెత్తుతున్నారు.

ముఖ్యంగా రైతుల సమస్యలను తన పోరాటానికి ప్రధాన అస్త్రంగా మార్చుకున్నట్టు కనిపిస్తోంది.
రైతులకు అందాల్సిన సాగునీరు సక్రమంగా అందడం లేదన్న ఆవేదన, యాసంగి-- వానాకాలం సాగుకు అవసరమైన సమయంలో యూరియా బస్తాల కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన బలంగా ప్రస్తావిస్తున్నారు. 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ.. వ్యవసాయానికి 8 గంటలు కూడా విద్యుత్ సరఫరా కావడం లేదని రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రతి వేదిక మీద ఆయన ప్రస్తావిస్తున్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతుల అవస్థలను అస్త్రాలుగా మలుచుకుంటున్నాడు.
వడ్ల కొనుగోలు విషయంలో గతంలో అధికార పార్టీ నాయకులు చేసిన అడ్డగోలు విమర్శలను తిప్పి కొడుతున్నాడు.కేంద్రాల్లో తేమ, బస్తాలు, హమాలీ, తూకం, రవాణా వంటి అంశాలతో రైతులు ఇప్పుడు ఎందుకు ఇబ్బందులు పడుతున్నారని దాసరి ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన పెన్షన్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయా? అన్న ప్రశ్నను కూడా దాసరి ముందుకు తెస్తున్నారు. పెన్షన్లు అందాల్సిన వారికి అందడం లేదని పలువురు వాపోతున్నారన్న వాదనను ప్రభుత్వం పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

ఇలా రైతుల సాగునీటి నుంచి యూరియా వరకు, విద్యుత్ నుంచి ధాన్యం

కొనుగోళ్ల వరకు, పెన్షన్ల నుంచి ఎన్నికల హామీల అమలు వరకు ప్రజలతో ముడిపడిన ప్రతి అంశాన్ని ప్రశ్నిస్తూ దాసరి తన రాజకీయ దూకుడు పెంచుతున్నాడు. మరోవైపు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పర్యటిస్తూ పార్టీ శ్రేణులను కలుస్తున్నారు. ఇన్నాళ్లు నిశ్శబ్దంగా ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ "నేనున్నాను" అనే భరోసాను కల్పిస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మేధావి మౌనం మహాప్రళయానికి నాంది అన్నట్టుగా.. ఇన్నాళ్ల మౌనం తర్వాత దాసరి ఒక్కసారిగా దూకుడు పెంచడం పెద్దపల్లి రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

విమర్శించిన నోళ్లకు మాటలతో కాకుండా ప్రజా సమస్యలపై పోరాటంతో, తన పనితీరుతో సమాధానం ఇవ్వాలనే ధోరణిలో ఆయన ముందుకు సాగుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా పెద్దపల్లి రాజకీయ రహదారిపై బీఆర్ఎస్ కారు గేర్ మార్చినట్టే కనిపిస్తోంది. స్లో గేర్‌కు స్వస్తి పలికి.. ఇప్పుడు టాప్ గేర్‌లో దూసుకెళ్తున్న దాసరి మనోహర్ రెడ్డి దూకుడు రాబోయే రోజుల్లో అధికార కాంగ్రెస్‌కు ఎంత రాజకీయ ఇబ్బంది కలిగిస్తుందన్నది తెలియాలంటే మరికొంత కాలం ఆగాలి అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

- అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు - సెప్టెంబర్ 17న నిర్వహించనున్న వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

పెద్దపల్లి ప్రతినిధి : జిల్లాలో సెప్టెంబర్ 17న నిర్వహించనున్న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు ఘనంగా, పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ సెప్టెంబర్ 17న నిర్వహించనున్న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు, ప్రోటోకాల్ ప్రకారం ఘనంగా నిర్వహించాలని తెలిపారు. వేడుకలకు సంబంధించి శాఖల వారీగా అప్పగించిన బాధ్యతలను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని, కార్యక్రమంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.వేడుకలు నిర్వహించే ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వేదిక, దయాస్, సీటింగ్, బ్యారికేడింగ్, విద్యుత్ సరఫరా తదితర ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని అన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు, ఆహ్వానితులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు.వేడుకల ప్రాంగణంలో త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, అత్యవసర సేవలకు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వైద్య బృందాలను అందుబాటులో ఉంచడంతో పాటు అంబులెన్స్‌ను సిద్ధంగా ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను ప్రోటోకాల్ ప్రకారం సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులకు సకాలంలో అందించాలని అన్నారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాల వివరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలకు సంబంధించిన సమాచారాన్ని సంబంధిత శాఖలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ముఖ్య అతిథి ప్రసంగానికి అవసరమైన ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను సకాలంలో అందించాలని అన్నారు.వేడుకల సందర్భంగా శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, బందోబస్తు తదితర ఏర్పాట్లను పోలీస్ శాఖ పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, చివరి నిమిషంలో ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను ముందుగానే పరిశీలించి పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, సంబంధిత జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను నవంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి ప్రతినిధి : పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి నవంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టిన పనుల పురోగతి, పూర్తికావాల్సిన పనులు, ప్రతిపాదిత అభివృద్ధి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలల మరమ్మతులు, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, అంగన్‌వాడీ కేంద్రాల పునరుద్ధరణతో పాటు ప్రతిపాదించిన ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లాలో చేపట్టిన పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నవంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాల్సిన పనులను గుర్తించి, వాటిని ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, డి ఈ.లు,ఏఈ లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కడుపునొప్పితో అస్వస్థత..భార్యాభర్తలు మృతి

రామగిరి, సెప్టెంబర్ 15:- కడుపునొప్పితో అస్వస్థతకు గురైన భార్యాభర్తలు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. మృతుడి స్నేహితులు, సహచరులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్ రాష్ట్రం చాలా ఘాట్ జిల్లా లాంజీ తాలూకా ధర్మార గ్రామానికి చెందిన అజయ్ కుమార్ కారే, రెండు సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన దేనేశ్వరి కారే తో వివాహం జరగగా ఇద్దరు సెంటినరీ కాలనీ లో నివాసం ఉంటూ మేస్త్రి పని చేస్తూన్నారు. భార్యాభర్తల మధ్య ఎలాంటి గొడవలు లేవని, అందరితో కలిసిమెలిసి ఉండేవాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నెల 13న రాత్రి సుమారు 9 గంటల సమయంలో అందరూ కలిసి భోజనం చేసి నిద్రకు ఉపక్రమించారు. అనంతరం అర్ధరాత్రి సమయంలో దినేశ్వరి కి కడుపులో నొప్పి రావడంతో తనతో ఉన్న వారికి విషయం చెప్పింది. కొద్దిసేపటి తర్వాత నొప్పి తగ్గుతుందని భావించి పడుకుంది. ఉదయం లేవగానే దినేశ్వరి,అజయ్ కుమార్ ఇద్దరు కడుపు నొప్పి వస్తుంది అని తెలపడంతో కారు లో ఇద్దరిని కమాన్ పూర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని సూచించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 14న ఉదయం సుమారు 10.20 గంటలకు అక్కడి వైద్యులు పరీక్షించగా అజయ్ కుమార్ అప్పటికే మృతి చెందాడని, చికిత్స పొందుతూ దినేశ్వరి మృతి చెందింది. అజయ్ కుమార్ మేనమామ చింతలాల్ దేవాహ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మంథని సీఐ స్వామి తెలిపారు. మృతులకు ఫుడ్ పాయిజన్ వల్ల మరణించారా..? వేరే ఏమైనా కారణాలు ఉన్నాయా అని పరిశీలిస్తున్నామని, పోస్టుమార్టం రిపోర్ట్ తో పాటు, మృతుల నమూనాలను ఫోరెన్సిక్ ల్యాబ్ కి పంపించడం జరిగిందని,రిపోర్ట్ లు వచ్చిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని మంథని సీఐ స్వామి పేర్కొన్నారు.

జనగణనలో ఓబీసీ కాలమ్ చేర్చాలి బషీర్‌బాగ్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

హైదరాబాద్, సెప్టెంబర్ -15.: దేశ వ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో ఓబీసీ (ఇతర వెనుకబడిన తరగతుల) కాలమ్‌ను చేర్చాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు దేశవ్యాప్తంగా నిర్వహించే జనగణనలో ఓబీసీల జనాభాను లెక్కిస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు మాట మార్చడం సరికాదన్నారు. జంతువుల జనాభాను సైతం లెక్కిస్తున్న కేంద్ర ప్రభుత్వం బీసీల జనాభాను లెక్కించేందుకు వెనుకడుగు వేయడం అన్యాయమన్నారు. దేశంలో ఏ కులానికి ఎంత జనాభా ఉందో ఖచ్చితంగా తేలితేనే జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సమాన వాటా కల్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. జనగణనలో ఓబీసీ కాలమ్‌ను తప్పనిసరిగా చేర్చడంతో పాటు ప్రతి కులానికి ప్రత్యేకమైన యూనిక్ కోడ్ కేటాయించాలని జాజుల లింగంగౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీల జనాభా లెక్కలు పారదర్శకంగా నమోదు చేసి, వారి హక్కులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాటికొండ విక్రమ్, కనకాల శ్యామ్, నరేష్ ప్రజాపతి, పానుగంటి విజయ్, గూడూరు భాస్కర్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో విద్యార్థులకు షూ పంపిణీ చేసిన సర్పంచ్ వేల్పుల వెంకట్రావమ్మ వెంకటేశ్వర్లు



మధిర ప్రతినిది సెప్టెంబర్ 15: మధిర మండలం సిద్ధినేనిగూడెం గ్రామంలోని మంగళవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షూ పంపిణీ చేశారు, గ్రామ సర్పంచ్ వేల్పుల వెంకటరావుమ్మ వెంకటేశ్వర్లు హాజరై విద్యార్థులకు స్వయంగా షూలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎటువంటి లోటు రాకుండా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు విద్యాభివృద్ధికి కూడా తాము ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూరంశెట్టి రాము, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సర్కారులో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు..

● ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పౌష్టికంగా ఉండాలి: రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు..

పెద్దపల్లి ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అల్పాహార కార్యక్రమాన్ని హరే రామ కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు పెద్దపల్లి నియోజకవర్గం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రభుత్వ విప్ విజయ రమణారావు తెలంగాణ అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు ఉదయ 9:00 గంటలకే హాజరవుతారని పిల్లల తల్లితండ్రులు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ, ఇతర పనుల నిమిత్తం ఉదయం 8 గంటలలోపే పనులకు వెళ్లిపోవడం జరుగుతుందని కాబట్టి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టిలో ఉంచుకొని పిల్లల బంగారు భవిష్యత్తు కోసం వారు పౌష్టికంగా ఉండాలని నాణ్యమైన విద్యను అభ్యసించాలని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం మరియు పాలు పంపిణి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందని తెలిపారు. వారానికి 6 రోజులు పిల్లలకు అల్పాహారం ఇడ్లీ సాంబార్, పూరీ ఆలుకుర్మ, దోస, ఉక్మా, మిల్లెట్ ఇడ్లీ సాంబార్, బోండా 6 రకాల టిఫిన్స్ను అందించడం జరుగుతుంది అని మన పిల్లలు బాగా చదువుకోవాలని విద్యావంతులు కావాలని మన ప్రాంతానికి గ్రామానికి మంచి పేరు తేవాలని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలోనే 65 కోట్ల రూపాయలతో పలు ప్రభుత్వ పాఠశాలల్లో కాంపౌండ్ వాల్స్, కొత్త పాఠశాల భవన నిర్మాణాలు, టాయిలెట్స్, పాఠశాల బిల్డింగ్ ఆధునీకరణ మరియు పలు అభివృద్ధి పనులను పూర్తి చేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలను ఆరోజు నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు నిర్మాణం చేస్తే మోడల్, కస్తూర్బా పాఠశాలకు దాదాపు రెండున్నర కోట్ల రూపాయలతోని సాంక్షన్ తీసుకొని దాదాపు 30 లక్షలతోని కాంపౌండ్ వాల్ ఇతర పనులను ప్రారంభించుకున్నాం అని అన్నారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందని కానీ మన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్లో రెండున్నర సంవత్సరాలల్లో 65 కోట్ల రూపాయలు మన నియోజకవర్గంలో ఇప్పటివరకు ఖర్చు చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో వచ్చి చదువుకుంటున్నరంటే ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు ఏ విధంగా మెరుగుపడ్డాయో ఇదే నిదర్శనం అని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యావ్యవస్థపై 2 గంటల పాటు అసెంబ్లీలో చర్చించినప్పుడు రెండున్నర సంవత్సరాలలో విద్య వ్యవస్థ ఏ విధంగా మెరుగుపరిచామో అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు క్షుణంగా వివరించారని తెలిపారు. విద్యను అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం ముందు ఆలోచనతోని ఉందని అలాగే ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ పాఠశాలను ప్రభుత్వం ప్రారంభించి 1600 విద్యార్థులతోని ఆ పాఠశాల నడుస్తోందని అలాగే రాబోయే రోజుల్లో ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్య ప్రమాణాలను పెంచడమే కాకుండా విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం పనులు ప్రారంభించుకోవడం జరిగిందని పిల్లర్లు వరకు కూడా నిర్మాణం పూర్తి కావడం జరిగిందని సంవత్సర కాలంలో పాఠశాలను పూర్తిచేసుకుని బీసీ ఎస్సీ,మైనారిటీ,ఎస్టి హాస్టల్స్ విద్యార్థులను ఒకే దగ్గరికి చేర్చి ఒకే దగ్గర చదువుకునే విధంగా, ఎలాంటి కుల మత బేధాలు లేకుండా విద్య విషయంలో అందరూ సమానులే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం పొందే పేద విద్యార్థుల ఆకలి బాధలు తీర్చేందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ అల్పాహార కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం సంతోషకరమని వారికి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్,వైస్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు మరియు పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ మెడికవర్‌లో అత్యంత అరుదైన గుండె చికిత్స

● క్లిష్టమైన లెఫ్ట్ మెయిన్ బ్లాకేజీకి విజయవంతంగా స్టెంట్ ● 24 గంటల్లోనే డిశ్చార్జ్ అయిన పేషెంట్ క్రిష్టోఫర్

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్15: గుండెకు రక్తాన్ని సరఫరా చేసే అత్యంత కీలకమైన రక్తనాళంలో ఏర్పడిన తీవ్రమైన బ్లాకేజీకి కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా చికిత్స నిర్వహించారు. అత్యంత క్లిష్టమైన లెఫ్ట్ మెయిన్ కరోనరీ ఆర్టరీ బ్లాకేజీ కేసును సవాల్‌గా తీసుకుని, కార్డియాలజిస్టు డాక్టర్ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో విజయవంతంగా స్టెంట్ అమర్చి పేషెంట్‌కు ప్రాణాపాయ పరిస్థితి నుంచి కాపాడారు. ఆదివారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ సతీష్ వివరాలు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన క్రిష్టోఫర్ స్టాన్లీ బంటు అనే వ్యక్తి తీవ్రమైన గుండె నొప్పితో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రికి వచ్చారని తెలిపారు. వెంటనే పేషెంట్ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, అవసరమైన గుండె పరీక్షలు నిర్వహించామని చెప్పారు. పరీక్షల్లో గుండెకు రక్తాన్ని సరఫరా చేసే అత్యంత ముఖ్యమైన రక్తనాళమైన లెఫ్ట్ మెయిన్ కరోనరీ ఆర్టరీలో తీవ్రమైన బ్లాకేజీ ఉన్నట్లు గుర్తించామని వివరించారు. ఈ రక్తనాళంలో బ్లాకేజీ ఏర్పడితే గుండె కండరాలకు రక్త సరఫరా తగ్గిపోయి తీవ్రమైన గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుందని చెప్పారు. పేషెంట్ పరిస్థితిని పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం, అత్యాధునిక కార్డియాక్ చికిత్సా విధానాన్ని ఉపయోగించి బ్లాకేజీ ఉన్న ప్రాంతంలో విజయవంతంగా స్టెంట్ అమర్చామని తెలిపారు. లెఫ్ట్ మెయిన్ వంటి కీలకమైన రక్తనాళంలో స్టెంట్ వేయడం అత్యంత క్లిష్టమైన ప్రక్రియ అయినప్పటికీ, సవాల్‌గా స్వీకరించి విజయవంతంగా పూర్తి చేశామని చెప్పారు. చికిత్స అనంతరం ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండటంతో కేవలం 24 గంటల్లోనే డిశ్చార్జ్ చేశామని వెల్లడించారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో అత్యాధునిక కార్డియాలజీ సేవలు, అనుభవజ్ఞులైన వైద్యుల బృందం, ఆధునిక క్యాథ్‌ల్యాబ్ సదుపాయాలు ఉండడంతో హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా గుండె సంబంధిత అత్యంత క్లిష్టమైన కేసులకు చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పేషెంట్ క్రిష్టోఫర్ మాట్లాడుతూ కరీంనగర్‌లోనే జన్మించానని, ఇక్కడే నాకు మెడికవర్ వైద్యులు పునర్జన్మ ఇచ్చారని సంతోషం వ్యక్తం చూస్తూ వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి సెంటర్‌హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ విలేకరుల సమావేశంలో అనెస్థీషియా హెడ్ డాక్టర్ వినయ్, క్రిటికల్ కేర్ హెడ్ డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, మార్కెటింగ్ హెడ్ కోట కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17 ముమ్మాటికీ తెలంగాణ విమోచన దినోత్సవమే

● కొండపల్లి శ్రీధర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు

మధిర ప్రతినిధి సెప్టెంబర్ 15: తెలంగాణ చరిత్రలో ఒక మరుపురాని, మరుగునపరచలేని చారిత్రక ఘట్టమని, ఆ రోజు నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లోకి వచ్చిన చారిత్రక సందర్భాన్ని తెలంగాణ విమోచన దినోత్సవంగా గౌరవించడం ప్రతి తెలంగాణ బిడ్డ బాధ్యత అని బీజేపీ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. మధిరలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ విమోచన ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం రెండూ ఒకటే కావని, వాటి లక్ష్యాలు, రాజకీయ నేపథ్యం, కాలపరిమితి వేర్వేరని స్పష్టం చేశారు. 1948 సెప్టెంబర్ 17న నిజాం పాలనకు ముగింపు పలికి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో భాగమైందని, ఆ చారిత్రక ఘట్టాన్ని “విలీన దినం”, “ప్రజా పాలన దినం” వంటి పేర్లతో పలుచన చేయడం చరిత్రను వక్రీకరించడమేనన్నారు. ఓటు బ్యాంకు కోసం చరిత్రను వక్రీకరించడం మానుకోవాలి కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం నాటి జాతీయవాదులు, స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల త్యాగాలను పక్కన పెట్టి సెప్టెంబర్ 17 చారిత్రక ప్రాధాన్యతను నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని శ్రీధర్ రెడ్డి విమర్శించారు. “పేరు మార్చినంత మాత్రాన చరిత్ర మారదు. తెలంగాణ ప్రజల రక్తంతో రాసిన విమోచన చరిత్రను ఏ రాజకీయ పార్టీకి నచ్చినట్లు మార్చే హక్కు లేదు” అని అన్నారు. సాయుధ పోరాటాన్ని విమోచన ఉద్యమంగా చూపడం సరికాదు రెండింటి లక్ష్యాలు వేరు తెలంగాణ సాయుధ పోరాటంలో సెప్టెంబర్ 17 విమోచన ఘట్టానికి మొత్తం కీర్తిని ఒకే రాజకీయ సిద్ధాంతానికి కట్టబెట్టడం చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమేనన్నారు. సెప్టెంబర్ 17, 1948తో నిజాం పాలన అంతమయినప్పటికీ కమ్యూనిస్టుల సాయుధ పోరాటం ఆ తరువాత కూడా కొనసాగి 1951 అక్టోబర్‌లో విరమించబడిందని గుర్తుచేశారు. 1951 ఫిబ్రవరి 9న సిపిఐ ప్రతినిధులు మాస్కోలో సోవియట్ నాయకత్వంతో, స్టాలిన్‌తో చర్చలు జరిపిన చారిత్రక అంశాన్ని కూడా ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. పరకాల, భైరాన్‌పల్లి వీరగాథలను పాఠ్యాంశాల్లో చేర్చాలి. నిజాం, రజాకార్ల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన జాతీయవాదులు, స్వాతంత్ర్య సమరయోధులు, సామాన్య ప్రజల త్యాగాలను భావితరాలకు తెలియజేయాలని కోరారు. పరకాల, భైరాన్‌పల్లి వంటి వీరగాథలు తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకలని, వాటిని పాఠ్యపుస్తకాల్లో సమగ్రంగా చేర్చాలని డిమాండ్ చేశారు. **బీజేపీ డిమాండ్లు:** సెప్టెంబర్ 17ను అధికారికంగాతెలంగాణ విమోచన దినోత్సవం”గా నిర్వహించాలి. హైదరాబాద్ విమోచన ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలను వేర్వేరుగా పాఠ్యాంశాల్లో చేర్చాలి.పరకాల, భైరాన్‌పల్లి తదితర చారిత్రక ఘటనలను నేటి తరానికి తెలియజేయాలి. రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన జాతీయవాదుల త్యాగాలను అధికారికంగా స్మరించాలి. సెప్టెంబర్ 17 చరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం మానుకోవాలి. “తెలంగాణ విమోచన చరిత్ర ఎవరి సొత్తూ కాదు. అది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ చరిత్ర. సెప్టెంబర్ 17ను మరుగునపరచాలని కాంగ్రెస్ చూసినా, చరిత్రను తమ సిద్ధాంతానికి అనుగుణంగా మార్చాలని కమ్యూనిస్టులు చూసినా బీజేపీ చూస్తూ ఊరుకోదు. చరిత్రను చరిత్రగానే చెప్పాలి---రాజకీయ రంగులు పులమకూడదు. సెప్టెంబర్ 17 ముమ్మాటికీ తెలంగాణ విమోచన దినోత్సవమే” అని కొండపల్లి శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ పాత్రికేయుల సమావేశంలో పట్టణ అధ్యక్షన పట్టణ అధ్యక్షులు శివరాజు సుమంత్,జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరావు,అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు,, జిల్లా నాయకులు చిలివేరు సాంబశివరావు, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు పాపట్ల రమేష్, కేవీ తదితరులు పాల్గొన్నారు.

ఈజేహెచ్ఎస్ కేంద్రంలో డీఎంహెచ్ఓ తనిఖీ

మేడ్చల్, సెప్టెంబర్ 15: ఉద్యోగులు, పెన్షనర్లు, జర్నలిస్టుల ఆరోగ్య పథకం (ఈజేహెచ్ఎస్) కూకట్‌పల్లి వెల్‌నెస్ సెంటర్‌ను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ఆనంద్ మంగళవారం తనిఖీ చేశారు. కేంద్రంలోని సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, ఆన్‌లైన్‌లో నమోదవుతున్న రోగుల వివరాలు, అందుతున్న వైద్య సేవలు, రిఫరల్ కేసుల నమోదును పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలు, వాటికి సంబంధించిన రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు. ప్రయోగశాల సేవలు, రక్త నమూనాల సేకరణకు అవసరమైన వాక్యూటైనర్లు అందుబాటులో ఉన్నాయా, వాటిని సక్రమంగా వినియోగిస్తున్నారా అనే విషయాలను పరిశీలించారు. దంత వైద్య సేవలపై కూడా ఆరా తీశారు. రోగులకు అవసరమైన పరీక్షలు, వైద్య సేవలు ఎలాంటి అంతరాయం లేకుండా అందించాలని సిబ్బందికి సూచించారు. ఈజేహెచ్ఎస్‌లో ఓపీ, ఐపీ, అత్యవసర వైద్య సేవలకు సంబంధించిన ప్రక్రియను డాక్టర్ ఆనంద్ సమీక్షించారు. ఓపీ నమోదు, వైద్యుల సంప్రదింపులు, పరీక్షలు, ఐపీ నమోదు, రోగుల మూల్యాంకనం, ఆస్పత్రిలో చేర్పు, తుది నిర్ధారణ, వ్యాధి వర్గీకరణ, ముందస్తు అనుమతి, చికిత్స, డిశ్చార్జి ప్రక్రియలను పరిశీలించారు. అత్యవసర విభాగంలో రిజిస్ట్రేషన్, అడ్మిషన్ ప్రక్రియను తనిఖీ చేసి, అత్యవసర పరిస్థితుల్లో లబ్ధిదారులకు త్వరితగతిన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, పెన్షనర్లు, జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణలో ఈజేహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్లు కీలకమని పేర్కొన్నారు. మందుల లభ్యత, రికార్డుల నిర్వహణ, ఆన్‌లైన్ నమోదు, రిఫరల్ వ్యవస్థ, అత్యవసర వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. లబ్ధిదారులకు వైద్య సేవలు అందించడంలో ఎలాంటి జాప్యం, అంతరాయం ఉండకూడదని, ప్రతి దశలో బాధ్యతాయుతంగా వ్యవహరించి సమర్థవంతమైన వైద్య సేవలు అందించాలని డాక్టర్ ఆనంద్ ఆదేశించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్.. ఇద్దరికి జైలు

ఒక్కొక్కరికి రూ.2 వేల జరిమానా.. రెండు వారాల జైలు శిక్ష

మేడ్చల్, సెప్టెంబర్ 15: మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరు వ్యక్తులకు న్యాయస్థానం జరిమానాతో పాటు రెండు వారాల జైలు శిక్ష విధించింది. మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని కుషాయిగూడ ట్రాఫిక్ పోలీసులు రోడ్డు భద్రతలో భాగంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో వీరు పట్టుబడ్డారు. కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ జి. మల్లేష్ పర్యవేక్షణలో జూలై 31, సెప్టెంబర్ 12 తేదీల్లో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. సెప్టెంబర్ 12న ఎన్ఎఫ్‌సీ వద్ద నిర్వహించిన తనిఖీల్లో నీరజ్ శర్మ మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. అతని రక్తంలో మద్యం స్థాయి 244 ఎంజీ/100 మి.లీ.గా నమోదైంది. అదేవిధంగా జూలై 31న హెచ్‌బీ కాలనీలో నిర్వహించిన తనిఖీల్లో బుచ్చయ్య అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. అతని రక్తంలో మద్యం స్థాయి 347 ఎంజీ/100 మి.లీ.గా నమోదైంది. ఈ రెండు కేసులను కుషాయిగూడ ట్రాఫిక్ పోలీసులు నమోదు చేసి, నిందితులను సంబంధిత న్యాయస్థానంలో హాజరుపరిచారు. మంగళవారం 12 వ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ కోర్టు విచారణ అనంతరం ఇద్దరు నిందితులకు ఒక్కొక్కరికి రూ.2 వేల జరిమానాతో పాటు రెండు వారాల జైలు శిక్ష విధించింది. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాహనదారుల ప్రాణాలతో పాటు రహదారిపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలకు కూడా తీవ్ర ప్రమాదం ఏర్పడుతుందని కుషాయిగూడ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడపకుండా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు.

మధిర ప్రభుత్వ ప్రాంతీయ హాస్పిటల్ ను తనిఖీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత

విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు: హెచ్చరిక

మధిర ప్రతినిధి : సెప్టెంబర్ 15: ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల తీరును మెరుగుపరిచే దిశగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇచ్చిన ఆదేశాల మేరకు మధిరలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత మంగళవారం నాడు ఉదయం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ముందస్తు సమాచారం లేకుండా ఆమె ఆసుపత్రికి రావడంతో సిబ్బంది ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. తనిఖీల్లో భాగంగా చైర్ పర్సన్ నేరుగా వివిధ వార్డులకు వెళ్లి రోగులను పలకరించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్యం, డాక్టర్ల పనితీరు,మందుల పంపిణీ తీరుపై ఆరా తీశారు. రోగులకు అందిస్తున్న భోజన వసతుల నాణ్యతను స్వయంగా పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా పీడియాట్రిక్ (చిన్నపిల్లల) వార్డును సందర్శించి, చిన్నారులకు అందుతున్న వైద్య సేవలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. అనంతరం ఆసుపత్రి రికార్డులు, సిబ్బంది హాజరుపట్టికను క్షుణ్ణంగా పరిశీలించారు. విధులకు గైర్హాజరైన వారి వివరాలపై ఆసుపత్రి సూపరింట ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రీజినల్ స్థాయి బాడి బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభించిన ఐఈ డిజియం

రామగిరి, సెప్టెంబర్ 15):- రామగుండం-త్రీ , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ ఒ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఈ.ఆర్ క్లబ్ నందు ఆర్.జి-త్రీ , ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి బాడిబిల్డింగ్. వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఏరియా ఐఈ డిజియం బి.టి.మురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన రీజియన్ పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి ఎన్.వంశీధర్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ బుర్ల సదానందం, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

విశ్వేజ

ఈ విత్తనాలు తీసుకుంటే బరువు ఇట్టే తగ్గుతారు..

చాలామంది బరువు తగ్గాలని కోరుకుంటారు. దీనికోసం ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ విఫలం అవుతుంటారు. ఒకవేళ మీరు బరువు తగ్గాలనుకుంటే కొన్ని విత్తనాలను ఆహారంలో చేర్చుకుంటే సరిపోతుంది. ఇవి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. ఇప్పుడు బరువు తగ్గడంలో సహాయపడే కొన్ని విత్తనాల గురించి తెలుసుకుందాం.చియా గింజలు సైజులో చిన్నగా ఉన్నా కానీ దాన్ని తీసుకోవడం వల్ల ఎన్నో లాభాలు ఉంటాయి. ఈ గింజల్లో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, ప్రోటీన్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆహారాన్ని తక్కువ తీసుకోవడానికి ఉపయోగపడతాయి. అవిసె గింజలు కొవ్వును కరిగించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఇందులో లిగ్నాన్లు, ఫైబర్ నిండి ఉంటాయి. దీంతో ఇవి జీర్ణక్రియను నెమ్మదిస్తాయి. వీటి వినియోగం ఆకలిని కూడా తగ్గిస్తాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మంచివి. సోంపు గింజలును మౌత్ ఫ్రెషర్ గా ఉపయోగిస్తాము. కానీ వీటిని తీసుకుంటే అనేక లాభాలు ఉంటాయి. సోంపు గింజలు జీర్ణక్రియ, ఆకలిని కూడా అణిచివేయడంలో సహాయపడతాయి. అంతేకాకుండా ఇవి జీవక్రియను పెంచుతాయి. బరువు తగ్గడానికి కూడా ఎంతో సహాయపడతాయి. గుమ్మడికాయ గింజల్లో ప్రోటీన్, మెగ్నీషియం, ఐరన్ అధికంగా నిండి ఉంటాయి. ఇవి శరీర కొవ్వును బాగా కరిగించడానికి ఉపయోగపడతాయి. నువ్వులు శతాబ్దాలుగా ఆయుర్వేదంలో ఉపయోగిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో ఉండే ఫైబర్, ప్రోటీన్ బరువు తగ్గడానికి ఎంతో ఉపయోగపడతాయి. వీటి వినియోగం ఇట్టే కొవ్వును కరిగిస్తాయి.

నేరేడు పండ్లు తింటున్నారా..?

మన ఆరోగ్యం మనం తీసుకునే ఆహారంపై ఆధారపడి ఉంటుంది. తాజా కూరగాయలు, పండ్లు తీసుకుంటే మన శరీరానికి కావాల్సినంత బలం వస్తుంది. ఎంతో ఆరోగ్యంగా కూడా ఉంటాము. అయితే, పండ్లలో భాగంగా మనం నేరేడు పండు తినే ఉంటాము. నేరేడు పండ్లలో అనేక పోషకాలు నిండి ఉంటాయి. ఇందులో ఉండే కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, సోడియం, విటమిన్ సి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఎంతో సహాయపడతాయి. అయితే ఇప్పుడు నేరేడు పండ్లు తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుందాం. నేరేడు పండ్లలో గ్లూకోజ్, ఫ్రక్టోజ్ పుష్కలంగా ఉంటాయి. దీని కారణంగా ఈ పండ్లను తినడం వల్ల అజీర్ణం, కడుపునొప్పి వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. ఈ పండ్లు రోగ నిరోధక శక్తిని కూడా పెంచుతాయి. ఇందులో ఉండే పొటాషియం, ఐరన్, కాల్షియం రక్తహీనతను నివారిస్తుంది. నేరడు పండ్లలో విటమిన్ ఏ, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. దీంతో ఇవి కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతూ, చర్మాని అనేక సమస్యల నుండి కాపాడుతుంది. జాగ్రత్తలు.. నేరేడు పండ్లను ఎప్పుడు ఖాళీ కడుపుతో తినకూడదు. కారణం.. ఇది వాతకారిగా పనిచేస్తుంది. అంతేకాకుండా ఖాళీ కడుపుతో ఈ పండ్లను తీసుకుంటే గ్యాస్ సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. ఈ పండును సరైన సమయంలో అంటే మధ్యాహ్నం భోజనం తర్వాత తీసుకోవచ్చు.

గర్భిణీలు కొబ్బరి నీరు తాగితే ఏమౌతుందో తెలుసా..?

గర్భం దాల్చిన తర్వాత స్త్రీ శరీరంలో జరిగే మార్పులు, వాటికి అనుగుణంగా వచ్చే చిన్ని చిన్ని ఇబ్బందులను అధిగమించడానికి పోషకాలతో కూడిన ఆహారం, ద్రవాలు చాలా ముఖ్యం. ఇలాంటి సమయంలో ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన ద్రవాలలో ఒకటి - కొబ్బరి నీరు. కేవలం దాహాన్ని తీర్చడమే కాదు, ఇది గర్భధారణ సమయంలో తల్లికి, పెరుగుతున్న శిశువుకు ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది.

రోజూ కొబ్బరి నీరు తాగవచ్చా?

గర్భధారణ సమయంలో రోజూ కొబ్బరి నీరు తాగడం చాలా సురక్షితమైనది, ఆరోగ్యకరమైనది కూడా. పోషకాహార నిపుణులు, వైద్యులు కూడా దీనిని సిఫార్సు చేస్తుంటారు. అయితే, మితంగా తీసుకోవడం ఎల్లప్పుడూ మంచిది.

కొబ్బరి నీటి వల్ల కలిగే ప్రయోజనాలు:

గర్భధారణ సమయంలో డీహైడ్రేషన్ సాధారణం. కొబ్బరి నీరు ఎలక్ట్రోలైట్స్ (పొటాషియం, సోడియం, కాల్షియం, మెగ్నీషియం) పుష్కలంగా ఉండటం వల్ల శరీరానికి అవసరమైన ద్రవాలను అందించి, హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. ఇది ముఖ్యంగా ఉదయం అలసట (మార్నింగ్ సిక్‌నెస్) సమయంలో చాలా ఉపశమనాన్ని ఇస్తుంది. గర్భిణులలో సాధారణంగా కనిపించే వికారం, వాంతులు తగ్గించడానికి కొబ్బరి నీరు అద్భుతంగా పనిచేస్తుంది.దీనిలోని సున్నితమైన రుచి, సహజమైన చక్కెరలు జీర్ణవ్యవస్థను ప్రశాంతంగా ఉంచుతాయి. కొబ్బరి నీరు ఆమ్లత్వాన్ని తగ్గించి, గుండెల్లో మంట, అజీర్తి వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.లారిక్ యాసిడ్ వంటి యాంటీవైరల్, యాంటీబాక్టీరియల్ గుణాలు కొబ్బరి నీటిలో ఉంటాయి, ఇవి తల్లి, బిడ్డ ఇద్దరికీ రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. కొబ్బరి నీటిలోని సహజ చక్కెరలు, విటమిన్లు గర్భిణులకు అవసరమైన శక్తిని అందించి, అలసటను తగ్గిస్తాయి. కొబ్బరి నీటిలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరిచి, గర్భధారణ సమయంలో సాధారణంగా వచ్చే మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది.ఇది మూత్రపిండాల పనితీరును మెరుగుపరచి, మూత్రనాళ ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడుతుంది. ముఖ్య సూచనలు : స్వచ్ఛమైన కొబ్బరి నీటిని తాగడానికి ప్రయత్నించండి.కొబ్బరి నీటిని త్రాగడానికి ముందు మీ వైద్యుడిని సంప్రదించడం ఎల్లప్పుడూ మంచిది, ముఖ్యంగా మీకు ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే. ఒకేసారి అతిగా కాకుండా, మితమైన పరిమాణంలో తీసుకోవడం ఉత్తమం.

భోజనం తర్వాత వాకింగ్ చేయాలా? వద్దా?

వాకింగ్ ఆరోగ్యానికి ఎంతో మంచిది. బరువు తగ్గాలనుకునే వారికి వాకింగ్ సులభమైన మార్గం. అయితే, వాకింగ్ ఎప్పుడు చేయాలనే విషయంపై అవగాహన ఉండాలి. కొందరు ఉదయాన్నే వాకింగ్ చేస్తే. మరి కొందరు సాయంత్రం వాకింగ్ చేస్తారు. అయితే సాధారణంగా తిన్న తర్వాత వాకింగ్ చేయాలా వద్దా అనే అంశంపై వివిధ అభిప్రాయాలు వినే విని ఉంటారు. అయితే కొందరు భోజనం తర్వాత వాకింగ్ చేస్తే మంచిదని భావిస్తారు. మరికొందరు భోజనం తర్వాత వాకింగ్ చేయడం మంచిది కాదని నమ్ముతారు. ఈ క్రమంలో పలువురు వైద్యులు భోజనం తర్వాత వాకింగ్ చేయాలా వద్దా అని వివరించారు. వైద్యులు చెప్పిన ప్రకారం.. భోజనం తర్వాత దాదాపు 10 నుండి 15 నిమిషాలు పాటు అవసరమని చెప్పారు. భోజనం తర్వాత వాకింగ్ చేస్తే జీర్ణ వ్యవస్థ సరిగ్గా పనిచేస్తుంది. అంతేకాకుండా షుగర్ మెటబాలిజంలో ఎంతో సహాయపడుతుంది. తిన్న తర్వాత వాకింగ్ చేస్తే షుగర్ లెవెల్స్ పెరిగే అవకాశం తగ్గుతుంది. అయితే భోజనం తర్వాత వాకింగ్ సరైన రీతిలో చేయాలి. వాకింగ్ భోజనం చేసిన తర్వాత తేలికగా, ఇంట్లో చేసే విధంగా ఉండాలి.

ఏడువేల అడుగులేస్తే..

ఆనందంగా జీవించాలంటే ఆరోగ్యంగా ఉండాలి. ఆరోగ్యంగా జీవించాలంటే? రోజూ నడవాలని చెబుతున్నారు నిపుణులు. నడకతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిసిందే. కానీ, ఒళ్లు రోగాలపుట్టగా మారిన తర్వాత ఎంత నడిస్తే ఏం ప్రయోజనం! అందుకే, ఆరోగ్యంగా ఉన్నప్పుడే నడకను జీవితంలో భాగం చేయాలని చెబుతున్నారు వైద్యులు. ప్రతి రోజూ ఏడువేల అడుగుల చొప్పున నడిస్తే.. ఆరోగ్యం మీ వెన్నంటి ఉంటుందని అంటున్నారు. నిత్యం ఏడువేల అడుగులు వేస్తూ, సరైన ఆహారం తీసుకుంటూ, సరిపడా విశ్రాంతి తీసుకుంటూ ఉంటే రెండు నెలల్లో శరీరం దృఢంగా తయారవుతుందట. ఇలా చేయడం వల్ల కార్డియోవాస్కులార్ సమస్యలు రాకుండా ఉంటాయట. బరువు నియంత్రణలో ఉంటుంది. మానసిక ప్రశాంతత పెరుగుతుంది. ఎనర్జీ లెవెల్స్ కూడా పెరుగుతాయని ఫిట్‌నెస్ నిపుణులు చెబుతున్నారు. రోజూ నడవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ శాతం తగ్గుతుంది. అలాగే రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. కీళ్లు, కండరాలు బలపడతాయి. మరింత మెరుగైన ప్రయోజనాలు పొందాలంటే ఏడువేల అడుగుల ప్రయాణాన్ని పది వేలకు పెంచుకోవచ్చని సూచిస్తున్నారు. సాధారణంగా అయిదు వేల అడుగుల నడకను శరీరక శ్రమ లేని (సెడంటరీ లైఫ్) జీవనంగానే గుర్తిస్తారు. అంతకంటే ఎక్కువ నడవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. నడక వల్ల కలిగే అన్ని రకాల ప్రయోజనాలు పొందాలంటే కనీసం ఏడు వేల అడుగులు, ఓపిక చేసుకొని పదివేల అడుగుల దూరం నడవాల్సిందే! ఇంకెందుకు ఆలస్యం ముందడుగు వేయండి!

మార్కెట్

కీలక ఖనిజాన్వేషణలో సింగరేణి

హైదరాబాద్ జూన్ 12 (నమస్తేతెలంగాణ): సింగరేణి తాజాగా కీలక ఖనిజాల అన్వేషణ, పరిశోధన రంగాల్లో తొలి అడుగు వేసింది. ఈ దిశగా సీఎస్ఐఆర్(కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసర్చ్), ఐఎంఎంటీ (ఇనిస్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నది. గురువారం ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో నీతి ఆయోగ్ సభ్యుడు, డీఆర్డీవో రిటైర్డ్ డైరెక్టర్ జనరల్ వీకే సారస్వత్ సమక్షంలో సింగరేణి జీఎం (ఎక్స్‌రేషన్) బీ శ్రీనివాస్, జీఎం(బీడీ అండ్ఎస్పీ) రామదాసు, సీఎస్ఐఆర్, ఐఎంఎంటీ చీఫ్ సైంటిస్ట్..హైడ్రో మెటలర్జీ డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ కాళీ సంజయ్ అగ్రిమెంట్‌పై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సింగరేణి చైర్మన్ బలరాం మాట్లాడుతూ%ి% వ్యాపార విస్తరణలో భాగంగా ప్రభుత్వాల సూచనల మేరకు కీలక ఖనిజాల అన్వేషణలోకి అడుగు పెట్టామన్నారు. ఈ రంగంలో సీఎస్ఐఆర్-ఐఎంఎంటీలు సాంకేతిక సహకారం అందిస్తాయని వెల్లడించారు. సింగరేణి ఓపెన్ కాస్టుల్లో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయిందని తెలిపారు. అలాగే ఎన్టీపీసీ నుంచి విద్యుత్ ఉత్పత్తి సమయంలో విడుదలయ్యే ఫ్లైయాష్‌లోనూ ఈ మూలకాలను కనుగొన్నారన్నారు. మణుగూరు సమీపంలోని దుర్గంగుట్ట బ్లాక్‌లో సగటున 266.21 పీపీఎం స్థాయిలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు జీఎస్ఐ నిర్ధారించిందని, మొత్తంగా సింగరేణి గనుల్లో లాంథనం, సీరియం లాంటి ఆరు రకాల రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, ఇట్రిడియం, స్కాండియం, డిస్ప్రోజియం లాంటి హెవీ రేర్ ఎర్త్ మూలకాల ఉనికిని గుర్తించామన్నారు.

కుప్పకూలిన విమాన షేర్లు..
ఎయిర్ ఇండియా ప్రమాదంతో నష్టాలు

స్టాక్ మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి
భారీగా పడిపోయిన ఇండిగో షేర్ విలువ
బోయింగ్ షేర్లూ ఢమాల్

ముంబై, జూన్ 12: గుజరాత్‌లో జరిగిన ఎయిర్ ఇండియా ఘోర విమాన ప్రమాదం.. దేశీయ స్టాక్ మార్కెట్లనూ ప్రభావితం చేసింది. అహ్మదాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి గురువారం మధ్యాహ్నం లండన్‌కు బయలుదేరిన ఫ్లైట్.. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలింది. ఈ నేపథ్యంలో అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)ల్లో నమోదైన ఆయా విమానయాన రంగ కంపెనీల షేర్లు పెద్ద ఎత్తునే అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. మదుపరులు భారీగా పెట్టుబడుల ఉపసంహరణకు దిగారు. ఇండిగోకు గట్టి దెబ్బ దేశీయ విమానయాన రంగ దిగ్గజ సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ (ఇండిగో) షేర్ల విలువ భారీగా క్షీణించింది. ఈ ఒక్కరోజే ఎన్ఎస్ఈలో ఇండిగో స్టాక్ ధర రూ.187 పతనమైంది. ఇది కంపెనీ షేర్ విలువలో 3.32 శాతానికి సమానం. చివరకు రూ.5,444 వద్ద స్థిరపడింది. ప్రమాద ఘటనతో విమాన ప్రయాణ రక్షణపై ఏర్పడిన భయాలు ఎయిర్‌లైన్ స్టాక్స్‌ను ఒక్కసారిగా సెల్లింగ్ ప్రెషర్‌లోకి నెట్టాయని మార్కెట్ నిపుణులు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. అనుబంధ రంగాల్లోనూ.. విమానయాన అనుబంధ రంగాల కంపెనీల షేర్లూ నష్టాలకు గురయ్యాయి. యునిమెక్ ఏరోస్పేస్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్, భారత్ డైనమిక్స్, తనేజా ఏరోస్పేస్, టాల్ ఎంటర్‌ప్రైజెస్, ఎం టార్ టెక్నాలజీస్, ఆజాద్ ఇంజినీరింగ్ తదితర కం పెనీల షేర్ల విలువ 4.20 శాతం-1.34 శాతం వరకు పడిపోయింది. బోయింగ్ షేర్లు.. ప్రమాదానికి లోనైన ఎయిర్ ఇండియా విమా నం.. బోయింగ్ సంస్థది కావడంతో సహజంగానే ఆ కంపెనీ షేర్లు నష్టాల్లోకి జారుకున్నాయి. గురువారం అమెరికా స్టాక్ మార్కెట్ల ట్రేడింగ్‌లో ఒకానొక దశలో 8 శాతం వరకు పడిపోయాయి. ఆ తర్వాత కోలుకున్నా.. 5 శాతం నష్టాల్లోనే కదలాడుతున్నాయి. ఈ ప్రమాదంతో బోయింగ్ విమానాల అమ్మకాలు ప్రభావితం కావచ్చుని, ప్రపంచ దేశాల నుంచి ఆర్డర్లు తగ్గిపోవచ్చున్న అంచనాలు ఈ అమెరికా కంపెనీ ఇన్వెస్టర్లను భయపెడుతున్నాయి.

సెన్సెక్స్ 823 పాయింట్లు డౌన్

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 823.16 పాయింట్లు దిగజారి 81,691.98 వద్ద ముగిసింది. ఇక ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ సైతం 253.20 పాయింట్లు లేదా 1.01 శాతం కోల్పోయి 24, 888.20 వద్ద స్థిరపడింది. దీంతో వరుస లాభాలకు బ్రేక్ పడ్డట్టైంది. అంతర్జాతీయ స్టాక్ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, మిడిల్‌ఈస్ట్ దేశాల్లో ఉద్రిక్తతల నడుమ ఉదయం ఆరంభం నుంచే సూచీలు నష్టాల్లో నడిచాయి. ఒక్కరోజే రూ.5.98 లక్షల కోట్లు ఔట్ స్టాక్ మార్కెట్ నష్టాలతో ఈ ఒక్కరోజే మదుపరుల సంపద లక్షల కోట్ల రూపాయల్లో ఆవిరైపోయింది. బీఎస్ఈ నమోదిత కంపెనీల షేర్ల విలువ రూ.5,98,759.27 కోట్లు హరించుకుపోయింది. దీంతో మదుపరుల సంపద రూ.4,49,58,383.92 కోట్లకు పరిమితమైంది. అంతర్జాతీయ మార్కెట్లు, వీక్లీ ఎఫ్అండ్‌వో గడువు ముగియడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసినట్టు చెప్తున్నారు.

విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఘన నివాళి

దేశ నిర్మాణంలో ఆయన సేవలు చిరస్మరణీయం -మంత్రి సత్యకుమార్ యాదవ్

భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఘన నివాళులర్పించారు. ఇంజినీరింగ్ రంగానికి, దేశ నిర్మాణానికి ఆయన చేసిన విశిష్ట సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఇంజినీర్ల సేవలు దేశ ప్రగతికి కీలకంఇంజినీర్ల విజ్ఞానం, కొత్త ఆలోచనలు, అంకితభావం దేశ అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తున్నాయని మంత్రి అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఇంజినీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. విశ్వేశ్వరయ్య జీవితం స్ఫూర్తిదాయకంసర్ ఎం. విశ్వేశ్వరయ్య చూపిన దూరదృష్టి, క్రమశిక్షణ, అంకితభావం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మంత్రి తెలిపారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశ పురోగతికి ఇంజినీర్లు మరింతగా సేవలందించాలని ఆకాంక్షించారు.

ఇంజనీర్ల ఆలోచనలు... దేశ ప్రగతికి పునాదులు

-ఏపీసీపీడీసిఎల్ సీఎండీ పుల్లారెడ్డి

విజయవాడ, సెప్టెంబర్ 15 : భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజనీర్స్ డే వేడుకలను విజయవాడలోని ఏపీసీపీడీసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ పుల్లారెడ్డి, మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. విద్యుత్ రంగంలో ఇంజనీర్లు అందిస్తున్న సేవల విషయంలో విద్యుత్ సరఫరా, నాణ్యమైన సేవలు, సాంకేతిక అభివృద్ధి, విద్యుత్ వ్యవస్థ ఆధునీకరణలో ఇంజనీర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా నూతన ఆవిష్కరణలను స్వీకరిస్తూ విద్యుత్ రంగాన్ని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు విద్యుత్ భద్రత, సరఫరా నాణ్యత, అంతరాయాల నివారణకు ఇంజనీర్లు మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రమశిక్షణ, నిజాయితీ, సాంకేతిక నైపుణ్యం, దేశ సేవా స్ఫూర్తి ప్రతి ఇంజనీర్‌కు ఆదర్శమని పేర్కొన్నారు. "ఇంజనీర్ల ఆలోచనలు ? దేశ ప్రగతికి పునాదులు" అనే స్ఫూర్తితో విద్యుత్ రంగ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అక్రమ సస్పెన్షన్‌ను తక్షణమే రద్దు చేయాలి

ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

ఏలూరు, సెప్టెంబర్ 15 : జంగారెడ్డిగూడెం ఆర్టిసి డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ బి రామారావు అక్రమ సస్పెన్షన్ ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఏలూరు రీజినల్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద మంగళవారం నాడు ధర్నా జరిగింది. ఆర్టీసీ డ్రైవర్ కు సంబంధం లేకపోయినా తొమ్మిది రోజుల క్రితం జంగారెడ్డిగూడెం డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ రామారావుని సస్పెండ్ చేయటం సరైనది కాదని ఎంప్లాయిస్ యూనియన్ విజయవాడ జోనల్ సెక్రటరీ వై శ్రీనివాసరావు పేర్కొన్నారు. 1/2019 సెల్యులర్ ఉన్నప్పటికీ దాన్ని అమలు చేయకుండా ఆర్టీసీ అధికారులు రామారావుని సస్పెండ్ చేయడం చాలా దారుణమని ఆయన పేర్కొన్నారు, ఆర్టీసీ ఉన్నత అధికారులు తక్షణం స్పందించి రామారావు సస్పెన్షన్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సస్పెన్షన్ ఆర్డర్ను రద్దు చేయకపోతే ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ధర్నా కార్యక్రమానికి ఎంప్లాయిస్ యూనియన్ ఏలూరు రీజినల్ అధ్యక్షులు కొలుసు వీర రాఘవులు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి బి రాంబాబు, జంగారెడ్డి గూడెం సెక్రెటరీ కె ఎన్ ఎం రావు, నూజివీడు సెక్రెటరీ ఈ వి కుమార్ ఏలూరు సెక్రెటరీ డి ఆంజనేయులు తదితరులు మాట్లాడారు. ఆర్టీసీ ఏలూరు రీజినల్ డి పి టి ఓ షబ్బం కు యూనియన్ నాయకులు వినతి పత్రం సమర్పించి, రామారావు సస్పెన్షన్ రద్దు చేయమని కోరారు. డి పి టి ఓ మాట్లాడుతూ రామారావుని రిమూవ్ చేస్తామని చెప్పారని నాయకులు తెలిపారు. సస్పెన్షన్ రద్దు చేయకుండా రిమూవ్ చేస్తే బుధవారం నుండి కలెక్టర్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపడతామని నాయకులు డి పి టి ఓ కి తెలిపారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం కపర్ధి భవన్ నుండి ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు ప్రదర్శనగా గ్యారేజ్ మీదుగా జిల్లా పరిషత్ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు సాగింది.

మాజీ మంత్రి 'ఆళ్ల నాని' మృతి.

గుండెపోటుతో విశాఖలో కన్నుమూత.

ఏలూరు, సెప్టెంబర్ 15 మాజీ మంత్రి 'ఆళ్ల నాని' గుండెపోటుతో కన్నుమూసారు. జగన్ ప్రభుత్వంలో కీలక బాధ్యతలు చేపట్టిన ఆళ్ల నాని, తొలుత కాంగ్రెస్ ఎమ్మెల్యేగా.. ఆ తర్వాత వైఎస్ జగన్ హయాంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ సీఎంగా సేవలు అందించారు. వైఎస్‌రాజశేఖరరెడ్డి హాయాంలో యువజన కాంగ్రెస్ నాయకునిగా కొనసాగిన నాని మూడు సార్లు ఎమ్మెల్యేగా కొనసాగారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమి అనంతరం పార్టీకి దూరంగా ఉంటూ వచ్చిన ఆయన ఇటీవలే టీడీపీలో చేరారు. ఆళ్ల నాని మృతితో ఏలూరులో విషాదం నెలకొంది. నాని పార్థీవదేహాన్ని విశాఖపట్నం నుండి ఏలూరు తీసుకొచ్చి ఏలూరులో అంత్యక్రియలు జరపనున్నారు.

అనర్హుల ఖాతాల్లో రూ.10 వేలు రిఫండ్

హైదారాబాద్ : ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అప్లై చేసి.. లిస్ట్‌లో పేరు రాలేదా? అయితే మీకు గుడ్ న్యూస్. అప్లికేషన్ సమయంలో డిపాజిట్‌గా చెల్లించిన రూ.10 వేల మొత్తాన్ని హౌసింగ్ బోర్డు తిరిగి దరఖాస్తుదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనుంది. ఈ రిఫండ్ ప్రక్రియ నేటి నుంచి ప్రారంభం కానుందని హౌసింగ్ బోర్డు వర్గాలు వెల్లడించాయి. ఇందిరమ్మ ఇళ్ల కోసం అప్లై చేసే సమయంలో ప్రతి ఒక్కరి నుంచి రూ.10 వేల చొప్పున ధరావతు మొత్తాన్ని తీసుకున్న విషయం తెలిసిందే. అయితే దరఖాస్తులను వివిధ శాఖల రికార్డులతో క్రాస్ చెక్ చేసిన అధికారులు.. అర్హత లేని దరఖాస్తులను గుర్తించారు. హైదరాబాద్‌లోని 16 నియోజకవర్గాల పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 60,720 దరఖాస్తులు వచ్చాయి.

రాజకీయ ప్రేరేపిత చర్యలకు కోచింగ్ కేంద్రాలు వేదికలు కావొద్దు

జీవో నెంబరు 9 మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

- అధికారులకు ఆదేశాలు జారీ చేసిన సీఎం చంద్రబాబు

అమరావతి, సెప్టెంబరు 15 : రాష్ట్రంలోని కొన్ని ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు నిబంధనల ఉల్లంఘనకు పాల్పడుతున్నట్టు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. రాజకీయాలకు, రాజకీయ కుట్రలకు ఈ ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు వేదిక కాకూడదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలతో ఈ అంశంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రభుత్వంపై బురద జల్లేందుకు కొందరు ఈ ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై ఒత్తిడి తెస్తున్నట్టు గుర్తించారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిబంధనలకు వ్యతిరేకంగా కొన్ని కోచింగ్ సెంటర్లు వ్యవహరిస్తున్న తీరుపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దురుద్దేశ పూర్వకంగా కొన్ని ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు తమ వద్ద పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులపై ఒత్తిడి తెచ్చి ఈ తరహా ఆందోళనలకు, నిరసనలకు పాల్పడేలా చేస్తున్నట్టు అధికారులు వివరించారు. పోటీ పరీక్షలకు సిద్ధం చేయాల్సిన అభ్యర్థులను రాజకీయ ప్రేరేపిత నిరసనలు, ఆందోళనలకు వినియోగిస్తున్నట్టు తెలిపారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసమే కొన్ని ప్రైవేటు కోచింగ్ సంస్థల యజమానులు దురుద్దేశంతో అభ్యర్థులను నిరసనలకు, ఆందోళనల కోసం ప్రోత్సహించినట్టు తేలిందన్నారు. ఈ అంశాలపై దృష్టి సారించిన సీఎం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించటంపై చర్యలు తీసుకోవాలని సూచనలు జారీ చేశారు. ప్రైవేటు కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా అభ్యర్థులను రాజకీయ కుట్రల్లో భాగస్వాములను చేస్తే సహించబోమని ప్రభుత్వం స్పష్టం చేసింది. వివిధ పోటీ పరీక్షలకు అభ్యర్థులను సిద్ధం చేయాల్సిన ఈ కోచింగ్ కేంద్రాలు కొందరు అభ్యర్థులను రాజకీయ పరమైన ఆందోళనలు, నిరసనల్లో పాల్గొనేలా ప్రేరేపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఆంధ్రప్రదేశ్ కోచింగ్ సంస్థల నియంత్రణా నిబంధనలు 2026 ప్రకారం ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు జీవో నెంబర్ 9 లోని మార్గదర్శకాలకు అనుగుణంగా నడచుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనికి విరుద్ధంగా వ్యవహరించిన ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఈమేరకు క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు మార్గదర్శకాలను పాటించేలా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అటు అభ్యర్థులు కూడా ఎలాంటి ఒత్తిళ్లకూ లోను కాకుండా తమ భవిష్యత్తుపై, పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని ప్రభుత్వం పేర్కొంది. ఈ వ్యవహారంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని సూచనలు జారీ చేసింది.

నిరుద్యోగుల అవకాశాలపై సాక్షి విషం చిమ్ముతోంది

- ఉద్యోగాలు ఇవ్వడం మా విధానం.. ఉద్యోగాలకు అడ్డుపడటం వైసీపీ విధానం

- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి, సెప్టెంబర్ 15 : నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వస్తుంటే చూసి ఓర్వలేక, వారి అవకాశాలపై కూడా విషం చిమ్మే స్థాయికి వైసీపీ, దాని కరపత్రం 'సాక్షి' దిగజారాయని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క వెటర్నరీ డాక్టర్ పోస్టును కూడా భర్తీ చేయకుండా నిరుద్యోగులను రోడ్లపై తిప్పిన వారు, కూటమి ప్రభుత్వం 160 పోస్టుల భర్తీకి ముందుకొస్తే ఇప్పుడు నీతులు చెబుతున్నారని ధ్వజమెత్తారు. ఉద్యోగం ఇవ్వరు... ఇచ్చేవారిని ఇవ్వనివ్వరు... నియామకాలు చేపడితే అనుమానాలు సృష్టిస్తారు... ఇదే వైసీపీ, సాక్షి మార్కు నిరుద్యోగ వ్యతిరేక రాజకీయం అని మంత్రి వ్యాఖ్యానించారు. అభ్యర్థులే కోరారు.. ప్రభుత్వం మానవీయంగా స్పందించింది. జాబ్ క్యాలెండర్‌లో భాగంగా జీఓఎంఎస్ నెం. 21 ద్వారా ఈ పోస్టులను ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వం తొలుత నిర్ణయించిందని మంత్రి వివరించారు. అయితే గత ఎనిమిదేళ్లుగా నియామకాలు జరగలేదని, ఇప్పుడు అకస్మాత్తుగా పరీక్షా విధానం తీసుకొస్తే ఇన్నేళ్లుగా ఎదురుచూస్తున్న అభ్యర్థులు నష్టపోతారని వెటర్నరీ నిరుద్యోగుల సంఘమే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిందన్నారు. కనీసం ఈ ఒక్కసారికి పాత వెయిటేజీ విధానాన్ని కొనసాగించాలని వారు కోరారని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖలోనూ వెయిటేజీ విధానం అమలులో ఉండటం, అభ్యర్థుల విజ్ఞప్తిలో న్యాయం ఉండటంతో ప్రభుత్వం అన్ని అంశాలను పరిశీలించి జీఓఎంఎస్ నెం. 52 ప్రకారం పరీక్ష లేకుండా మెరిట్, వెయిటేజీ ఆధారంగా నియామకాలు నిర్వహించాలని ఏపీపీఎస్సినను కోరిందని మంత్రి తెలిపారు. అయితే ప్రస్తుత పని ఒత్తిడి, పరీక్ష లేకుండా వెయిటేజీ విధానంలో నియామకాలు చేపట్టేందుకు అవసరమైన సమయం లేకపోవడంతో ఈ ప్రక్రియను నిర్వహించలేమని ఏపీపీఎస్సీ తెలియజేసిందన్నారు. అందుకే జీఓఎంఎస్ నెం.22 ద్వారా ఈ ఒక్కసారికి మాత్రమే పాత విధానంలో పశుసంవర్ధక శాఖ ద్వారా నియామకాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని స్పష్టం చేశారు. ఇక్కడ దాచింది ఏముంది? రహస్యం ఏముంది? ప్రభుత్వం జారీ చేసిన జీవోలోనే 'ఈ ఒక్కసారికి మాత్రమే' అని స్పష్టంగా ఉంది. భవిష్యత్ నియామకాలను ఏపీపీఎస్సీ ద్వారా పరీక్షా విధానంలో నిర్వహిస్తామని కూడా స్పష్టంగా పేర్కొన్నాం అని మంత్రి పేర్కొన్నారు.

ఓటర్ల జాబితా సవరణ..

పలువురు ప్రముఖులకు ఈసీ నోటీసులు

కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా హైదరాబాద్‌కు చెందిన పలువురు సినీ, క్రీడా రంగాల ప్రముఖులకు నోటీసులు జారీ అయినట్లు తెలుస్తోంది. వీరిలో హీరోయిన్ సమంత, హీరో విజయ్ దేవరకొండ, మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ వంటి వారు ఉన్నట్లు సమాచారం. ఓటర్ల జాబితాలోని వివరాల పరిశీలన నిమిత్తమే ఈ నోటీసులు జారీ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ జాబితాలో నటుడు మహేశ్ బాబు, ఆయన భార్య నమ్రత, ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, నటుడు వెంకటేశ్, ఆయన కుమార్తెలు, నటుడు ఆనంద్ దేవరకొండలతో పాటు క్రీడాకారులు సైనా నెహ్వాల్, మిథాలీ రాజ్, పుల్లెల గోపీచంద్ కూడా ఉన్నట్లు సమాచారం. ఫార్మా దిగ్గజం మురళీ కృష్ణ ప్రసాద్ దివి, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల పేర్లు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది. ఓటర్ల పేర్లు లేదా వారి తల్లిదండ్రుల పేర్లలో వ్యత్యాసాలు ఉండటం, పాత రికార్డులతో ప్రస్తుత వివరాలు సరిపోలకపోవడం వంటి కారణాలతో ఈ నోటీసులు పంపినట్లు అధికారులు పేర్కొంటున్నారు. కొన్ని సందర్భాల్లో నిర్దిష్టమైన కారణం ఏదీ పేర్కొనలేదని కూడా వార్తలు వస్తున్నాయి. నోటీసులు అందుకున్న వారు నేరుగా హాజరై తమ వివరాలను సరిచూసుకోవచ్చని లేదా అవసరమైన పత్రాలను సమర్పించి పొరపాట్లను సరిదిద్దుకోవచ్చని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు. ఒకవేళ వ్యక్తిగతంగా హాజరు కాలేని పక్షంలో తమ తరఫున ప్రతినిధులను పంపేందుకు కూడా అవకాశం కల్పించారు. అయితే, నోటీసు జారీ అయినంత మాత్రాన ఓటు హక్కు రద్దయినట్లు కాదని, ఇది కేవలం ధ్రువీకరణ ప్రక్రియలో ఒక భాగం మాత్రమేనని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియ దేశవ్యాప్తంగా సాగుతోంది. కర్ణాటకలోనూ ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని, జెరోధా వ్యవస్థాపకులు నితిన్, నిఖిల్ కామత్‌లకు కూడా ఇటువంటి నోటీసులే అందాయి. ఇదే క్రమంలో ప్రముఖ శాస్త్రవేత్త, భారతరత్న సీఎన్ఆర్ రావుకు కూడా నోటీసు జారీ అయిందన్న వార్తలను ఎన్నికల సంఘం ఖండించింది.

మూసీ ప్రాజెక్టుపై అడ్డంకులు

హైదారాబాద్ : తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు మరోసారి న్యాయపరమైన అడ్డంకులు ఎదురయ్యాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పర్యావరణ అనుమతులను సవాల్ చేస్తూ కొందరు రిటైర్డ్ ఇంజినీర్లు చెన్నైలోని 'నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్' (ఎన్జీటీ) దక్షిణాది బెంచ్‌ను ఆశ్రయించారు. ఈ అప్పీల్‌పై విచారణ జరిపిన ట్రిబ్యునల్, ప్రతివాదిగా ఉన్న తెలంగాణ ప్రభుత్వానికి అధికారికంగా నోటీసులు జారీ చేసింది. మూసీ ప్రక్షాళన పనులకు సంబంధించిన పర్యావరణ నిబంధనలు మరియు అనుమతుల్లో స్పష్టమైన లోపాలు ఉన్నాయని పిటిషనర్లు తమ పిటిషన్‌లో ఆరోపించారు. మూసీ పరివాహక ప్రాంతం మొత్తం 55 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంటే, కేవలం 20 కిలోమీటర్ల పరిధిలో మాత్రమే అధ్యయనం చేయడం సరికాదని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఇదే ప్రాంతంలో ప్రముఖ 'మృగవాణి జాతీయ పార్కు' కూడా ఉన్న విషయాన్ని వారు ట్రిబ్యునల్ దృష్టికి తీసుకువచ్చారు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాల పరిసర ప్రాంతాల్లో భారీ నిర్మాణాలు చేపట్టాలన్న ప్రభుత్వ నిర్ణయంపై రిటైర్డ్ ఇంజినీర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ ప్రాంతంలో వాణిజ్య సముదాయాల ఏర్పాటు నిర్ణయం పర్యావరణ సమతుల్యతను దెబ్బతీస్తుందని వాదించారు. ఈ ప్రాజెక్టు వల్ల భవిష్యత్తులో పర్యావరణంపై పడే దుష్ప్రభావాలను సమగ్రంగా విశ్లేషించాల్సిన అవసరం ఉందని పిటిషనర్లు స్పష్టం చేశారు. పిటిషన్‌ను పరిశీలించిన ఎన్జీటీ.. పర్యావరణ అనుమతుల జారీ, ప్రాజెక్టు అమలుకు సంబంధించిన పూర్తి వివరాలను తమ ముందుంచాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. మూసీ ప్రాజెక్టుపై గతంలోనూ కొద్దికాలం క్రితం న్యాయపరమైన వివాదాలు నడిచినా, ఇప్పుడు తాజా పిటిషన్ దాఖలు కావడంతో ఈ వ్యవహారం రాజకీయంగా కూడా తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ అప్పీల్‌పై తదుపరి విచారణను ఎన్జీటీ అక్టోబర్ 16వ తేదీకి వాయిదా వేసింది.

పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేటీకరించే ప్రసక్తేలేదు

హైదారాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి శాసనసభ సాక్షిగా తేల్చి చెప్పారు. పాలిటెక్నిక్ విద్యారంగంలో మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసేందుకు గాను రూ. 8,000 కోట్లతో భారీ ఎత్తున కళాశాలలను అప్‌గ్రేడ్ చేయనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ మార్పుల వల్ల కళాశాలల ప్రైవేటీకరణ జరుగుతుందేమోనని విద్యార్థులు, అధ్యాపకులలో నెలకొన్న అనుమానాలు, అపోహలను తొలగించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఎటువంటి భంగం వాటిల్లకుండా, సాంకేతిక విద్యను అందరికీ అందుబాటులో ఉంచడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న విమర్శలపై మంత్రి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పాలిటెక్నిక్ కళాశాలల ప్రైవేటీకరణపై బిఆర్ఎస్ నాయకులు ఉద్దేశపూర్వకంగా విషప్రచారం చేస్తూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను గందరగోళానికి గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా విధానంలో పారదర్శకత కోసం, విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైతే జీవో 97 లో తగిన మార్పులు చేర్పులు చేయడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. అంతేకాకుండా, కళాశాలల్లో ఎలాంటి ఫీజుల పెంపు ఉండదని, పేద విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను నిరంతరం అందిస్తామని మంత్రి వివేక్ అసెంబ్లీలో స్పష్టం చేశారు.

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు పట్టువస్త్రాల సమర్పణ

రేపు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం

అమరావతి, సెప్టెంబర్ 15 : తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని, రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల మైదానంలోని హెలిప్యాడ్‌కు చేరుకుని, అక్కడి నుంచి రోడ్డు మార్గాన తిరుమలకు సాయంత్రం 6.20 గంటలకు శ్రీ గాయత్రీ నిలయానికి చేరుకుంటారు. రాత్రి 7.40 గంటలకు బేడి ఆంజనేయస్వామిని దర్శించుకుంటారు. అనంతరం రాత్రి 7.55 గంటల నుంచి 9.15 గంటల వరకు వేంకటేశ్వరస్వామికి పట్టువస్త్రాలు సమర్పించి, స్వామి వారిని దర్శించుకుంటారు. దర్శనం అనంతరం గాయత్రీ నిలయానికి చేరుకుని రాత్రి బస చేస్తారు. తిరుమలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం.. బుధవారం ఉదయం 8.40 గంటలకు వీఐపీ క్యూ కాంప్లెక్స్-1లోని 17వ కంపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన యాత్రికుల అనుభవ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. 9.15 గంటలకు గోగర్భం డ్యామ్ సర్కిల్ వద్ద ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభిస్తారు. 9.35 గంటలకు ఎస్వీ మ్యూజియాన్ని ప్రారంభిస్తారు. అనంతరం అధికారులతో సమావేశమవుతారు. తిరుమలలో కార్యక్రమాలను ముగించుకుని బుధవారం మధ్యాహ్నం 02.00 గంటలకు అమరావతి చేరుకుంటారు.

ఇంజనీర్ల సేవలు దేశ నిర్మాణంలో అత్యంత కీలకం

ఇంజనీర్స్ డే సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు శుభాకాంక్షలు

అమరావతి, సెప్టెంబర్ 15 : ఇంజనీర్స్ డే సందర్భంగా రాష్ట్రంలోని ఇంజనీర్లందరికీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహోన్నత ఇంజనీర్, భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఆయన దేశానికి, అందించిన సేవలను స్మరించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం, క్రమశిక్షణ, నిబద్ధతతో ఇంజనీర్లు దేశ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో గతంలో నిలిచిపోయిన సాగునీటి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. పోలవరం, వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ, హంద్రీ-నీవా వంటి దశాబ్దాల కలల ప్రాజెక్టుల పురోగతిలో ఇంజనీర్ల కృషి ప్రశంసనీయమని అన్నారు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చూపిన క్రమశిక్షణ, నిబద్ధత, సాంకేతిక నైపుణ్యం నేటి ఇంజనీర్లకు ఆదర్శమని మంత్రి పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో ఇంజనీర్లు సాంకేతికతను ప్రజా ప్రయోజనాలకు మరింత విస్తృతంగా వినియోగించాలని ఆకాంక్షించారు. ఇంజనీర్ల విజ్ఞానం రాష్ట్ర ప్రగతికి బలమని, వారి నైపుణ్యం జలవనరుల అభివృద్ధికి వెన్నెముక వంటిదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, సాగునీరు, తాగునీరు అందించేందుకు ఇంజనీర్లు మరింత అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఇంజనీర్స్ డే సందర్భంగా రాష్ట్రంలోని ఇంజనీర్లందరికీ మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సేవలు రాష్ట్రాభివృద్ధికి మరింతగా దోహదపడాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆకాంక్షించారు.

వన సంరక్షణ సమితిలో జరిగిన అక్రమాలపై న్యాయ విచారణ జరపాలి

ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా

ఏలూరు, సెప్టెంబరు 15 : చింతలపూడి నియోజకవర్గం లింగపాలెం గ్రామం లో వన సంరక్షణ సమితిలో జరిగిన అక్రమాలపై న్యాయ విచారణ జరిపి వి ఎస్ ఎస్ సభ్యులకు న్యాయం చేయాలని అఖిల భారత రైతుకూలి సంఘం,,సి పి ఐ ఎమ్ ఎల్ న్యూ దేమోక్రసి ఆద్వర్యం లో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది, ఈ ధర్నాలో సి ఐ ఎమ్ ఎల్ న్యూ దేమోక్రసి నాయకులు తలారి ప్రకాష్, చేబతిన వెంకటరత్నం తో బస్తు వేములపల్లి వి ఎస్ ఎస్ సభ్యులు పాల్గొన్నారు

కేన్స్ చిత్రోత్సవం.. ఓ మరువలేని అనుభూతి

నటి కియారా అద్వానీ వెల్లడి

'కేన్స్ చిత్రోత్సవాల్లో పాల్గొనడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తానని బాలీవుడ్ నాయిక కియారా అద్వాణీ అన్నారు. తనదైన నటనతో మెప్పించే ఈ భామ.. ఇటీవలే కేన్స్ చిత్రోత్సవాల్లో మెరిసి సినీప్రియుల దృష్టిని ఆకర్షించింది. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన 'ఉమెన్ ఇన్ సినిమా' అంశంపై జరిగిన చర్చా వేదికలో పాల్గొంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ వేడుకలోని తన అనుభవాలు, రాబోయే ప్రాజెక్టుల గురించి కొన్ని ఆసక్తిర విషయాలను కియార పంచుకుంది. కేన్స్ చిత్రోత్సవాలకు హాజరవ్వడం సంతోషంగా ఉంది. నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. ఇది నా కెరీర్‌లోనే ఎంతో మధురమైన జ్ఞాపకంగా ఉండిపోతుంది. దాదాపు 20ఏళ్ల క్రితం నా కుటుంబ సభ్యులతో కలిసి ఈ వేడుకకు హాజరయ్యాను. చిన్నప్పుడు దీని గురించి ఇంటర్నెట్ ద్వారా తెలుసుకునేదాన్ని. కానీ.. నేను ఒక సెలబ్రెటీగా ఇలాంటి ప్రతిష్ఠాత్మక వేడుకలో పాల్గొంటానని ఆ సమయంలో నాకు తెలీదు. కేన్స్ చిత్రోత్సవం నాకు ఎప్పటికీ మర్చిపోలేని ఒక అనుభవం' అంటూ ఆనందం వ్యక్తం చేసింది. యాక్షన్ చిత్రాల్లో నటించడానికి చాలా రోజుల నుంచి ఎదురుచూస్తున్నాను. 'వార్ 2', 'డాన్ 3'లతో ఆ కోరిక నెరవేరబోతుంది. ఇవి నా కెరీర్‌లోనే పెద్ద ప్రాజెక్టులు. ప్రేమకథలు, కామెడీ..ఇలా అన్ని జానర్లలో పనిచేశాను. కానీ చాలా కాలంగా పూర్తిగా యాక్షన్ నేపథ్యంలో సాగే చిత్రాల్లో నటించడం కోసం వేచి చూస్తున్నాను. ఆ అవకాశం ఇప్పుడు వచ్చింది. ఒకానొక సమయంలో 'షేర్షా' సినిమాలో నేను భాగమైనప్పుడు.. 'ఓ మై గాడ్ ఇదొక యుద్ధానికి సంబంధించిన యాక్షన్ చిత్రం. ఇలాంటి ప్రాజెక్టులో ఈమె నటిస్తుందా..?' అని కొంతమంది నా మీద విమర్శలు చేశారు. కానీ.. ప్రస్తుతం భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న రెండు పెద్ద ప్రాజెక్టులు నా చేతుల్లో ఉన్నాయి. ఈ సినిమాల్లో నన్ను నేను నిరూపించుకోవడమే ముఖ్యం అని తెలిపింది.



'డీజే టిల్లు' దర్శకుడి కొత్త చిత్రం..

ఆకట్టుకుంటున్న 'అనుమాన పక్షి' ట్రైలర్!

యువతను విపరీతంగా ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టించిన 'డీజే టిల్లు' చిత్ర దర్శకుడు విమల్ కృష్ణ (ఎఱమ్ఖిశ్రీ ఖతీఱంష్ట్రఱు) ఇప్పుడు మరో డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. టాలెంటెడ్ హీరో రాగ్ మయూర్ (=ఖుస్త్ర మీఖుఎబతీ) ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'అనుమాన పక్షి' (ూఅబమ్ఖఱఋ ూఖుఎంష్ట్రఱ). తాజాగా విడుదలైన ఈ సినిమా ట్రైలర్ సినిమాపై అంచనాలను విపరీతంగా పెంచేసింది. ట్రైలర్‌ను గమనిస్తే.. హీరో పాత్రలోని 'అనుమానం' అనే బలహీనత చుట్టూ కథ ఎంతో ఆసక్తికరంగా, నవ్వులు తెప్పించేలా నడుస్తుందని స్పష్టమవుతోంది. ప్రతి చిన్న విషయానికి అనుమానపడే వ్యక్తిగా రాగ్ మయూర్ అద్భుతమైన హావభావాలతో కడుపుబ్బా నవ్విస్తున్నారు. కేవలం కామెడీ మాత్రమే కాకుండా ఇందులో మంచి క్రైమ్ థ్రిల్లర్ మరియు డార్క్ కామెడీ ఎలిమెంట్స్ కూడా జోడించినట్లు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. ఈ చిత్రంలో రాగ్ మయూర్ సరసన మెరిన్ ఫిలిప్ (వీవతీఱఅ ూష్ట్రఱశ్రీఱజూ) హీరోయిన్‌గా నటిస్తుండగా, ప్రిన్స్ సెసిల్, బ్రహ్మాజీ, అజయ్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. చిలకా ప్రొడక్షన్స్ సమర్పణలో రాజీవ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా, శ్రీచరణ్ పాకాల అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. వైవిధ్యమైన కథాకథనాలతో వస్తున్న ఈ 'అనుమాన పక్షి' సినిమా సెప్టెంబర్ 18న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. డీజే టిల్లు లాంటి మాస్ ఎంటర్‌టైనర్ తర్వాత విమల్ కృష్ణ ఈసారి ఎలాంటి వినోదాన్ని పంచబోతున్నారోనని సినీ ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

సుధీర్ బాబు హరోంహర విడుదల వాయిదా

సింగిల్ స్క్రీన్ సినిమా హాల్స్ కొన్ని రోజులపాటు మూసి వేస్తున్నామంటూ ఒక పక్క ప్రకటనలు వస్తుంటే, ఇంకో పక్క, సుమారు ఒక అరడజను సినిమాలు మే 31న విడుదల చేస్తున్నామంటూ ప్రకటించారు. ఆలా ప్రకటించిన వాటిలో సుధీర్ బాబు నటించిన 'హరోం హర' సినిమా కూడా వుంది. జ్ఞానశేఖర్ ద్వారక ఈ చిత్రానికి దర్శకుడు, మాళవిక శర్మ కథానాయికగా నటించింది. సునీల్ ఒక ముఖ్య పాత్రలో నటించారు. చిత్తూరు నేపథ్యంలో జరిగిన ఒక పీరియడ్ డ్రామా ఇది. సుధీర్ బాబు, తన మామయ్య కృష్ణ గారి పుట్టినరోజు అయిన మే 31 సందర్భంగా ఈ సినిమా విడుదల చేద్దామని ముందుగా అనుకున్నారు. అయితే ఇప్పుడు ఆ తేదీకి విడుదల చెయ్యలేకపోతున్నామని, జూన్ 14 కి విడుదల వాయిదా వేశామని చెపుతున్నారు. మే 31 మిస్ అయినందుకు ఒక పక్క బాధగా వున్నా, జూన్ నెలలో విడుదల చేస్తున్నందుకు తనకి బాగా కలిసి వచ్చిన నెల అది అని చెపుతున్నారు సుధీర్ బాబు. ఎందుకంటే తన సినిమాలు 'సమ్మోహనం', 'ప్రేమ కథా చిత్రం' ఈ జూన్ నెలలోనే విడుదలై మంచి విజయాలు సాధించాయని చెపుతున్నారు. ఇప్పుడు ఈ 'హరోం హర' కూడా ఈ జూన్ 14న విడుదలై తనకి మంచి విజయాన్ని అందిస్తుందని ఆశిస్తున్నట్టుగా చెపుతున్నారు సుధీర్ బాబు. ఈ సినిమాలో సుధీర్ బాబు చిత్తూర్ యాసలో తన మాటలు చెపుతారని, ఇందుకోసం ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకున్నట్టుగా తెలుస్తోంది.

రష్మికకు అరుదైన అవకాశం.. ఏకంగా భారతరత్న గాయని పాత్రలో..

'ఎం.ఎస్.' మూవీ అధికారిక ప్రకటన

నేషనల్ క్రష్ రష్మిక మందన్నకు కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన అవకాశం దక్కింది. ఇప్పటివరకు విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ స్టార్ హీరోయిన్.. ఇప్పుడు భారతదేశ సంగీత చరిత్రలో చెరగని ముద్ర వేసిన దిగ్గజ కర్ణాటక సంగీత విద్వాంసురాలు ఎం.ఎస్. సుబ్బులక్ష్మి పాత్రలో కనిపించనున్నారు. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది.ఎం.ఎస్. సుబ్బులక్ష్మి జీవితాన్ని ఆధారంగా చేసుకుని తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి 'ఎం.ఎస్. -- ఎ లెగసీ ఆన్ స్క్రీన్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సినిమాలో సుబ్బులక్ష్మి పాత్రను రష్మిక మందన్న పోషించనున్నట్లు అధికారికంగా వెల్లడించారు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై సినీ అభిమానులతో పాటు సంగీత ప్రియుల్లోనూ ఆసక్తి మరింత పెరిగింది. రష్మికను ఎం.ఎస్. సుబ్బులక్ష్మి పాత్రకు ఎంపిక చేసినట్లు గతంలోనే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ప్రతిష్టాత్మక పాత్ర కోసం ఆమె స్క్రీన్ టెస్ట్‌కి కూడా హాజరైనట్లు అప్పట్లో సమాచారం వెలువడింది. ఇప్పుడు అదే విషయం అధికారిక ప్రకటనతో నిజమైంది.రష్మిక లాంటి యువ కథానాయికకు భారతీయ సంగీత చరిత్రలో అత్యంత గౌరవనీయమైన వ్యక్తిత్వాల్లో ఒకరైన సుబ్బులక్ష్మి పాత్రను పోషించే అవకాశం రావడం ప్రత్యేకంగా నిలుస్తోంది. పాత్రకు తగ్గట్టుగా ఆమె రూపురేఖలు, హావభావాలు, నటనలో ఎలాంటి మార్పులు తీసుకురానున్నారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ బయోపిక్‌కు ప్రతిభావంతుడైన దర్శకుడు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. కథను భావోద్వేగపూర్వకంగా, సహజమైన శైలిలో తెరకెక్కించడంలో మంచి పేరు తెచ్చుకున్న ఆయన.. ఎం.ఎస్. సుబ్బులక్ష్మి జీవితాన్ని వెండితెరపై ఎలా ఆవిష్కరిస్తారనే దానిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి స్టార్ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించనున్నారు. సుబ్బులక్ష్మి వంటి మహా గాయని జీవిత కథకు సంగీతం అత్యంత కీలకమైన అంశం కావడంతో.. అనిరుధ్ ఎంపిక కూడా ఈ ప్రాజెక్ట్ స్థాయిని తెలియజేస్తోంది.ఈ భారీ చిత్రాన్ని అల్లు అరవింద్, బన్నీ వాసు, రాక్‌లైన్ వెంకటేష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.'ఎం.ఎస్. -- ఎ లెగసీ ఆన్ స్క్రీన్' చిత్రాన్ని సెప్టెంబర్ 16న చెన్నైలో అధికారికంగా ప్రారంభించనున్నారు. ఎం.ఎస్. సుబ్బులక్ష్మి 110వ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించనుండటం మరింత ప్రత్యేకతను సంతరించుకుంది.ఈ ప్రారంభోత్సవానికి విశ్వనటుడు కమల్ హాసన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అదే సమయంలో ఇండియన్ చోరల్ ఎన్‌సెంబుల్ బృందం ఎం.ఎస్. సుబ్బులక్ష్మి పాడిన ప్రముఖ గీతాలను ఆలపిస్తూ ఆమెకు సంగీత నివాళి అర్పించనుంది.





రామాయణం కోసం ప్రత్యేక శ్రద్ధ

బంగారు ఆభరణాలనే ఉపయోగించబోతున్న టీమ్ భారతీయ పురాణెతిహాసం రామాయణం ఆధారంగా నితేష్ తివారి తెరకెక్కిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రామాయణ'. రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, రావణుడిగా యశ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇటీవల చిత్రీకరణ మొదలైన సంగతి తెలిసిందే! భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికర విషయం బయటకొచ్చింది. దీంట్లో రావణుడి పాత్రధారి ధరించనున్న దుస్తులు, ఆభరణాలు వాడే వస్తువులు అన్నీ నిజమైన బంగారంతో తయారు చేసినవే వినియోగించనున్నట్లు సమాచారం. ఎందుకంటే రావణుడు స్వర్ణ నగరమైన లంకకు అధిపతి. ఆయన ధరించిన వస్త్రాలు కూడా పసిడి మయమేనని ఇతిహాసాల్లో చెప్పారు. అందుకే సినిమాలోనూ ఆ పాత్రను అలాగే చూపించే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో యశ్ ముఖ్య పాత్ర పోషించడమే కాకుండా నిర్మాతగానూ వ్యవహరిస్తున్నారు. దీన్ని భారతీయ భాషలతోపాటు పలు విదేశీ భాషల్లోనూ ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాను.

Printed, Published & Owned by Dr. JBL, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S), RNI NO. APTEL/2006/19056